R.No. M. 3152.

16 పేజీలు అణా

ప్రతి గ్రామం పత్రికల్లో నిండాలె. ప్రతిఒక్కరు చదువు కోవాలె, ఆ నాడు—

జమీన్ రైతు

లోకానికి అన్నం పెట్టేది నేను-

తిండిలేక నులుసుల మాడి చచ్చేది నేను-

— రైతు.

సంవత్సర చందా రు 3 — పల్లెల్లో ప్రతి టన లండం చాలంకే ఇదే—

సంపుటము 8 | శుక్రవారము 4—6—37 | సంచిక 23

ప్రపంచంపైపు ఒక్కసారి చూస్తే

—[*]—

వెన్నెలకంటి రాఘవయ్యగారు, బి. ఏ. బి. యల్.

ఇంగ్లండులో

ఇంగ్లండులో ఉండే సోషలిస్టుపార్టీవారు ఈ సంవత్సరాల క్రితము స్థాపించిన తమ లీగును గతవారం లేబరుపార్టీ బెదిరింపులకు భయపడి తమచేతుల తోనే రద్దుచేసుకున్నారు. ఇంగ్లండు లేబరు పార్టీలో లేబరులేదు, పార్టీలేదు. ప్రభుత్వం యొక్క కనుసన్నల్లో మెలిగి గొప్పమంత్రిపదవులను సంపాదించాలనే దుర్బుద్ధి ఒకప్పుడు లేబరు పార్టీ నాయకుడై లేబరునిచ్చేనతో ప్రధానమంత్రి గౌరవసాధానికి ఎగబ్రాకి తర్వాత ఆదే నిచ్చెన్ను కాలదన్నిన ఏమార్జోనాల్డుకు ఎప్పుడు పుట్టిందో ఆనాడే లేబరుపార్టీ పతనం ప్రారంభమైంది. సోషలిస్టులీగులో ఉండేవారిని తమపార్టీలో ఉండనీయమని ఎప్పుడు తీర్మానించిందో ఆనాడే లేబరుపార్టీ అంత్యమైంది. వైరిరాజ్యానికి భయపడిన సోషలిస్టులీగు నాయకుడైన సర్ స్టాఫోర్డ్ క్రిప్సుగారు తమలీగును సమావేశపరచి ఏకగ్రీవంగా ఆత్మగౌరవాన్ని రద్దుచేసుకున్నాడు ఇదే మేలు. ఇంతటి పిరికివారికి సోషలిస్టులనే పేరు తగనేరాదు. వైరివర్గంతో ఇవ్వకాలాడేవారు సోషలిస్టు లెట్లవుతారు!

ఇంతటితో పోకుండా ఇంకో తెలివితక్కువ ప్రార్థన పంపుకున్నారు లేబరుపార్టీకి. "మేము ఎప్పుడైనా పార్లమెంటులో సీట్లు కోరినామా, మిమ్ములను ఎదిరించి పోయినామా, మన ప్రభుత్వంచే (అనగా మాక్డోనాల్డు హయాములో) అక్రమ సంఘాలనిపించుకొన్న కమ్యూనిస్టుపార్టీతో చేరినామా ప్రతిఎన్నికలో మీకే తోడ్పడుచుంటిమే. మమ్మెందులకు తరుమగొట్టుతారు" అని మొర పెట్టుకున్నారు.


అంతటితో ఆగలేదు. లేబరుపార్టీ శ్రేయస్సును ఐకమత్యం కొరకు తమ సంఘాన్ని రద్దు చేసుకొన్నామనియూ దయదలచి మళ్లీ తమఉత్తరువును పునరాలోచించి సోషలిస్టు సంఘాన్ని అంతర్భాగముగా అంగీకరించవలెనని విన్నపాన్ని పంపుకున్నారు.

లండను బస్సుడ్రైవర్లసమ్మె అంతరించింది. మధ్యవర్తులు రాజీ కుదిర్చినారు. పని గంటలు తగ్గించడం, జీతాలను హెచ్చించడం జరుగుతుంది. రాజు పట్టాభిషేకకాలంలోనే సమ్మె జరిపించిన బస్సువాండ్లకు ఎక్కువజీతాలు, హిందూదేశంలో అంతకుముందే ఆపుచేసిన జ్యూటు మిల్లు కూలీలకు జైళ్లు. స్వాతంత్ర్యమంటే ఇదే. తమ బలిమికూడా కొంచం లేకపోలేదు లేండి. అవి ఉంగరాలచేతులు.


ఇంగ్లీషుపార్లమెంటు సభ్యులకు జీతాలు హెచ్చిస్తారట. ఇకపైన ఒక్కొక్కరికి సంవత్సరానికి 500 సవరలు జీతం. మనవాండ్లను శాసనసభలకు పిలిపిస్తేగా. మంత్రిమాక్డోనాల్డు రాజమంత్రానికి మంత్రిహోదాలో సాగించిన కడపటి ప్రయాణం 27 న చేసినాడు. మూసిన మోటారు కారులో- వ్యాధులకును సూచించే ముఖంతో రాజునొద్ద సెలవు గైకొని మంత్రిపదవికి రాజీనామానిచ్చే తలంపుతో- లేకానికి (ధనవంతులగు జమీందారులు, కోటీశ్వరులకంటే నిజమేమో) ముఖ్యమంత్రిగా చేసిన మేలును ప్రభుత్వము మనస్సులో ఉంచుకొని వంశపారంపర్యంగా అనుభవించేటట్లు 'ఎరల్ డం' పారితోషికంతో కూడుకున్న జమీందార్ల చిహ్నముమంత్రిగారి కిస్తానన్నారట. వారు నిరాకరించారు.

పుట్టింది 1866 లో వ్యవసాయపు కూలీకల్ల జీవనంచేయు నిరుపేదకుటుంబంలో- బడిపంతులు ఉద్యోగం- లండనులో చేతిలో గవ్వలేకుండా ప్రవేశం- చిల్లర ఉద్యోగాలు- నిరాహారాలు లేకుండా కష్టపడ్డారు- పార్లమెంటు మెంబరైన (?)గారికి ప్రైవేటు కార్యదర్శిపని నాలుగు సంవత్సరాలు- పత్రికా సంపాదకుడు- 1893 లో స్వతంత్ర లేబరుపార్టీ స్థాపకులలో నొకరు- 1900 లేబరు ప్రాతినిధ్య కమిటీ కార్యదర్శి, 1906 లో లీస్టరు జిల్లాతరఫున పార్లమెంటు మెంబరు- 1914 లో యుద్ధం పనిలేదన్నారు- 1918 లో పార్లమెంటు సభ్యత్వం పోయింది- 1917 లో జర్మనీతో రాజీచేసుకోవలెనని దేశమంతా ప్రచారం అందువల్ల లేబరుపార్టీలో పలుకుబడి నశించడం- తర్వాత స్వతంత్ర లేబరుపార్టీకి నాయకుడు- 1923 లో మెంబరైనారు. 1924 లో జనవరి 22 తేదీన ముఖ్యమంత్రి అయినాడు- మొదటి సోషలిస్టు ప్రధానమంత్రి- రష్యాతో రాజీచేయాలన్నాడు- ఇతరపార్టీలు సమ్మతించక అతనిని ఓడించారు- 1924 నవంబరు రాజీనామా నిచ్చాడు. 1929 లో లేబరుపార్టీకి 287 సీట్లు కన్సర్వేటివులకు 260, లిబరల్ పార్టీకి 59 వచ్చాయి, మళ్లీ ముఖ్యమంత్రి అయినాడు- ఆగష్టు 9 వ తేదీ తన స్వంతపార్టీ తనకే ఎదురుతిరిగింది. దానికి రాజీనామా ఇచ్చాడు. దీనితో వేరే దారిలో పడ్డాడు. తనపార్టీ విరోధించినందువల్ల కొన్నాళ్లకు మంత్రిపదవికూడ రాజీనామా ఇచ్చి పై 3 పార్టీలలోనుండి చీలదీసిన మెంబర్లతో నేషనల్ పార్టీ తరఫున ముఖ్యమంత్రి అయినాడు- లేబరు పార్టీవారు మాక్డోనాల్డును అతనితోగూడ మంత్రి పదవులంగీకరించిన స్నోడన్ థామస్ గార్లను దేశద్రోహులని దూషించారు. 1931 లో మళ్లీ ఎన్నికలు. మాక్డోనాల్డుకుఅనుకూలురు ఏర్పరచుకుని ఇండియా స్వతంత్రాన్ని ఇచ్చే సూత్రాన్ని అంగీకరించానన్నారు. ఇండియాలో నిర్బంధ విధానాన్ని ప్రవేశపెట్టి ఉప్పుసత్యాగ్రహసందర్భములో లక్షలకొలది 1931-32 లో జైలుకుపంపినారు. బెంగాలులో ఘోరతరమైన శాసనాలు ఇందువల్ల లేబరుపార్టీకి పూర్తిగా విరోధి అయినారు. 1935 రాజీనామా నిచ్చారు ముఖ్యమంత్రిపదవికి. 1935 నవంబరులో అతను అతనికోరుకు పార్లమెంటుకు రాలేక ఓడిపోయినారు. మాక్డోనాల్డు 20000 ఓట్ల తారతమ్యంతో ఓడారు. ఫిబ్రవరి 1936 లో చిన్న మంత్రిపని సంపాదించుకొన్నాడు. 27-5-37 తేదిన దీనికి రాజీనామా ఇచ్చింది.

పట్టాభిషిక్తులైన ప్రభుదంపతులు.



ఎలిజబత్ చక్రవర్తిని



ఆరవ జార్జి చక్రవర్తి.

ఇంతటితో రాజకీయజీవితం అస్తమించింది- ఎరల్ డం వద్దన్నారు బావిపడిపోన్నా పార్టీకి ద్రోహంచేసిన అవమానపు చిహ్నం తరతరాలవరకు ఎందుకని. మంచిపనే పాపం మక్డోనాల్డు కడపటి చేసింది.

క్రొత్త ముఖ్యమంత్రి ఛేంబర్లేనుకూడా పద్ధతులు మారిపోతున్నవి. ఇకపైన లండను బ్యాంకర్ల చేతుల్లోకి స్వారస్యపుత్రాడు పోతుంది. జర్మనీకి అప్పు పుట్టకపోతే యుద్ధచేయలేదు. అప్పు ఇవ్వగలిగేది లండను బ్యాంకులు. దీనికి జర్మనీతో స్నేహం అవసరం అనగా రష్యాతో విరోధం తప్పదు. దీనిలో ఒక నష్టం కూడా ఉన్నది. జర్మనీ 1914 యుద్ధంలో పోగొట్టుకున్న వలస దేశాలను తిరుగు ఇచ్చివేయాలంటుంది. దీనికి బ్రిటీషుసామ్రాజ్యంలో చేరి పూర్వం జర్మనీ ఓడి పిచ్చిన వలసదేశాలను ఆక్రమించుకొన్న ఆఫ్రికా ఒప్పుకోదు.

రాబోయే యుద్ధానికి అయ్యే ఖర్చులో నాయూమను సామ్రాజ్యంలో ఉండే కెనడా న్యూజిలాండు ఆఫ్రికా నగరాలు భరించాలంటుంది. ఇంగ్లండు ఈకోరికలు ఇందుకు ఒప్పుకోలేదు. కానీరాను కెనడా ఇరుగుపొరుగు అమెరికాతో చేరుతుంది. ఆఫ్రికా మాకెందుకు యుద్ధమన్నది. ఆస్ట్రేలియా కండ్లనీరుకారుస్తూ ఒప్పుకుంటూ ఉన్నది. ఇండియాను అడిగేవాడులేడు. ఇండియా ఒప్పుకోవాలసిన పనిలేదు. ఇట్లో ఉన్న ఒకటే దండులో నున్న ఒకటే.

స్ట్రయిక్

ఫ్రాంసులోనేయందు తిరుగుబాటు వ్యాపిస్తున్నది. మొరాకోలో కాస్టొబ్లాంకో యుద్ధరంగాల్లో సైనికుల తిరుగుబాటైనందున స్వంతసైనికులనే బాంబులతో చంపుటకు ఫ్రాంసు విమానాన్ని పంపించారు.

పిల్లాపిజారాన్ లో నిర్బంధింపబడిన 37 మంది రాజకీయఖైదీలకు ఫ్రాంసు 100 దండన తన పోట్లను కాపాడారు. దినమంతా మరిచిపోయిండలో మరుకుతూ మిలిటరీలో ప్లపనిచేయుచున్న తెల్లదొ...

దీనితోరిద 16—వ పేజీలో చూడుడు.



ప్రణయ లేఖ

— యస్. నరసింహమూర్తి గారు.

శారదా,

నీ క్షేమప్రాపకమగు జాబు నిన్ననే అందినది. నీజాబులో దూరసీమ వాసినగు నన్ను నిష్ఠురోక్తులతో చింతనొందజేయుట మంచిదికాదు. దూరము నుండినంతమాత్రముననే పరస్త్రీ వ్యామోహితం పురుషులు చిక్కువడరు. చంచల చిత్తలగు స్త్రీలపట్ల అదిచెల్లును. నీ వ్రాసినజాబునకు సరిపడిన యిచటివృత్తాంతము వ్రాయుచున్నాను, మిగిలిన నీ జాబులలోని విషయములకు యింకొకసారి జవాబొసంగెదను.

మా కాలేజిలోనే చదువుచున్నది లలిత. వయసు 20 సంవత్సరములుండు. సౌందర్యమున కేమి లేదు. పద్మనేత్రిరత్నాలు. విశాలమైన నెమ్మోము, ఆకర్ణాంతమగు నేత్రములు. పాశ్చాత్య విద్యాపారంగతులగు యువతుల కుండవలసిన యితర లక్షణములు, వేయేల! సర్వలక్షణల శోభిత. లలిత ఏకారణముచేతనో వివాహమాడలేదు. అవివాహితయగు ఈలలితని అపేక్షించని యువకులు మా కాలేజిలో లేరు వాస్తవంగా.

ఒకనాడు సాయంసమయమున బీచికి షికారుపోయేను నామిత్రులతో. అందు సూర్యారావు ప్రసంగవశమున లలిత వృత్తాంతము యుపన్యసించ దానికి ఉపక్రమించెను. నేను బహుశ్రద్ధతో విన్నాను.

"లలిత కుటుంబము మంచి నియోగికులమునకు చెందినది. బాల్యముననే యీమె తండ్రి పరమించుటచే అనాథయగు తల్లి యేమియు చేయలేక యీమెకు ఆంగ్లాక్షరభ్యాసమొనర్చి, కొలది కాలములోనే ఆమెయు దివంగతురాలయినది. నాటినుండి యీమె యితరుల సహాయమున యింతవరకు చదువగలిగినది. ఈసంవత్సరమునుండి ఉచితవిద్య కొసంగబడును. ఈమె వివాహ విషయమై ఒకరు ప్రశ్నిస్తే, బి. ఏ., పూర్తిఅయినపిమ్మటగాని వివాహము చేసుకొననను ప్రతిన బూనినటుల సమాధానమిచ్చెను. కాని,యువ్వనవతులగు వారి చేష్టలు మాత్రము కొంచెము అనుమానముకే అనకతప్పదు.

"అకేమిటి?"

రాత్రి సుమారు 8 గంటలు కావచ్చింది, గాఢతిమిరావరణలో యొకరినొకరి పోల్చుకొన శక్యములేదు. మేఘావృతమై కృష్ణవర్ణ శోభితమైన ఆకాశము చుక్కలకెలగుండు వ్యక్తిహృదయము వలె నుండె. అట్టి సమయమున మన లలిత ట్రాం లైటులో త్వరితగతిని పోవుచున్నది. ఎటు పోవునో యని నా [illegible] మోహనుని గది కేసి వెళ్లింది. ఎంతసేపయినను మరలివచ్చుట లేదు. నా భావనా ప్రపంచంలో వారి అనురాగవల్లరులు ప్రతిఫలించెను. పిమ్మట బాదానిని నేను పోతిని.

సూర్యారావు నాడు చెప్పినమాటల యాదార్థ్యమరయుటకును నేను అనేక ప్రయత్నములు గావించుచుంటిని. కాలేజిలో లలిత మోహనుల ముఖవిలాసములు పరీక్షించుచుంటిని. అన్యోన్య సంభాషణలు శ్రద్ధతో వాలించుచుంటిని. సోస్వర ప్రేమను తెలుసుకొనుటకై లెక్కలేని పన్నాగములు పన్నితిని. వృథాప్రయత్నదనాయ్య మరల ప్రయత్నించుచుంటిని నా అన్ని ప్రయత్నములు భగ్నమగుటజూచి, చివరకు నాలాడ్జి మోహనుని గది కెదురుగా తీసికొంటిని. ప్రతిదినము లలిత రాత్రి 8 గంటలకు వచ్చుచు 4 గంటలకే మోహనుని బసనుండి పోవుచుండు అలవాటు కనిపెట్టితిని.

మోహనునికి యిప్పుడు 26 ఏండ్ల ప్రాయము. తెల్లని శరీరము. నవీన నాగరికులలో యొకడు. స్వగ్రామీ. సంస్కర్త. వెలనాడు బ్రాహ్మణుడు. ఇట్టి యువతీ యువకులు రాత్రిసమయములందు కలియుచుండిన కారణమరయకయే లోకులు నిందింతురు. అనుమానమునకు ఆలవాలము. యీ సంగతి వారు గమనించకుందురా? గమనించియు స్వతంత్రులగు వారికి అడ్డులేదని యిట్లు వర్తించుచుండిరా? అనుసందేహం నన్ను బాధించేది.

మోహనుడు నాచిన్ననాటి స్నేహితుడు. మేమిద్దరము బాల్యమునుండి ఒకే బడిపంతులు వద్ద విద్య నభ్యసించేము. కాబట్టి మోహనుని నిందనుండి బాపుట నా కర్తవ్యము. చెప్పిచూచెదను అని కొన్నిమార్లు నేను విమర్శించుకొంటిని. ఇంతలో మాతంత్య పరీక్షలు సమీపించాయి. పరీక్షలు ముగిసినవెంటనే అత్తయింటి కోడండ్రు పుట్టింటి కరుగుచందమున ఎక్కడివాళ్ళక్కడే విచ్ఛిన్నమయి, అవసరములైనవాటిని భద్రపరచియు, ప్రయాణమయ్యెను పాఠశాలా విద్యార్థులందరు. నేనుమాత్రం లలిత - మోహనుల పరస్పరానురాగం తెలియందే ఎటు వెళ్లగలను? సెలవుల్లో కొంతకాలం స్వేచ్ఛగా అచటనే గడిపేను.

నా గది కిటికీలవు తీసి ఏకాగ్రతతో చదువుకొనుచున్నాను. ఉదయం 9 గంటలయింది. పోస్టుమేన్ ఒకయుత్తరము తెచ్చి మోహనుని కిచ్చాడు. నేను అదంకే శ్రద్ధగా జూస్తున్నా. ఇదివరకు పూర్ణచంద్రునికాంతి మించు మోహనుని ముఖము నీలవర్ణముగా మారెను. నేత్రపంక్తుల నుండి అశ్రుధారలు యుత్తరము దడిపినవి. విషాదరేఖావృతమైన ఆ ముఖమండలము జూడలేకపోతిని. యుత్తరములోని సంగతి తెలియదు. మధ్యాహ్నము 12 గంటలు కావచ్చింది. మాధ్యందిన మార్తాండుని ప్రచండ తీక్షణమునకు 'ఉస్సు' అనని వారు లేరు. మందగమన, లలిత, ఖిన్నవదనయై మోహనునిబసకు వచ్చింది. ఆ యిద్దరి సంభాషణలో కొంతవరకైన యుత్తరములోని విషాద హేతువు తెలియగలదను యుద్దేశ్యముతో నాదృష్టి నటు నిగుడ్చి వింటున్నాను.

మోహనునితల్లి, పూర్ణమ్మ విషమావస్థ యందున్నదనియు, తక్షణమె బయలుదేరి రావలసినదనియు, ఆజాబులో నున్నటుల తెలుసుకున్నా. లలిత మోహనుని ఓదార్చి ధైర్యము చెప్పినది. అతనిదుఃఖము ద్విగుణీకృతమయ్యెను, తన్ను ప్రాణముగా ప్రేమించిన లలితను విడచిపోవుట తటస్థించెననియు, నవమాసములు మోసి అల్లారుముద్దుగా పెంచుచున్న తల్లి కెట్టిపత్తు సంభవించునోయను యీతనివిచారము. వెళ్లకతప్పదుకదా! లలితకు అన్నియు అప్పగించి దినమునకొక జాబు వ్రాయవలసినదని మరీమరీచెప్పి వారి గ్రామం కూనవరం బయలుదేరాడు. కినుకనుండి సంతవరకు లలితా మోహనుల అన్యోన్య వీక్షణములు మరులేదు.

మరునాడు ఉదయం 8 గంటకు మోహనరావు కూనవరంలో స్టీములాంచి దిగేడు. ఇంటికి వెళ్లుసరికి భగవదనుగ్రహమున తల్లి సుక్షేమముగానుండెను. గాని మోహనుని దృష్టియంతయూ లలితపైనే. మూడుదినములు బహుకష్టముగా గడిపి తల్లివద్ద సెలవుపుచ్చుకొని బోయెను. సెలవులు అంతమయేవరకు తనవద్దనే యుండవలసినదని ఆజ్ఞాపించిన తల్లిమాటకు అడ్డుచెప్పలేక అచటనే యుండెను. ఏకారణముచేతనో గాని లలితకును మోహనునికిని యుత్తరప్రత్యుత్తరములు లేవు. ఈనాటకం ఎటులముగియునో యని నేను తహతహ పడుతో యున్నాను.

పరీక్షాఫలితాలు ప్రకటించేరు. లలిత-మోహనులు పరీక్షయందుత్తీర్ణులైరి. వీరి భావిభాగ్యసౌధనిర్మాణము బాహ్యప్రకృతిశైలి దాల్చినట్టు రూపించుచున్నది. మరికొన్నిదినములకు అచట లలిత కానరాలేదు. మోహనునిచెంత చేరెనేమో యను తలంపున నేను కూనవరం వెళ్లితిని. కూనవరంలో ఒకనాడుసాయంత్రము ఆగోదావరి యొడ్డున లలితామోహనులు కూర్చుండి ఏదో సంభాషించుచుండిరి. వివ కుతూహలుడనైన నేను వారిసమీపముననే యుంటిని వారుభయులు యీక్రిందివిధముగా సంభాషించుకొనిరి.

'మోహనా! పరీక్షాఫలితములు తెలిసినవి. నీవు యం. ఎ. క్లాసు చదువుదువా? యింతటితో సరిపెట్టుదువా?'

'లలితా' యింతటితో విడచుచు బి. యల్. పరీక్షకు పోవనుద్యుక్తుడనై యున్నాను.'

'అటులైన మరల మనయిరువురకు మదరాసు వాసమేనా?'

'పరమేశ్వరుడు మనప్రేమను పెంపొందించుటకు అనేక ప్రకారము చేయుచున్నారు'.

'మదరాసులో యింటిబాడుగలు హెచ్చు'.

'ఇరువురము ఒకేలాడ్జిలో నుండుటకా? నీతలంపు'.

'ఆ. ఆ. కాని లోకులు నిందింతురని......'

'స్వతంత్రులమైన మనకు యితరుల నిందలతో పనియేమి?'

'త్వరలో ఆ అనుకొనిన ప్రకారము నీతో వివాహమేగాని అయిన.........?'

'సరే! ఆమహోత్సవము అట్లనే ఏల జరుగకూడదు?'

'సరికానిండు ప్రయాణమెప్పుడు?'

'6 దినము లయినపిమ్మట'

యీప్రకారం సంభాషించుకొనుచున్న లలితామోహనుల వైఖరి పూర్తిగా గమనించేను. తప్పక లలిత మోహనుని పరిణయమాడగలదని నిశ్చయించుకున్నా. ఆనాడు సూర్యారావు చెప్పిన అనుమానము యదార్థమని భావించేను. 4 దినములలో మదరాసు, గోవిందప్పనాయకన్ వీధిలో ఆలలిత-మోహనులకు వివాహమట. నీజాబుతో పాటే ఆ వివాహమహోత్సవాహ్వాన పత్రిక కూడా నాకువచ్చింది. శుభలేఖ చూచుసరికి ఆకథంతా జ్ఞప్తికివచ్చింది. తొందరలో నీకు వ్రాసితిని నీజాబు శాంతముగా జూచిన పిమ్మట రెండవ జాబులో నీకు జవాబువ్రాస్తాను. యింతేసంగతులు- వింతలులేవు.

"రావు"

National Indian Life Insurance Co. Ltd

Managing Agents:— MARTIN & CO., 12, Mission Row, CALCUTTA

RESULT OF 1935 VALUATION.

Reversionery Bonus of Rs. 62—8 per Rs. 1,000 for the Quinquennium 1930—34.


On all with Profit Policies in full force on 31st December, 1934

INTERIM BONUSES ALSO DECLARED.

In thirty years of efficient and honest service of the Company has attained an outstanding position amongst Insurance Companies in India.

Total Assurances in force about Rs. 2,00,00,000
Annual Premium Income over Rs. 10,00,000
YOUR future is SAFE with the
National Indian Life Insurance Co., Ltd.,

For particulars apply:— T. V. RAGHAVIAH, Secretary.
(Madras Branch Including Native States)
334, Thambuchetty St., MADRAS.



కెంపులు చెక్కిన "రిజిస్టర్ లీవరు" రోల్డుగోల్డుప్లేటు రిస్టు గడియారము దృఢమైనది. అందమైనది. 5 సంవత్సరముల గ్యారంటీతో.

ధర 5—14—0 వి. పి. వేరు.

లీవరు కానిచో తపా 9 చేయువారలకు బాహుమ సొమ్ము.

రాజావాచ్ కంపెనీ, 37, రీట్(?)

జి. పి. ఒ. మద్రాసు.

రైతు కంటకమగు జమీందారీపద్ధతి నిర్మూలము కావలెను

నాల్గవ నెల్లూరుజిల్లా జమీందారీ రైతుమహాసభ గూడూరు పేటలో రైల్వేస్టేషనుకు సమీపమున మైదానములో గతనెల 30 తేది సాయంత్రము 6½ గంటలకు జరిగెను. డాక్టరు పట్టాభి శీతారామయ్యగారు అధ్యక్షతవహించిరి. సభా ప్రారంభకులు బి. వి. గారు యం. యల్. ఎ. అస్వస్థులగుటచే రాజాలకపోయినందువలన చెఱుకువాడ వెంకటనరసింహంగారు సభాప్రారంభోత్సవము గావించిరి. పతాకోత్సవం జరుపవలసిన బుర్రెలక్ష్మయ్యమునసరావుగారు (ప్రజావాణి పత్రికాధిపతులు) యం. యల్. ఎ. కారణాంతరములచే రాకపోయినందువలన రాష్ట్రియువజన సంఘాధ్యక్షులగు కొట్టగడ్డ నారాయణరావు గారు యం. యల్. ఎ పతాకోత్సవము జరిపిరి. సభకు చేయుటకైనను రైతుప్రముఖులు విచ్చేసిరి. ఇతరమండలములనుండి పలువురు విచ్చేసిరి. ఉత్తరఆర్కాటుజిల్లా అసెంబ్లీసభ్యులు డి. రామలింగారెడ్డిగారును, పొన్నేరితాలూకానుండి చెంగల్‌పట్టుజిల్లా జమీన్ రైతుసంఘ ప్రముఖులు ఎం.వి. శర్మ, ఇ. వేణుగోపాలరెడ్డిగారు మరికొందరును, ఆంధ్రరాష్ట్రరైతురక్షణసంఘ కార్యదర్శి గొతులచ్చన్నగారును, నెల్లూరు మండలమునుండి శ్రీయుతులు ఏమగరాఘవరెడ్డిగారు (జిల్లాకాంగ్రెసు సంఘప్రెసిడెంటు) వెన్నెలకంటి రాఘవయ్యగారు బి. ఎ., బి. యల్. గండవరపుహనుమారెడ్డి, కే. యల్. నారాయణరావు బి. ఎ., బి. యల్. పంచాగ్నుల వెంకటేశ్వరశర్మ (హాదిలి) శాసనసభ్యులు బేబూరు సుబ్బరామిరెడ్డి, కమతం మణ్యంగం, నూరి ఆదినారాయణయ్య, అన్నదేవుల గోవిందరెడ్డి, కోటపాగింతమండి వేణుంబాక శంకరరెడ్డిగారు మరికొందరు, వెంకటగిరితాలూకానుండి నెల్లూరు గోవిందరెడ్డి మరికొందరు, వల్లాంతాలూకా రైతులు, నాయుడుపేట, అన్నమేడుపాగింతపు రైతుప్రముఖులు, సూలూరు పేట డివిజన్‌లోని అన్నిగ్రామములనుండి రైతుప్రముఖులు సభనలంకరించియుండిరి. మండువేసవికాలం రోహిణీకార్తెయగుటచేత మహాసభ బహిరంగప్రదేశంలో సాయంత్రం జరుపబడెను.

6½ గంటలకు మంగళవాయిద్యములతో సభాధ్యక్షులు పట్టాభిశీతారామయ్యగారు, చెఱుకువాడ నరసింహంగారు, కొట్టగడ్డ నారాయణరావుగారలు బసనుండి మహాసభా స్థలమునకు కొంపోబడిరి.

పతాకోత్సవము

ప్రారంభమున రాష్ట్రియువజన సంఘాధ్యక్షునిచే పతాకోత్సవము జరుపబడెను. ఆంధ్రరాష్ట్రరైతురక్షణసంఘ కార్యదర్శి గొతులచ్చన్నగారును, గండవరపు హనుమారెడ్డిగారును జండాపాటను పాడుమండ నారాయణరావుగారు, జాతీయపతాకమును ఎగురవేసిరి. ఫోటోతీయబడెను.

మహాసభ

పతాకోత్సవానంతరం మహాసభ దైవప్రార్థనతో ప్రారంభమాయెను. కమనూరి పంచాగ్నుల వెంకటేశ్వరశర్మగారు రైతుభజనావళినుండి కొన్నిపాటలుపాడిరి. కమతం మణ్యంగంగారు సభ్యుల హృదయం కరగునట్లు అస్పృశ్యతను గురించి కొన్నిపద్యములను చదివిరి. యస్. వి. రామానాయుడుగారు చిలుకపాటను పాడిరి. తరువాత ఆహ్వానసంఘాధ్యక్షులు ఆనవభూపాలి రామచంద్రారెడ్డిగారు తన ఉపన్యాసమును చదివిరి.

కష్టించేవాడు లాభము పొందవలెను.

నాల్గవ నెల్లూరుజిల్లా జమీన్‌రైతు మహాసభ.

అధ్యక్షులు: డా॥ భోగరాజు పట్టాభి శీతారామయ్యగారు
సభాప్రారంభకులు: చెఱుకువాడ వెంకటనరసింహంగారు
పతాకోత్సవము: కొట్టగడ్డ నారాయణరావుగారు

ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసము.

మహాశయులారా!

మండువేసవిలో వ్యయప్రయాసలకు లెక్కచేయక యీమహాసభకు అరుదెంచిన మీకెల్లరకు హృదయపూర్వక స్వాగత మొసంగుచున్నాను. చాలినంత వ్యవధి లేకపోయినందువల్లనున్నూ, కుగ్రామము అగుటవల్లనున్నూ తృప్తికరమైన యేర్పాటు చేయజాలనందుకు క్షమింపవలసినదని ఆహ్వానసంఘము పక్షమున ప్రార్థించుచున్నాను.

జమీన్ రైతు ఉద్యమము.

సుమారు 7, 8 వత్సరములనుండి యీజిల్లాలో జమీన్ రైతు ఉద్యమము ప్రారంభింపబడి, జిల్లా సంఘము స్థాపింపబడి, సదరుసంఘయాజమాన్యమున జమీన్ రైతుపత్రికను స్థాపింపజేసి యీమండలమునకే గాక రాష్ట్రమునకంతటికినికూడ యథాశక్తి సేవజేయుచున్నది. ఈమండలములోని జమీన్లన్నిటికంటెను వెంకటగిరి జమీనే పెద్దదగుటవల్లనున్నూ, రైతులయిబ్బందులు అపారముగనున్నందువల్లనున్నూ జిల్లాసంఘమున అత్యధిక సంఖ్యాకులు పాల్గొనుట తటస్థించుచున్నది. సక్రమముగను, సశాస్త్రీయముగను నడుపుచున్న యీయుద్యమమును వెంకటగిరి జమీన్‌దారులు అణగద్రొక్కుటకు నాటిమొదలు నేటివరకు ఉద్యమకారకులను ప్రోత్సాహకులను పెట్టుచున్న బాధలు వర్ణనాతీతములు. 31,32 సంవత్సరముల జరిగిన వెంకటగిరితాలూకాలోని కంచెతకరార్లు సందర్భమున ప్రభుత్వమువారు ప్రథమమున యెస్టేటువారికి అండయై అన్నివిధముల రైతులను నిర్బంధించుటకు తమబలమును సయితము ఉపయోగించినను, చివరకు నిజపరిస్థితుల గుర్తెరిగి రైతులకును యెస్టేటువారికిని అప్పటివరకున్నటువంటి తకరార్లను తీర్మానముజేసి ఉభయులమధ్య తకరార్లు పెంపొందించుచూ సెమ్మతికి భంగము కల్గించుచుండిన జమీందారుగారి రెండవకుమారులయొక్కయు వారి ముఖ్య అనుచరులగు వేదాంతాచారిగారియొక్కయు జోక్యము వుండరాదని అప్పటి కలెక్టరుగారగు శ్రీ శ్రీ మాస్టర్ మెనుకొరవారున్నూ జిల్లామాజిస్ట్రేటువారగు శ్రీ శ్రీ (సుబ్బా) మీనక్షి గారున్నూ తీర్మానించి జమీందారుగారిని ఒప్పించి పైవారిప్రవేశములేకుండా జేసిరి. నాటినుండి రైతులకు వున్న యిబ్బందులు పూర్ణముగా తీరిపోకపోయినను ప్రత్యేకముగా నిర్భయుత అవిచారత విచక్షణతో రైతులపై కసి తీర్చుకొనుటకై ఎస్టేటువారికలన పెట్టబడుచుండిన బాధలుమాత్రం కొంతవరకు శాంతించినవి. కాని నరల నిషేధింపబడినవారు జోక్యము కలిగించు ... మొల్లూరు, తిర్గంపాడు, కరబల్లకోలు, కోట

పోలూరు మొదలగు గాగల గ్రామస్థులపై చేయుచున్న దుండగములు హృదయముగల యేమానవుడును సహింపజాలడు. ఉద్యమమును అణగద్రొక్కు తలంపుతో ఎస్టేటువారి అక్రమమునకు గురియై నేటివరకు ఉద్యమమును వీడక సర్వబాధలున్నూ సహించుచున్న రైతుసోదరులను హృదయపూర్వకముగా అభినందించుచు వారికి నావందనము లర్పించుచున్నాను. జిల్లాలోని రైతులందరు వుద్యమమునకై ఆహుతియగుచున్న మిత్రులకు అన్నివిధముల తోడ్పడి రొట్టెపరిస్థితులు సంభవించినను ఉద్యమము బలపరచి తద్వారా మనకష్టములు బాపుకొన వీలగునని మిమ్మెల్లరను ప్రార్థించుచున్నాను.

జమీందారీపద్ధతి

జమీందారీరైతులకు గల కష్టములు సంపూర్ణముగ తొలగుటకున్నూ, దేశసౌభాగ్యము పెంపొందించుటకు దేశారిష్టకరములగు యీ జమీన్‌దారీ పద్ధతి సమూలముగా తొలగింపవలయును. ప్రజల ప్రాతినిధ్యములేని ప్రభుత్వము చేసిన పర్మనెంటు సెటిల్మెంటుకు యే పాపపుణ్యమెరుగని నేటి ప్రజలు యేమాత్రము జవాబుదారీ కాజాలరు.

ఎస్టేటుల్యాండు ఆక్టు

జమీనులలో రైతులు హెచ్చుశిస్తులవల్లనున్నూ, నీటివసతులు బొత్తిగాలేనందువల్లనున్నూ, వున్నవి క్రమముగా, సరియైన స్థితియందుంచక పోయిన కారణంవల్లనున్నూ, జమాబంది జరుపకతమ తాలే దార్ల యిష్టప్రకారము నీటితీర్వ ఫసలీ జాస్తి, అడవులు, కంచెలు, జాయింటుపట్టాలు మొదలగు సందర్భములలో రైతులకు పెట్టుచున్న బాధలు లంచగొండితనములు పదేపదే రైతుసభలద్వారా మొరపెట్టుకొనుచునే యున్నాము. ఎస్టేటు

ల్యాండు ఆక్టు రైతులపై స్వారిచేయుటకు జమీందారులకు ఉపయోగపడుచున్నది గాని, రైతులకు ఏమాత్రం తమకష్టముల తీర్చుకొనుటకు వుపయోగపడుటలేదు. అయితే సదరుచట్టమును యుక్తమగు విధానమున సవరణచేసినచో ప్రస్తుత రయితుల దుస్థితి తొలగించుటకు కొంతవరకు తోడ్పడగలదు. వెనుకటి శాసనసభలో మనల అధోగతి పాలుచేయుచున్న జమీందారులే మన స్వయంకృతాపరాధమువలన మన ప్రతినిధులైనందున మనకవి సాధ్యపడకుండెను.

కాంగ్రెస్‌-శాసనసభ.

కాని కాలము మారినది. దేశదాస్య విమోచనకై యిప్పటికి సుమారు యేబదివత్సరములనుండి ధనమాన ప్రాణము లర్పించిన త్యాగధనులగు పవిత్రమయిన కాంగ్రెస్ మహాసంస్థయే మన అదృష్టవశమున యీనాటికి శాసనసభల యెన్నికలలో పాల్గొనినందులకు ఆసంస్థయొక్క ఆదేశమును ప్రజలు గుర్తెరిగి అఖండవిజయమును కలిగింప మనము తీవ్రముగ కృషిచేసి యెస్టేటుల్యాండు ఆక్టును యుక్తమైన విధముగ అవకాశము కల్గినప్పుడు సవరింపజేసుకొనవలసి యున్నది.

జమీన్ రైతు సంఘము .
జమీన్ రైతుపత్రిక.

చట్టము అనుకూలముగ సవరింపబడినను వాటిని ఆచరణలోనికి తెచ్చుకొనుటకు మనకు శక్తియుండవలయును. అందులకు వ్యక్తి పరముగా ప్రయత్నించుటకు అనవసరమైన ఖర్చులు భరించుటయేగాక చాలినంత మేలు, సహితము వాటివలన మనము పొందజాలము గనుక మనము, మన సంఘమును బలపరచి సదరు సంఘముద్వారా ప్రయత్నించి మన దుస్థితి బాపుకొనుటకు ప్రయత్నించవలయునని కోరుచున్నాను. ఉద్యమముయొక్క ప్రచారమునకు మన పత్రికయే ముఖ్య ఆధారముగాన సంఘము తోడ్పాటు, పత్రికను పోషించుటకూడా తమ విధ్యుక్తధర్మమని మనవిచేయుచుగాక

చెఱుకువాడ నరసింహంగారి ప్రారంభోపన్యాసము.

ఇటువంటి మహాసభలు అనేకసంవత్సరాలనుండి జరుపబడుతూవున్నాయి. కాని మునుపటి సభలకును నేటిసభలకును గొప్పభేదం కలదు. మునుపు జాతి కులములనుబట్టిన్ని, వృత్తులబట్టిన్ని సభలు జరిగేవి. ప్రతిసభవారు తమ మేలుకు, స్వార్థాలకు కావలసిన, అవసరమైన తీర్మానాలు గావించేవారు. నేడు అటులజరుగడంలేదు. అన్ని జాతులవారికి, వృత్తులవారికి, సంఘాలవారికి గల

భయములేదు! — భయములేదు

అలారం పిస్తలు



జర్మనీ దేశములో బలిష్ఠమైన సామానులచేత తయారుచేయబడినది ఇందువల్ల దొంగలను జంతువులను భయపరచి తప్పించుకొనవచ్చును. రాత్రివేళ తిరుగువారికున్నూ, ప్రయాణీకులకున్నూ, సహాయకారి అయినది. చూచుటకు నిజమైన రివాల్వరువలె వుండును. కాల్చినప్పుడు శబ్దము భయంకరముగా నిజమైన రివాల్వరు శబ్దమువలెవుండును. ఒకేతూరి 10 శేపులు ఒకటివెనుక ఒకటి కాల్చవచ్చును లైసెన్సు అక్కరలేదు. రెంగాలు, బర్మాతప్ప సైజు 6¾ "X 8¼" ఖరీ పిస్తలు 1 టికి 5 శేపులతో రు 2-14-0. ప్రత్యేకము 50 శేపులకు రు 1-0-0. ఉపయోగించు విధము పార్సిలుతో అంపబడును.

కె. యస్. ఆర్. అండ్ బ్రదర్సు, వేపేరి, మద్రాసు.

దుర్భరమగు జమీందారీ శిస్తులు

—[*]—

రైతులకు అత్యగౌరవం కించిత్తుకూడా లేనట్లుగా జమీందారులు తృణీకరించుచున్నారు.

కాంగ్రెసులో జమీందారైతు సంఘములు చేరవలెను.

కాంగ్రెసుకు బలులు సంస్థగా యేర్పరచుడము.

యుద్ధాలు

మొదటినుండియు, నేటివరకు లయుగుతుండే యుద్ధాలను గురించి పరికించినచో యీయుద్ధాలన్నిటికిని కారణం ఒక్కటిగా వుండడంలేదని తెలియుచున్నది. మొదట స్త్రీ లకొరకు యుద్ధాలు జరిగెను. తర్వాత భూమికొరకు జరిగాయి. తర్వాత రుతవ్యాప్తికొరకు జరిగాయి. తర్వాత సేమర్తలకొరకు, ప్రతాప దౌన్నత్యం కొఱకు సంభవించాయి. తరువాత 100, 150 సంవత్సరాల యీపశ్చిమ స్టీమ్‌ఫాక్టరీలు ఉద్భవించుటవలన ముడిపదార్థాలకొఱకు దేశాలుతయారుచేసిన వస్తువులు అమ్ముడుపోయేందానికి మార్కెటులు, యీమార్కెటుల కోసరం ఎగుమతి దిగుమతి చేయుట, వీటిఅన్నిటి కోసరం యుద్ధాలు బయల్దేరాయి. బ్రిమీయుద్ధం, అబిసీనియాయుద్ధం యిటువంటివే.

నేటి యుద్ధతత్వం

సరి 15 వ శతాబ్దినుండి మళ్ళీ కొత్తరకపు యుద్ధం బయల్దేరింది. ఇప్పటి యూరోపులో స్పెయిన్ దేశంలో 9 నెలలనుండి జరిగే ఘోర మగు సంగ్రామం యీతరగతి లోనిదే. ఈయుద్ధాలు ఒక దేశానికే మళ్ళీ దేశానికేకాదు. ఒకదేశంలో వుండేప్రజల్లోనే ఒకజాతికి మళ్ళీజాతి మధ్యకిలగుచున్నాయి. లక్షాధికారులకు, దీనవారలకు మధ్య పోరాటం జరుగుచున్నది. రాజ్య పరిపాలనాధికారం ఎవరికుండాలనేదే నేటి ప్రశ్న! భాగ్యవంతుడా, పేదవాడా! రైతా, కూలివాడా! అనే రెండుపార్టీలు బయలు దేరాయి.

స్పెయిన్ యుద్ధం

పేదలు స్పెయిన్ దేశంలో బలీ కయ్యే క్షేత్ర సంగ్రామం మాడ్రిడులో జరుగుచున్నది. దేశం అంతా ఛిధ్రఛిధ్రంగావుంది. అనేకసంవత్సరాలుగా వున్న గొప్పగొప్ప సౌధాలన్నీ శిలాశూలంకు వచ్చాయి. ఈదేశంలో జమీందారులపార్టీ ఒకటి, కూలివాళ్లపార్టీ ఒకటివుంది. మొదట జమీందారులను ప్రజలు ఎన్నుకొన్నారు దినివలన పేదవారి కష్టాలు అధికమైనాయి. ధనాఢ్యులవల్ల పీడవాడి బాధ ఎక్కువైంది. లేళ్లన్ని పెద్దపులికి తప్పపై అధికారాన్ని యిచ్చినట్లుయిందని, తమ చేతి గొడ్డలితోనే తామునిక్కి చెట్టుమొదలు దయక్కొట్టినట్లయిందని పేదవారు కిమక్కన్నారు. రాజ్యాధికారం ధనాఢ్యుల చేతుల్లోనుండి పేద ప్రజాబాహుళ్యానికి వచ్చింది. గవర్నమెంటులో 2 భాగాలు వుండేవి. ఒకటి కీలుబొమ్మ, రెండవది మిలిటరి. మిలిటరి గవర్నమెంటు పేదవారికి ప్యాసీస్టయింది. మిలిటరి గవర్నమెంటు ప్యాసీస్టపడక మునుపటి ధనాఢ్యులు చేతులలోనేవుంది. 9 నెలలనుండి యీపేదవారికి ధనాఢ్యులకు భయంకర సంగ్రామం జరుగుచున్నది. యూరపుఖండంలో మిగతదేశాలవారు యీవిషయంలో తోక్యం కలిగించుకోకూడదని పెట్టుమొదట అనుకొన్నారు. తర్వాత ప్రాగకుండుటవలన ప్రమాదం సంభవిస్తుందనీ, స్పెయిన్‌లో నేడు వ్యాపించియుండే విప్లవాలు యితరదేశాలకుకూడ వ్యాపిస్తాయని తలంచి తోక్యం కలుగజేసుకొని ఆరంభించాయి. జర్మనీ ఇటలీదేశాలు పేదవారిపక్షం వహించి సహాయం చేయ మొదలుపెట్టాయి. ఈయుద్ధవీరులు నేడు ప్రపంచంలో అన్నదేశాల్లో, సంఘాల్లోకూడా వ్యాపిస్తున్నారు. ఈనూతన ధర్మసందేశం వ్యాపించకుండా చేయడానికి ఎవరివల్లాకాదు.

జమీందారీ ఉద్యమం.

నేడు స్పెయిన్ దేశంలో జరుగుచుండే ఘోర సంగ్రామ బీజములే జమీందారీరైతులకు మూలకారణం. జమీందారీరైతు ఉద్యమం జమీందారులపై తిరుగుబాటు కాకేరదు. దీన్ని అరికట్టడానికి ఎవరికిని సాధ్యంకాదు.

కాపిటలిజం పోవాలి

ఈయుద్ధాలకు మరోకారణం కూడా వుంది. సబ్బంతా ధనాఢ్యులకు చేరింది. ఒకచోట రాసులు రాసులుగా పెరుగుతోంది. కష్టపడే వానికి అన్నం దొరకటంలేదు. ఈప్రశ్న మహా ప్రళయంవలె వ్యాపించుచున్నది. ఎంతడబ్బు చేరినా ధనాఢ్యులకు తృప్తిలేదు. ఈకాపిటలిజం నిజం ధనతత్వంలోనుండి గస్తువుర్పత్తితత్వం వచ్చింది. పెట్టుబడిపెట్టి ఫ్యాక్టరీలమూలంగా సరకుతయారుకావడం మొదలుపెట్టింది. అందువల్ల వస్తువుత్పత్తితత్వంలోనుండి వర్తకతత్వం బయలుదేరింది. వర్తకులు సంఘాలు వుద్భవించాయి. ఈవర్తకాన్ని కాపాడుకోడానికి, మిలిటరి తత్వం ప్రారంభమైంది. విమానాలు, స్టీమర్లు, సైన్యాలు నావికాదళాలు హెచ్చయినాయి. మరల యీమిలిటరితత్వంలోనుండి యింపీరియలిజం వుద్భవించింది. సామ్రాజ్యతృష్ణ పెరగసారంభించింది. రాజా నామకి. నిజంగా రాజ్యంచేసేది ధనాఢ్యులు. ఈసామ్రాజ్య తత్వంలో విమానాయుధప్రయోగాలు, మారణయంత్రాలు ప్రయోగింపబడుచున్నాయి. వీటిని తయారుచేయడానికి కార్మికవేత్తలందరు నియుక్తులైయున్నారు. కాని యీసామ్రాజ్యతృష్ణ పోవాలంటే దీనికి మూలబీజమగు కాపిటలిజం అంతమొందించాలి. కష్టపడేవానికిఅన్నం శేకుండా ఉండకూడదు. ఊకకే ఉండేవానికి ఐశ్వర్యం పెరగకూడదు. నేడు మనదేశంలో కూడా వుండేసమస్య ఇదే యికే. కాంగ్రెసు ప్రయత్నించేది, గాంధిచేసేపని, మనంతా చేసే పని యిందులకే. కాలానుగుణంగా మనం అనేక మార్పులు చేసుకుంటాం. అదేవిధంగా యీపద్ధతి యందుకూడా మార్పు జరిగితీరాలి.

వైపరీత్యం మోక్షమెప్పుడు?

నేడు ప్రతివోటూ రైతులనోట మార్మ్రోగుచున్నది. వీరికి మోక్షం రావాలంటే వీరికష్టాలు తొలగాలంటే, కష్టపడేవానికి కడుపునిండా తినువుండాలంటే అందులకు ఒక్కటే మార్గం కలదు. భూమి దున్నుకొనేరైతుకు, రాజుకు మధ్య దళారీలు వుండకూడదు. జమీందారులు, ఇనాందారులు, అగ్రహారీకులు అనువారలుండ కూడదు. ఎవరుచేసేకష్ట ఫలితం వారే అనుభవించాలి. ఏవృత్తిచేసేవాడు ఆవృత్తిలాభాన్ని వాడే అనుభవించాలికాని యితరులు అప్రయత్నంగా అనుభవించకూడదు. వడ్డీవ్యాపారం అంతరించాలి.

జమీందారీతత్వం తొలగిపోవాలంటే ఎంతో కష్టంకాదు. రవి అస్తమించని బ్రిటిషు సామ్రాజ్యాధిపతి ఎనిమిదవఎడ్వర్డుగారి రాజ్యపరిత్యాగం ఒక్కనిమిషంలో జరిగింది. రాజుప్రేమించిన స్త్రీని ప్రజలు, ప్రజలతరపున పార్లమెంటు, పార్లమెంటుతరపున ప్రధానమంత్రియగు బాల్డ్వినుగారు వివాహమాడుటకు వీలులేదనిచెప్పడం, ఎడ్వర్డు రాజుగారు తానుప్రేమించిన స్త్రీనే వివాహమాడుటకై యింతపెద్దసామ్రాజ్యాన్ని వదలుకోవడం మనకండ్లయెదుట తమలపాకు తొడిమను తుంచి వేసినట్లు జరిగియుండగా యీజమీందారీ తత్వం తొలగడం ఒకకష్టమైనపనికాదు.

రైతుల కర్తవ్యం

రైతులందరు సంఘాలుపెట్టుకోవాలి. జమీందారులను తొలగించకపోతే రైతులందరం జమీందారీనుండి వేచిపోతాం అని ప్రకటించాలి. రైతులందరు కాంగ్రెసులో చేరాలి. జమీందారీసంఘాలు కాంగ్రెసుసంస్థగాకము కావాలి.

పట్టాభి సీతారామయ్యగారి అధ్యక్షోపన్యాసము.

నేటి మహాసభ సామాన్య రైతు మహాసభరైయుండినచో చర్చనీయాంశములైన విషయములు చాలగొప్పవై యుండెడివి. కాని నేటిసభ జమీందార్ రైతుల సభయగుటవలన చర్చనీయాంశములగు సమస్యలు ఇంకను క్లిష్టమైనవేగాక కష్టసాధ్యములుగాకూడ అయియున్నవి.

నేటిరైతు.

జమీందారీపద్ధతిని నిర్మూలించుటకు మనము ప్రయత్నించవలెను. రైతులు జమీందారులు అనుకొందులెక్కలేకుండా వీరిద్దరిమధ్య మొఖాపాదారులున్నారు. జమీందారీరైతులు అనేకభారములు భరించుచున్నారు. కిస్తులు, చెరువులు, పిటికిబాదులు, కాల్వలు, బోదులు, గోధూములు, పుల్లగులు, మున్నగు విషయములలో "రైతులు-జమీందారులు" మధ్య పరస్పరంగా అనేక కష్టసమస్యలు బయలుదేరుతున్నాయి. ఇతరతేరి గ్రామములలోనే జమీందారైరులుకూడ చాలమంది అధికారులకును ఉద్యోగులకును మామూళ్లను, కట్నములను చెల్లించుకొనవలసి అనేక కష్టములనుభవించుచున్నారు. "కేదడబతిధూమి కలవాడు ఎందరికైనా లొంగియుండవలసిన పాపిది" యొకటి చెప్పుచున్నది. భూములపన్నులు కిటికెన్నింట్లు, భూములహద్దులను, కాళ్లమామ్యులుంచుట, వీటిరీత్యా అధికారులు రైతులను దొల్లి ప్రభుత్వం చేసరించుచును పీడించుచువుండును. ఇరిగేషన్ డిపార్టుమెంటుయొక్క ఓవర్‌సీయరులు మున్నగు అధికారుల మామూలు కానుమలైనటులున్నది. పంటల అజామాయిషీ కేవలం బూటకమై పోయినది జమాబంది వారియిష్టమువచ్చినటుల జరిగిపోవుచున్నది. తెగుళ్లచే పంటులు చెడిపోవుచున్నవి. పశులకు తగినంత మేతలేదు రోగాలువస్తే అవసరమైన చికిత్సచేయుటకు సౌకర్యాలు లేవు. పశువుల భీమాపద్ధతిలేదు. సాహుకార్ల భారం అధికము. మేలైన విత్తనములు కొరకుటలేదు. పండినపంటకు సరియైనవెలగాని కిమ్మత్తుగాని రైతుకు లభించుటకు ఆవశ్యక విక్రయ సౌకర్యములు లేవు. కో ఆపరేటివు సొసైటీల వలన లాభము తక్కువగనున్నది. తగినన్నిసొసైటీలు గ్రామాలలో లేవు. దీర్ఘవాయిదాలపై ఋణమునిచ్చుసంగు పద్ధతి బాల్యావస్థలోనేయున్నది. వ్యవసాయ మిడిల్ స్కూల్సు శూన్యముగా నుండుట ఆటుండనివ్వండి వ్యవసాయవృత్తియందు విముఖత్వమేర్పడి పల్లెటూరి రైతుబిడ్డలు నేడు నగరాల్లో, పట్టణాల్లో నివాసమేర్పరచుకొనుచున్నారు. ఇదీ నేటి పాఠశాలల ఫలితము. రైతులు కోర్టులచుట్టుతిరిగి, పార్టీలు పెరిగి గ్రామాలలో పార్టీలు పెంచుకొని తగులు అధికమైయున్నది. కోర్టులచుట్టూతిరగడం, వ్యాజ్యాలు ఆడడం నేడు వినోద కాలక్షేపమైపోయినది. అబద్ధపుసాక్ష్యము అభివృద్ధియగుచున్నది. జిల్లాబోర్డుఎన్నికలలోను, శాసనసభల ఎన్నికలలోను ఓట్లుకోసరం పార్టీలు యేర్పడి, అనేక దురాచారపాలగుచున్నారు. వారియిండ్లలో పెండ్లిపేరంటముల కయ్యే దుబారాఖర్చు అధికమగుచున్నది. ఈవిషయాలన్నియు మారిననేతప్ప, సంస్కరింపబడినసేతప్ప రైతులోకముయొక్క ఋణబంధములు, అసాధ్యాలు తొలగబోవు, రైతు బాగుపడబోడు.

జమీందారైతు స్థితి

జమీందారైతుస్థితి యెటులున్నదో చూతము. జమీందారీ గ్రామాలలోని రయితుకు కొలదిగా భూమియు, దానితోబాటు కొంతఋణమును యుండును. ఆభూమి వారసత్వంగా లభించినదై యుండును. వారిపూర్వులు సర్వస్వమును ధారపోసి ప్రాణాలు గోల్పోవుటవల్లనే వారిభూములు పల్లముసాగులోకి వచ్చియుండును. కొన్ని భూములను బంజరుగా వుంచేయడల వారిని మరల సాగులోనికి తీసికొనిరావలెనంటే యెంతో కష్టమగును. జర్మనీవారి వద్దనుండి యుద్ధనష్టపరిహారములను ఇంగ్లీషువారు రాబట్టుకొనుటకు ఎంత కష్టపడవలెనో అంతకష్టమగును. ఒకబంజరు భూమిని సాగులోనికి తేవలయునంటే చేతిలో వున్న సొమ్మంతా ఖర్చుపెట్టవలెను. విశేషకష్టపడవలెను. ఇంతకష్టం చేసినా ఆభూమి వానికి చక్కటిగా అతను నోచుకోనివుండదు. ఆభూమిని తరువాత ఏలంలో కొనుక్కొనేవానికి ఈశ్రమఅంతా పెట్టుబడికిరాగా చేసినట్లగును. స్వార్థ్యంకొరకు ప్రాణాలు అర్పించి కష్టించేదిఒకరు, దాని ఫలితం అనుభవించేది ఇరొకరు. స్వపరిపాలన వచ్చినతరువాతనైనా స్వరాజ్యంలో మాత్రం సంతోషములు వుండవా అని తోచుచున్నది.

జమీందారీ పద్ధతి.

కష్టించి పనిచేసేవాడు దానిఫలితాన్ని అనుభవించలేకని జమీందారునకు పెండకూడదు! బ్రిటిషుపాయ మనదేశంలో స్థిరంగా పాతుకొనుటకు

మను, పూర్వం మన దేశంలో వుండిన రాజులను రాజ్యాలను తొలగించి ఇంగ్లీషువారు రాజ్యాన్ని స్థాపించుకొని అధికారం వహించడానికి యీ జమీందారులు తోడ్పడియుండిరి. తరువాత బ్రిటిషువారి పరిపాలనారథం నిర్విఘ్నంగా సాగిపోవడానికి బ్రాహ్మణులు గొప్పగొప్ప ఉద్యోగాలు స్వీకరించి సహాయపడ్డారు. ఈ బ్రాహ్మణులను చూచి ఉద్యోగాలన్నీ బ్రాహ్మణులే తిన్నకపోతున్నారని, బ్రాహ్మణేతరులు ఇప్పుడు తయారవుతున్నారు ఉద్యోగాలన్నీ తమకే కావాలని. హరిజనులుకూడ బయలుదేరుచున్నారు వీరి దారిలోనే. వీరికోసరం వీరంతా గ్రామాలువదలి, వ్యవసాయానికి స్వస్తిచెప్పి ఉద్యోగాలు వేటకోసం పట్టణాలలో చేరుతున్నారు. మనము కేవలంగా బ్రిటిషుప్రభుత్వంవారితో పోరాడగలంగాని మధ్యనుండే జమీందార్ల ప్రశ్న ఒకటివున్నది. ఈజమీందార్లు మునుపు చేసియుండిన సహాయంచేత ప్రభుత్వంవారికి నేడు ఆప్తులైయున్నారు. జమీందార్లకు సంబంధించిన పర్మనెంటు సెటిల్మెంటును రద్దుచేయుటకు ఏదైనా ఒక చిత్తుచట్టాన్ని వ్రాసినా శాసనసభలో ప్రతిపాదించేయెడల, గవర్నరు అట్టి చట్టప్రతిపాదనను అంగీకరించవచ్చును. కాని అట్టి చిత్తుచట్టమును గవర్నరు జనరలుకు నివేదించవలయునని గవర్నరు యొక్క పదవితో సహా ఒసంగబడిన సన్నదుపత్రములో నిర్వచింపబడెను. మనము జమీందారీలపై కన్నువేసి యున్నామనేసంగతి బ్రిటిష్‌వారికి ముందుగానే తెలియును. అందువల్ల యీకట్టుదిట్టములను యేర్పరచిరి.

పేష్కసు.

కొత్త రాజ్యాంగవిధానము ననుసరించి జమీందారీపద్ధతిని తోసివేయుటకు వీలులేదు. సరిగదా జమీందార్ల పేష్కసును వృద్ధిచేయుటకుగూడ వీలులేదు. 185 సం॥ల క్రిందట జమీందార్లకు ఏపేష్కసు నిర్ణయింపబడెనో అదే యిప్పటికిని అమలులోవున్నది. పూర్వము 25వేల అయివేజు వచ్చుచుండిన జమీందారీ నేడు రూ 75 వేల పేష్కసును చెల్లించు జమీందారీగా యున్నది ఇప్పుడు 75వేలు పేష్కసు చెల్లించే జమీందారీకిపాలీనా 2½ లక్షలు ఆదాయము కలదు. దీని అర్థమేమి? పేష్కసు మునుపు యెంతవుండెనో యిప్పుడు అంతేవుండగా జమీందారు యొక్క ఆదాయంమాత్రం 9 వంతులు అధికమైనది. ఎక్కువభూమి జమీందారీలలో సాగులోనికి వచ్చుటవల్ల జమీందారుకు వచ్చే ఆదాయం అనేకరెట్లు పెరిగినందువల్ల, వారు ప్రభుత్వంవారికి చెల్లించే పేష్కసుకూడ దామాషాగా పెరగాలని మనము కోరుచున్నాము. గవర్నరు యిష్టంలేకుండా శాసనసభలో పన్నులను హెచ్చించడానికి కొత్తచట్టప్రకారం వీలులేదు.

జమీన్ రైతుల దుర్భరస్థితి

జమీందారీపద్ధతికి పూర్వము గ్రామములలోని చెర్వులు గోభూములు వగైరా గ్రామసమదాయమునకు చెందియుండెను. గ్రామపంచాయతీ పెద్దల కవి లోబడియుండెను. అనేకవృత్తులవారికి కమ్మరి, కుమ్మరి, చాకలి, మంగలి, వడ్రంగాలవారికి గ్రామములలో యినాము లుండెను. గ్రామపరిపాలన స్వల్పం సమర్థంగా జరుగుచుండెడిది. నేడు అగ్రా సకట్టుడి అంతా నాశనమైపోయినది. గ్రామోద్యోగులు ప్రభుత్వ నౌకర్లయినారు. ఆయావృత్తులవారికి జీవనోపాయములు పోయినవి. వారిని ప్రభుత్వంవారు పోషించవలేదు ప్రజలు అభిమానించలేదు. భటవర్త్తియినాములకు స్వతంత్రభుక్తములు కల్పించబడెను అనుభవదార్లు ఆయావృత్తులను సాగించినా సాగింపకపోయినా ఇనాందార్లుగావుండి అనుభవించు

గ్రామాలలో ఎక్కడచూచినా విదేశవస్తువుల మయం

—[*]—

ఇక దేశం, రైతు బాగుపడుటెట్లు?

—[*]—

చున్నారు. గ్రామకంఠములయెడల గ్రామపంచాయతీలకుగల హక్కు, అధికారాలు క్రమేణ గ్రామపెద్దలవల్లనే నిర్లక్ష్యము చేయబడెను. జమీందారులే వానికికూడ అధికారులైరి. అరీతిగా చెర్వుల, కాలువలు, బోదులు, గ్రామకంఠములు ఇవన్ని జమీందారుకు వశమయ్యెను. ఏదైనా శాసనసభల ఎన్నిక వచ్చిందంటే జమీందారు తనకు ఓటివ్వనియెడల గ్రామస్థుల పశువులు మేతకుపోవుటకు ఒకబాట విడిచిపెట్టకుండ చేయాలనుకొంటాడు. ఓటివ్వకపోయినచో పశువులను పొద్దుపోయినదనిచెప్పి బందెలదొడ్డిలో పెట్టిస్తాడు. వందలకొలది పశువులు మనవాదు బందెలదొడ్డిలో వుండగలవు. నెల్లూరు జిల్లాలోని జమీందార్లింకను తాసీపాలనాటి అధికారం చెలాయించుచున్నారు. రైతులకు ఆత్మగౌరవంకూడ అణుమాత్రంలేనట్లుగా తృణీకరించుచున్నారు. జమీందారు వసూలుచేసే శిస్తుభరింపరానిది. రు 1కి రు 13 మొదలు రు 70 ల వరకు వుండును ఇరుగు పొరుగు సేరీగ్రామాలలోవున్న రేటుకంటే అధికంగా ఉండరాదని కాంగ్రెసు సభ నిర్ణయింపకోరుచున్నది. గవర్న మెంటుకు రైతుకు మధ్య 13 మంది మధ్యస్థపు భూస్వాములు కొన్ని ప్రదేశములలో కలరు. ఇట్టి మధ్యస్థపు ఆసాములను వీలైనంతవరకు తొలగించవలెనని కాంగ్రెసు కోరుచున్నది.

నీటితీర్వ రు 5 లు నుండి రు 6-4-0 లకు హెచ్చించబడెను. సెంటుకు 0-1-0 వంతున రేటుండవలెనని అరీతిగా హెచ్చించిరి. జమీందారులకు చెల్లించేదానికితోడు యీ హెచ్చింపుకూడ చేయుటవల్ల రైతుభారం ఇంకను హెచ్చినది. రైతు ఏదైనా యితర చేతిపనులవల్ల సంపాదించినదికూడా భూమికిస్తుకై సమర్పించుచున్నాడు. వ్యవసాయంలో గిట్టుబాటులేదు. అవృత్తిలో తరతరములనుండి ఉన్నవారు అవృత్తిని విడువజాలరు. 10 యకరాలకంటే తక్కువ సాగుచేసే వానికి వ్యవసాయంవల్ల నష్టమేగాని లాభంలేదు. ఎంతో కష్టించిన దినమునకు 4 అణాలు కూలి గిట్టుట కష్టము. ఏదైనా ఆవు గేద వుండినయెడల రైతుకుటుంబానికి కొంచెం లాభకరంగా లాభంగావుండేది. బస్తీలప్రక్కన గ్రామాలవారు ఎండుగడ్డి అమ్ముకోగలరు. పొలంగట్లమీద అపరధాన్యము పండితే అవి రైతుభోజనానికి సరిపోవును. కూరలనేవి రైతుకుకరవు. పండ్లు ఫలాలు రైతు ఎరగనే ఎరగడు. ప్రయాణాలు చేయనేలేదు. ఉత్తరాలు వ్రాయకోవడం వారికి అపరూపం. ధాన్యములధర తగ్గినను డాక్టర్లఫీజు, లాయర్లఫీజు, న్యాయస్థానాలు, రైలుచార్జీలు, బస్సుచార్జీలు, కాగితాలు, కలాలు, యివన్నీకూడా ధరలు తగ్గకుండా మునుపటిలాగేవున్నాయి. పశువుల మేతకు అవసరమైన ఉలవలవెల ఏమిన్నీ తగ్గలేదు. కూలీలరేట్లుకూడ యధాప్రకారంగానే ఉన్నవి. కాబట్టి రైతుకు రెండువైపులు భరింపరాని బరువు నెత్తినబడినది. సర్. డేనియల్ హామిల్టనుగారు చెప్పినట్లుగా, రైతుకుటుంబకారణమయిన లాభంలేదు కడుపునిండదు. రైతులకు కడుపునిండా అన్నముండవలెను. పశువుకు సమృద్ధిగ మేతవుండవలెను. గ్రామపంచాయతీలు లేనికారణమున కోర్టుల

కోసరం దూరప్రదేశాలు పోయి కోర్టులచుట్టూ తిరగడం రైతును పీల్చి పిప్పిచేయుచున్నది. సాహుకార్ల వడ్డీరేటూ తగ్గలేదు. ఈవిధంగారైతు నలుగుచున్నాడు.

రైతు బాగుపడుటెట్లు?

రైతు భారతజాతికి వెన్నెముకవంటివాడు. రైతుసంగతి ఆలోచించకుండ జాతినిభాధించే అరిష్టములను, తొలగింపజాలము. రోగికిని వ్యాధికిని సంబంధములేదనిచెప్పి వ్యాధినిమాత్రమే నిర్మూలింప ప్రయత్నించగలమా? రోగినిబట్టియే వ్యాధికి చికిత్సజరుగవలెను. రోగికిబాధ ఎందుకు కలుగుచున్నదో కారణములను అన్వేషింపవలయును. విదేశవస్తువులతో బజారులన్నియు నిండిపోతున్నాయి. దేశములో ఉన్న పనివానికి పనిలేదు. గ్రామములోనిరైతు తన వూరిలోని చర్మకారుడు కుట్టిన చెప్పులను కొనుటలేదు. తనకున్మరిచేసేకుండలను పాత్రలను వుపయోగించుటలేదు. తన ఊరిలోని వడ్రంగి చేసిన బండిని సైకాలను ఉపయోగించుటలేదు. కానితనకు భూమివల్ల వచ్చే ఆయివజాచాలదంటున్నాడు. పన్నులను తగ్గించాలంటున్నాడు. ఇది ఎట్లు సాధ్యమగును. రైతువద్దనించి జమీందారువసూలుచేసే శిస్తురేట్లను తగ్గించవలెనంటే, జమీందారులతో ఆవిషయమై రాయబారం చెయ్యాలి. యిరుగుపొరుగు సేరీగ్రామాలలో సర్కారురేట్లను తగ్గించునట్లు చేయాలి. సర్కారు శిస్తురేట్లను తగ్గించుటకు సర్కారు సిబ్బందీఖర్చు తగ్గించాలి. మద్యపానంవల్ల వచ్చే అబ్కారీ రెవిన్యూ రద్దుచేస్తే ఆదాయపు పన్నులవల్లనైనా సర్కారు ఖర్చుకు సరిపడిన ఆదాయం సమకూర్చాలి. భూములమీద అయివజుకూడ ఆదాయపుపన్నువలె లెక్కకట్టి పన్నువిధించినిమ్మని జమీందార్లనుకూడ ఆక్రమించేయకలసినదిగ కేరాలు సాగించవచ్చును. గ్రామోద్ధరణ సంఘంవారు చర్చించినా, తంతు వాగకసంఘంవారు చర్చించినా, గ్రామపరిశ్రమోద్ధరణ సంఘంవారు చర్చించినా యిదేవిషయం. వారు వారు చెప్పేనది వేరువేరుగ వుండవచ్చును. కాని అందరూ చెప్పేది ఒక్కటే. భూస్వామి రైతుదశలోకి వస్తున్నాడు. రైతు కూలివాడగుచున్నాడు. కూలివాడు పొలములో పనిలేకపట్టణాల్లో నగరాల్లో ఫ్యాక్టరీలమధ్యచేరి అమహాకల్మషకూపములో కష్టాలపాలగుచున్నాడు.

విదేశాలమీదఆధారం.

గ్రామాలకట్టుబడి అంతా నాశనమైపోయింది. రైతు క్షేమంగాలేదు. ప్రతివస్తువుకు ఇతరదేశాలమీద ఆధారపడుచున్నాడు. అంతటా వుండే అన్నివృత్తులు నశించిపోయినాయి. ప్రతిగ్రామం మీద అనేకరకములైన విదేశవస్తువులు దండయాత్రసలిపి గ్రామాన్నిటిని ఆక్రమించుచున్నాయి. బ్రషులు, పండ్లపౌండి, బూట్సులు, కలాలు, పిన్నులు, టాగ్గులు, బొట్టు, బంతులు, బిలియర్డ్సు టేబిల్సు, గుడ్డలు, అవియిచినానేల సర్వం, ఆఖరుకు ఊరగాయ జాడీలు, ఉప్పు, పాలు, పంచదారయావత్తు విదేశాలనుండి దిగుమతి అగుచున్నవి. ఉప్పుచేసుకోనేటానికి హక్కులేదు. ఎక్కడచూచినా కలవే. 150 సం॥రాలుగా బ్రిటిషువారి

పరిపాలనా ఫలితం యిది

దేశమంతా ఖండఖండాలుగ విభజింపబడుట.

ఇంగ్లీషువారు మన దేశాన్ని ఒక్కమాటుగ సంపాదించలేదు. కొంచెం కొంచెంగా, క్రమక్రమంగా రాజ్యం సంపాదించారు. సంపాదించినదాన్ని ఎక్కడికక్కడికే ఖండఖండాలుగా విభజించేశారు. ఇండియావిస్తీర్ణం 18 లక్షల చదరపుమైళ్లు, 35 కోట్లజనాభావుంటే దీనిలో మూడోవంతు విస్తీర్ణం నాలుగోవంతు జనాభా 516 స్వదేశీ సంస్థానాలుగ వేరుచేయబడింది. వారిచట్టాలు వేరు; మనచట్టాలు వేరు. మిగతదానిలో 2 లక్షల చదరపుమైళ్లు విస్తీర్ణం 30 లక్షల జనాభాకలిగినది ఏజన్సీప్రాంతంక్రింద వేరుచేయబడింది. మిగత వారిలో 3½ లక్షలమందికి ఓటు యివ్వబడింది. వీరిలోమరల జమీందారులని, మహామ్మదీయులని, క్రైస్తవులని, మైనారిటీలు ఎక్కడికక్కడ వేరుచేయబడ్డారు.

శాసనసభ్యలు.

కాంగ్రెసు 1885 లో పుట్టింది. దీని ఆందోళనాఫలితంగా 1893 లో శాసనసభకు 7 గురు

వైద్యరత్న పండిత
డి. గోపాలాచార్యులవారి
జీవామృతము
బలహీనతవలన జనించు దుర్గుణములను ఆటంకపరచి దేహమునకు ఆరోగ్యము, రక్తవృద్ధి, నరములకు పటుత్వము, కండపుష్టిని, మనోబలమును, తేజస్సును, జ్ఞాపకశక్తిని వృద్ధిపరచుటకు ప్రసిద్ధిచెందిన వాజీకరరసాయనము.
పెద్దబుడ్డి రు. 3-4-0 చిన్నబుడ్డి 1-12-0

బాలభాస్కర
బిడ్డల
లివర్ అండ్ స్ప్లీన్
వ్యాధులు పోగొట్టుటకు, రాకుండచేయుటయు నిర్ధారణము. అనేకమంది డాక్టర్లుచేతను, ఇతరులచేత వాడబడి దీనమహిమ తెలుసుకొనబడియున్నది.

శశి విలాస్
సర్వజ్వర నివారణి.
శశివిలాస్ వలన మలేరియాజ్వరము, చల్లలతోకూడిన జ్వరము, సన్నిపాతజ్వరములు అతిశీఘ్రకాలములో పోగొట్టును.
వెల 4 ఔన్సులు రు. 1-0-0
2 ఔన్సులు అ. 10 1 ఔన్సు అ. 6
అన్నిచోట్ల దొరుకును.
శిటిగా కొరువారికి ఉచితము.
ఆయుర్వేదాశ్రమము
స్థాపితము 1898, మదరాసు.
ప్రొప్రయిటర్లు:- డి. గోపాలాచార్యులు అండ్ సన్సు
నెల్లూరు

[illegible]

పట్టాభి సీతారామయ్యగారు.



వాళ్లగ నెల్లూరుజిల్లా జమీన్ రైతు మహాసభాధ్యక్షులు.

మెంబర్లిచ్చారు, 1909 లో 28 మంది నిచ్చారు. తర్వాత యుద్ధంవచ్చింది. మనదేశం ఎన్నో ప్రాణాలను అర్పించింది. ఎంతో ధనమిచ్చింది. 1914 లో నవంబరునెలలో మనసేనలు ఫ్రాన్సులో పోరాడి బ్రిటిషురాజ్యాన్ని నిలబెట్టాయి. రేసంటు ఆంటోళన ఫలితంగా 98 మంది సభ్యులను యిచ్చారు. తరువాత 1927 లో సైమను కమీషను వచ్చింది. 10 యేండ్లు ఏడ్పించి, 14 కడ పోతలు పోసి కొత్తచట్టాన్ని యిచ్చారు. ఇందు 215 మంది సభ్యులు. మొట్టమొదట అరచేయి చూపించి కడపట మోచెయ్యి చూపించారు. చూపించింది తిననివ్వడంలేదు. తినింది అరుగనివ్వ డంలేదు.

జమీందార్లు—ప్రభుత్వము.

జమీందార్లను యేర్పరచింది ప్రభుత్వంవారు. నేడుకూడా వీరికి అభయహస్తమిస్తున్నారు. మీ వెనకనే మేమున్నామన్నారు. ఇదిచూచి వెంకటగిరి జమీందారు చెలరేగారు.

ఎన్నికలకుముందు బొబ్బిలిరాజాగారు ఇంగ్లండుపోగా ఇండియామంత్రి జట్లండ్ ప్రభువుగారు బొబ్బిలిరాజాగారికి పిపురెట్ల ఎన్నికల్లో ప్రభుత్వం వైపుఫుండమన్నారు. రాజాగారు ఇండియాకు రాగానే గవర్నరుగారుకూడా అదేమాట హెచ్చరించారు. యునైటెడ్ ప్రావిన్సెస్‌లోకూడా గవర్నరు చెప్పినమాటయిదే. జమీందార్లందరు ఏకంకావాలన్నారు. బొబ్బిలిరాజాగారు సరే నన్నారు. బొబ్బిలి, వెంకటగిరి, పిఠాపురం, చల్లపల్లి, ఆదిగాగల జమీందారులంతా పదుములు చిరించారు. కాని ఏమైంది? అంతాతలక్రిందులైంది. జమీందారులందరు పడిపోయినారు.

ఈమార్పు ఎందుకొచ్చింది?

రాజకీయంలో ఇంతమార్పు కలుగడానికి, జమీందార్లందరు పడిపోవడానికి కారణమేమి? ప్రజలు తమఅధికారాన్ని గుర్తించారు. తమఓటు విలువను కనుగొన్నారు. కాడీకిఓటిస్తే కాడీ రాజ్యంవస్తుందని, పోలీసుకుఓటిస్తే పోలీసురాజ్యం వస్తుందని తాగుబోతుకు ఓటిస్తే తాగుబోతు రాజ్యం వస్తుందనీ, జమీందారులకు ఓటిస్తే జమీందారుల రాజ్యంవస్తుందని, తెలుసుకున్నారు. జలటీవి అయితే తీసేరు, ప్రైజనే చేసుకొరు వస్తుం దని, [illegible]

కాంగ్రెసు-జమీన్ రైతులు.

కాంగ్రెసుకు ఓటిస్తేనే మీకుటుంబక్షేమము. కాంగ్రెసులో సంబంధంలేదంటే క్షేమం కలుగజాలదు. అందరు 4 అణాల చందాదారులుగ చేరాలి. మీకోర్కెలకోసరం కాంగ్రెసు ప్రయత్నిస్తున్నదో లేదో పరీక్షించండి. లేనియెడల మీరందరును కాంగ్రెసులోచేరి మీకోరికలను కాంగ్రెసుపక్షద్వారా సాధించండి. మీరైతుసంఘమునకు సంబంధించిన సమస్యలే యితరసమస్యల న్నిటికంటెను ప్రధానములై వాటినన్నిటిని తమలో అంతర్లీనము చేసుకోగలవు. ఇండియాలోని ప్రజలలో 100 కి 80 వంతులు గ్రామవాసులై యున్నారు. ఇంతటి జనబాహుళ్య క్షేమమును గమనించక ఇతరమును సాధింపగల దేశాభ్యుదయ మేమిటి? యీ 80 మందిలో సగము జమీన్ రైతులైయున్నారు, కాబట్టి మీరు కాంగ్రెసు సంఘమునకు బదులుగ, ప్రత్యామ్నాయముగ జమీన్‌రైతుసంఘమును సాగించవద్దు. హిందువులు, మహమ్మదీయులు, క్రైస్తవులు, కర్షకులు, కార్మికులు, బ్రిటిష్ పరగణాలు, స్వదేశసంస్థానాలు, యివన్నీ ఏకాంగ్రెసులో లీనమైయున్నవో ఆకాంగ్రెసులోనే మీరుకూడచేరి కాంగ్రెసు బలమును వృద్ధిచేసి మీ బలమును అభివృద్ధి చేసుకొనవలెను.

కాంగ్రెసు-మంత్రిపదవులు.

కాంగ్రెసువారు మంత్రిపదవులను ఎందుకు అంగీకరించరంటున్నారు? గతఎన్నికల్లో పోలింగుకుపోయిన గవర్నమెంటు ఉద్యోగస్తులుకూడా కాంగ్రెసుకే ఓటిచ్చారని క్రెయిక్‌గారుచెప్పారు. దేశంలో కాంగ్రెసుపై అభిమానం ఆవిధంగా వుండికూడ మంత్రిపదవులను నిరాకరించారు. ఎందువల్ల? ప్రభుత్వంవారు మనకిచ్చిన కొత్తచట్టం నిండా ముళ్లకంచెలు. ముహూర్తం పెట్టాం, గృహప్రవేశం చేయమంటున్నారు. కాని ఎవైపు పోయినా ఈ ముళ్లకంపలు అడ్డుతగులుతున్నాయి. ఈచట్టంవల్ల ఎలాటి అధికారాలులేవు. వాగ్దేముడు పురుగువలె మనకుండే అధికారాలన్నిటిని ప్రభుత్వంవారు తొలగించారు. పాతపన్నులు హెచ్చించడానికి వీల్లేదు. కొత్తపన్నులు వేయడానికిలేదు. కాంగ్రెసువారు చట్టాన్ని భగ్నం చేస్తామన్నారు. ఆప్రకారంగానే ఆరురాష్ట్రాల్లో చేశారు. ప్రజలకు బాధ్యతలేని మంత్రులచే పరిపాలన సాగుచున్నది.

కొత్తపట్నం పాఠశాల.

కొత్తపట్నం వేసంగి పాఠశాల విషయంలో ఉత్తర్వులను గావించినది గవర్నరు సెక్రెటరిగారు. మంత్రులకు ఏలాటి అధికారంలేదు. ఈలావుంది మంత్రుల అధికారం.

* * *

రంగాగారి సందేశము.

యీశుభసమయాన మీమధ్యవుండుటకు సాధ్యము గాకున్నందులకు విచారంగావున్నది. రైతాంగవిద్యాలయ నిర్వహణమునందు నిమగ్నుడనైన నేను మీ కార్యాన్నే చేయుచున్నానని నమ్మకోరుచున్నాను.

మనజమీందారీరైతులు తమకనీసపుకోర్కెల ప్రణాళికను తీవ్రంగా సంస్కరించవలసినఆవసరం కల్గియున్నది. క్రిందటి యెన్నికల్లో జమీందారుల పనేకప్రాంతాల కొడించి, కాంగ్రెసునకు జయం కల్గించి, మనముగటిమి అందిపెట్టి, మనహక్కుల సాధించుకొనుటకు మనజనసామాన్యానికి కల్గిన మన దృఢసంకల్పమును ప్రకటింపగల్గితిమి. యీనా ఆసంకల్పమునకు మన నూతన కనీసపుకోర్కెల ప్రణాళికద్వారా రూపురేఖలు కల్పిం

నవలసిన బాధ్యత రైతుఉద్యమములు, రైతుసంఘాలపై కలదు.

కాంగ్రెసువారు మంత్రివర్గము నాక్రమించక పోయిననూ, మనరైతులు స్వసంఘశక్తిని సంపాదించుకొనిరా, మన కనీసపుకోర్కెల ప్రణాళికను నెత్తినాకికవచ్చిన ప్రతిమంత్రివర్గము కరసావకాశం చేకతప్పదు; తప్పకుండునట్లే చేయుట మన నేతలధర్మము, కర్తవ్యముకూడాను!

కాంగ్రెసు నెత్తందారులు, ఏపార్టీవారైనా మనసంఘశక్తి, త్యాగమహిమ, ధోరణి ననుసరించియే తమ కార్యక్రమమును స్థిరపరచుకొనుచుందురు. కనుక ఆంధ్రరాష్ట్ర రైతుసంఘమువారు శ్రీ నెల్లూరు వెంకట్రామానాయ్డుగారు ప్రభృతుల సలహాపై తయారుచేయించిన నూతన కనీసపుకోర్కెల ప్రణాళికను, అఖిలాంధ్ర జమీన్ రైతులకు తలమానికంగావున్న మీరు అంగీకరించినచో అందరికి సంతోషదాయకమగును. మీసభ సంపూర్ణజయమును సాధించుగాక!

ఇంగ్లండులో పార్లమెంటు సభ్యుల జీతములు 400 పౌనులనుండి 600 పౌనులకు హెచ్చింపబడును.

గుజరాన్‌వాలాలో లక్ష్మీసహాలో అను ఒకరు తనకుమారుడు ఒకసైసాఅడుగగా దారిద్ర్యముచే యివ్వజాలక ఆత్మహత్య గావించుకొనెను.

కోకోక్కకము

స్త్రీ పురుష రహస్యములు 64 చిత్రపటములతో 230 పేజీలుగల పుస్తకము ధర రూ 1-0-0 పోస్టు ఖర్చులు. 0-5-0 ఇందులో స్త్రీ పురుష శృంగార రహస్యములు, తయ్యాగృహ మర్మములు గలవు.

ముద్దులు మర్మములు

పడకటింటి ముచ్చటలు, రతి సంబంధమయిన అనేక మర్మవిషయము లిందు గలవు. 8 పటములతో 140 పేజీలు గల పెద్దపుస్తకము. ధర రూ 0-8-0 పోస్టు ఖర్చులు 0-5-0. కోకోక్కకము ముద్దులు మర్మములు ఒకేదఫా తెప్పించుకొనిన పోస్టు ఖర్చులతో 1-12-0

కుటుంబిని స్వబోధిని

కోట్లు, క్రాకెట్లు, షర్టులు, జాకెట్లు కత్తిరించికుట్టు క్రొత్తపద్ధతులు డ్రాయింగులతోగలదు, స్త్రీలు, పురుషులు, బాలికలు యీగ్రంథముచూచి సులభముగా నభ్యసింపదగినది, ధర రూ 0-10-0.

పోస్టు ఖర్చులు అణాలు 4.

మహారాజ పుస్తకశాల.

అరుణాచలమొదలివీధి 18 వీటు, మద్రాసు.

నవీనము! విచిత్రము!! సులభము!!!

రూ. 1000 గెలుపుడు.

సరియైన జవాబు మొదటి బహుమతి రు. 750 రెండవబహుమతి రు. 200. ఒక తప్పుగల జవాబు మొదటి సరియైన జవాబుకు రు. 25. — — ఎక్కువ జవాబులు పంపువారికి రు. 25.

కడపటి తేది 29—6—37. జవాబులు 3—7—37 తెలుపబడును.

ప్రవేశ రుసుము కూపను ఒకటింటికి 4 అణాలు మాత్రమే.

పోటీ నెంబరు 2

పదములక్రమము అడ్డము.

1. కాంగ్రెసు వారు కోరునది.
4. పార్వతి.
5. మనకిట్లుండిన నీరు త్రాగుదుము.
7. వికసించినది.
11. నొప్పి.

1	2 శం		3 ము	■	4 స	
స్తి	బు	■		■	■	■
■		■	■	■	5	ప్పి
6 క	■	7 వి	8	సి	త	ము
	9 ఉ	■	ప	■	■	■
ల		10		■	11 బా	12
ము	ల	త్తి	ము	■		

పదములక్రమము నిలువు.

(1) శుభము. (2) ఒకతంతీ వాద్య విశేషము, (3) పూర్వము (6) ఇది లేనివారిలను హీనమందురు, (8) మాయ, (9) పసిపాపలప రుండబెట్టు డోల, (10) దూది, (11) పంద్రెండు, (12) సేన.

జవాబులు కనిపెట్టువిధము:—అడ్డము పదము నెం. 1-కి "కాంగ్రెసువారు కోరునది" అని అర్థముకలదు. ఇప్పుడు జవాబు "స్వతంత్రము" "స్వాతంత్ర్యము" అని స్ఫురించును. కాని 1-కి నిలువు అర్థము చూడగా "శుభము" అని అర్థముగలదు. ఇప్పుడు "స్వస్తి" అను పదము స్ఫురించును. "స్వాస్తి" అనిన "శుభము" అను అర్థమునివ్వదుగాన అడ్డమునకు "స్వతంత్రము" నిలువునకు "స్వస్తి" అను పదములే సరియైన జవాబులు. తక్కిన జవాబులు ఈలాగే కనిపెట్టవలెను.

విధులు:—మీరు కనిపెట్టిన పదములను విడికాగితముమీద విడి అక్షరములతో విశదముగా వ్రాసి 4 అణాలు ప్రవేశ రుసుముతో పంపవలెను. ఒకరు ఎన్నిజవాబులైన ఒక కవరులోనే జవాబు ఒకటింటికి 4 అణాలువంతు లెక్కించి పంపవలెను. రుసుము మనియార్డరు ద్వారాపంపిరసీదును పంపినందులకు రుజువుగా మనియార్డరు రసీదును జవాబులవెంట పంపవలెను. కాని ఏలాటివుత్తరము లుంపరాదు. ఎవరు మేనేజరు సీలుచేసి యుంచియుండు దానికు అక్షరమునకు అక్షరము సరిపోవునట్లు పంపెదరో వారికి మొదటి బహుమతియు, ఒకతప్పుగల దానికు రెండవ బహుమతి యివ్వబడును. ఒకరికన్న అనేకులు సరియైన కూపన్లు పంపిన బహుమతి పంచియివ్వబడును. బహుమతులు వనూలు ననుసరించియుండును. ఫలితములకొరకు ఒక అణా తపాలాబిళ్ల పంపవలెను.

ఈ పందెపు విషయమై మేనేజరు తీర్మానము స్థిరమైనదియు చట్టపూర్వకమైనదియునగును.

కూపన్లు మనియార్డర్లు క్రింది విలాసమునకు పంపవలెను.

మేనేజరు, ప్రతాప్ పజల్స్,

168, గోవిందప్పనాయుని వీధి, మదరాసు.



(విమర్శకుడు.)

పెంచెలకోనకు వెళ్లు యాత్రికుల బండ్లకు బండి 1-కి 0—0—6 తీసుకోవాలని బోర్డువారి తీర్మానముండి. హెచ్చు తీసుకుంటున్నారని పలమారు వర్నారెడ్డి గోలచేసి ప్రెసిడెంటుగారికి వ్రాసి, ప్రెసిడెంటు ఓవరుసీయరుకు వ్రాసి ఇంత వ్యవహారం జరిగితే యీ సంవత్సరంకూడా బండి 1కి రు 0—4—0 లు వసూలుచేశారటనే ప్రెసిడెంటుగారూ!

*　　*　　*

నెల్లూరు దక్షిణబోర్డు వైస్ ప్రెసిడెంటుగిరి ఎన్నికల ముహూర్తం పీవసిస్టులవారు పెడుతున్నారో గాని ప్రతిదఫా విఘ్నాలేనా? మొన్నటి 31 తేదితో మూడుమార్లు. తిరుగా 20 తేదికి వాయిదావేసుకున్నారట. ప్రెసిడెంటుగారూ వినడానికి మాకే సిగ్గుగా ఉందే!

*　　*　　*

గూడూరు-చెన్నూరు నీటితీరువ విషయంలో అనుకున్నట్టే అయింది. ఎలెక్షనులో నిష్పాక్షికంగా పెళ్లేటిగారు ప్రవర్తించినట్టు నటించి ఆంతర్యం ఆటుముగ్గివా? పెరమారెడ్డిగారు ఓపక గా వీధుల్లో బురదలూసుకున్నా? చివరకు వెలమదొర కుమారరాజా సాహెబ్ గారు చెన్నూరువారికే అనుకూలంగా వ్రాశాడట! ప్రెసిడెంటుగారూ! ఏకీ సుమతీశతకం మళ్లీ ఒకమాటు పఠించండి—

*　　*　　*

ప్రెసిడెంటు పెళ్లేటిగారూ! పెంచెలకోన లోకల్ ఫండు సత్రం అధికార్ల నిమిత్తమా? యాత్రికుల నిమిత్తమా? కొంచెం యిండియా ఆక్టు చదివి చెప్పండి.

*　　*　　*

వెంకటగిరివారికే స్వంతంగా కట్టెలమ్మకం ప్రారంభించినతర్వాత యీకట్టెల తీవనంమీద ఆధారపడి బ్రతుకుతున్న స్వల్పజీవులు అరవమాలలను అరెస్టులుచేసి కేసులుపెట్టడం అందరెరిగిందే! ఆ తాలూకు నిల్వలోఉన్న కేసొకటి గత 29 తేదినాడు గూడూరు సబ్ కలెక్టరు ఆర్గుమెంటు విని సివిలుకుపొమ్మని కేసుకొట్టాశాడు. శ్రీమాన్ వేదాంతాచారిగారిచేత స్వయంగా ఆర్గుమెంటు చేయబడిన కేసుగూడ కొట్టివేశారని వెంకటగిరిలో అలజడిగా ఉంది.

*　　*　　*

చిలుకిపులి వెంకటగిరిపల్లెల్లో సంచరిస్తూ హూంకరిస్తున్నదట. పెకండు ప్రిన్సుగారూ! వెంగుళూరుకు పరవతోలమంటారా? శేకలోలు సమ్ముఖంలో దాఖల్ చేసే మరత్తులో రంగారెడ్డిగారి చేత్తో కాల్పించి వెలుగోటి వెంకటకృష్ణయ్యచేత్తో సంచయనాది కార్యాలు విధ్యుక్తంగా నిర్వర్తించమంటారా? కొంచెం శలవివ్వమని తీర్థంపాటి పారులు కోరుతున్నారు మహాప్రభో!

*　　*　　*

భూమి శిస్తుభ్యాంకు పెట్టించి బకాయిశిస్తు బాకీలన్నీ తద్వారా రైతులవల్ల రాబట్టుకోవాలని వెంకటగిరి ఎస్టేటు ఉచ్చులుబన్నుతున్నదట. రైతుల్లారా! యీ ఉబ్బులిలో దిగబోకండి. ఇది సదుద్దేశంకాదు. పులి దాసర్లకు వెరుకుందా?

*　　*　　*

సర్కిల్ ఇన్స్పెక్టరు మునిలాలుగారు నెల్లూరు నుండి ట్రాన్సుఫర్ అయిపోయినాక నెల్లూరులో గాంబ్లింగ్ కేసులు పట్టుబడుటకు కారణమేమైనా చెప్పగలరా?

"గర్జన"

క్రొత్తతెలుగు మాసపత్రిక

సం॥ చందా రు 1.　　　విడిప్రతి 0-1-6.

రాబోవు జూలైమాసమునుండి మద్రాసులోని 163. గోవిందప్పనాయకవీధిలోనుండి ఒకక్రొత్త తెలుగు మాసపత్రిక పి. ఆర్. శెట్టిగారిచే ప్రచురింపబడును. దానికి ధంతా సంపాదకులైన శ్రీ టి. టి. నరసింహాచార్యులుగారే సంపాదకులు. ఈనెల 31 తేదిన ప్రధానరాజధాని మేజస్ట్రీటుగారివద్ద పైప్రతికకు డిక్లరేషను పొందిరి. వ్యాపకారులందరు తమతమ యమూల్యవ్యాపరాజములను బంప ప్రార్థితులు.

వివరములకు:—

గర్జన కార్యాలయము,
163 గోవిందప్పనాయకవీధి,
జి. టి. మద్రాసు.

కావలి కాంగ్రెసు తీర్మానము.

తాలూకా కమిటీ 1 తేది సమావేశమయి కొత్తపట్నపు లాఠీచార్జీ దురంతాన్ని ఖండిస్తూ, దబ్బుసాయంచేయమనడం, వినాయక దామోదర సావర్కారుగారి విడుదలకు సంతోసం తెలుపడం, హామీల తిరస్కరించి అధికారమున్న మంత్రుల నియమించిన గవర్నరుగారిపట్ల అసమ్మతి చూపడం, ప్రజాభిప్రాయాన్ని తిరస్కరించి మంత్రిపదవుల నొకొన్న మంత్రులపై శాపోక్తులు కురిపించడం, తీర్మానాలుచేశారు.

—ఒకవిలేఖరి.

ఆసాములో కలవరః

ఆసాంలో రైతుకు దినఆదాయం 1 అణా 8 పైసలు. సరాసరి ప్రతిరైతుకు టుంబానికి రు 480 ఋణం కలదు. ఆసాంలో రైతులందరి ఋణగ్రస్థత 44 కోట్లు. 100 కి 85 మంది ఋణగ్రస్థులు. ప్రతిరోజూ ఒకలక్ష 20 వేలమంది పస్తువుంటున్నారు. వైసాయిగారు ఎన్ని ఆఫీసెర్లు లు, పెట్టించినా, వ్యవసాయకాన్ఫరెన్సులు ఎన్ని జరిగినా, నిరుద్యోగ కమిటీలు ఎన్ని నిర్మింపబడినా మూలకారణం తొలగంది లాభంలేదు. అదియే పరిపాలనాధికారం భారతీయుల హస్తమగుట.

మల్లాం మహాసూళ్లు

కలిగాజులపల్లెవారు కేముడికి రు 100, భూపాలకి రు 70 చక్రపెరుమాళ్లుకు 30 లున్నా, చింతరంవారు రు 50 లున్నా, తూపిలిచెరువు క్రింద పుణ్యాత్ములు రు 100 లున్నా, సమారాధన నిమిత్తం యిచ్చారని మల్లాం దేవాలయములో అనుకుంటున్నారు.

—మల్లాం

కొత్తపట్నం కేసు

కొత్తపట్నం రాజకీయపాఠశాల విద్యార్థులపై పెట్టబడినకేసును హైకోర్టుకు ట్రాన్సుఫరుచేయవలెనని పెట్టిన పిటిషన్ హైకోర్టున్యాయమూర్తి త్రోసివైచెను.

జామీను పిటిషన్ పెట్టగా, దీని విచారణ కోర్టులో పెట్టమని తీర్మానింపబడెను.

"ఫిలింస్టార్"

"ఫిలింస్టార్" అను పేరుతో ఇంతకుపూర్వము నుండి టి. ఎ. కన్నప్పగారిచే ప్రచురింపబడుచున్నది. ఇప్పుడు అక్షత్రికాసంస్థను మద్రాసులోని గోవిందప్పనాయునివీధి163 నెం. గృహముగల శ్రీ. పి. ఆర్. శెట్టిగారు ఈనెల అనగా 1937 సం॥ జూన్ నెల 2 వ తేదీనాడు సర్వహక్కులతో క్రయముకు పొందిరి. ఇకనుంచి శ్రీ. పి. ఆర్. శెట్టిగారు పై "ఫిలింస్టార్" పత్రికను మాసపత్రికగా ప్రతిమాసము తప్పక క్రమముగా వెల్వడింపగలరని ఇందువల్ల ఆంధ్రలోకమును తెల్లడిచేయుచున్నారము.

వివరములకు కిట్లు వ్రాయుడు:—

"ఫిలింస్టార్" కార్యాలయము
163, గోవిందప్పనాయునివీధి
మదరాసు.



లోధ్ర

గర్భాశయ రోగనివారిణి

స్త్రీలఆరోగ్య సౌభాగ్యములకు

కేసరికుటీరం-మద్రాసు

న్యూ మాడల్ వాల్ క్లాకు

Price 3—0—0



ఈ గడియారములు చాలా మెలుగా తయారుచేసి రప్పించబడినవి. వీటియొక్క ఫ్రేము ఒక్క విధమైన లోహముతోచేసి పెయింటు చేసియున్నవి. సరియైన గంటలు కొట్టును. 8 సంవత్సరంలు గ్యారంటీ. ఈ గడియారములను రూములలో, హాలులలో, సర్కులలో గోడకు తగిలించినచో అందముగా యుండును. యీచిత్రములో కనిపించిన ప్రకారంతేకున్న మీసొమ్ము వాపసుచేయబడును.

తపాలు ఖర్చు ప్రత్యేకం
వి. యస్. నాయకం పెనీ,
నెం. 8 ఇరుళప్పవీధి, మద్రాసు.

సమస్త గ్రంథములు

సంస్కృతము (నాగరి, తెలుగు)

ఆంధ్రము

హిందీ

ఇంగ్లీషు భాషలలోను,

కాలేజి స్కూలు టెక్స్టుబుక్కులును,

అన్నివిధములైన స్టేషనరీ వస్తువులును,

చౌకధరలకు మావద్ద దొరకును.

—విద్యార్థులకు మంచి అవకాశము.

నాథం అండ్ మూర్తి

బుక్ సెల్లర్సు

ట్రంకురోడు, నెల్లూరు.

చందాదారులకు

వాయుదుపేట, మాయాపేట, మల్లాం, కాళహస్తి తాలూకాలలో ప్రతిని చందాలు కమూలంచేయుటకు కనుపర్తి వెంకటసుబ్బయ్యను నియమించియున్నాము. చందాదారులు ఆరివిషద్ద చందాలు చెల్లించి రసీదు పుచ్చుకొనవలెను.

—మేనేజరు.



4—6—37

జమీక్రైతుల ప్రస్తుత స్థితి

నేటి జమీక్రైతుల దుర్భరస్థితిని గురించి డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు 30 తేదిన సూళూరుపేటలో జరిగిన నాల్గవ నెల్లూరు జిల్లా జమీక్రైతు మహాసభ కధ్యక్షత వహించి గావించిన యుపన్యాసమందు విపులీకరించియుండిరి. జమీందారీలలో శిస్తు భరింపరానిదనియు, చుట్టు ప్రక్కనుండు రైత్వారీ ప్రదేశములలోనుండు రేట్లకన్నను అనేకరెట్లు హెచ్చనియు తెల్పిరి.

రైతుకు మిగులు ఆదాయము శిస్తు కట్టుటకే చాలడము లేదనియు దినమునకు నాలుగణాలు కూలి కూడ గిట్టుబాటు అగుట కష్టముగనున్నదనియు, ఏదైనా యితర చేతివృత్తులవల్ల సంపాదించినదికూడా భూమిశిస్తుకై సమర్పించుచున్నాడనియు, తరతరములనుండి వ్యవసాయవృత్తినే జీవనాధారముగగల వాడగుటవలన, యెన్నికష్టములు భరించియైనను, నేడా వృత్తిని విడువజాలని స్థితిలో యున్నాడనియు తెల్పిరి. య 1 కి రు 13 లనుండి రు 70 ల వరకును శిస్తు జమీందారీలలో వసూలుచేయబడుచున్నదనియు, జమీందారులు ఆదాయము అనేకరెట్లు హెచ్చినను, వారు ప్రభుత్వమునకు చెల్లించు పేష్కసు యే మాత్రము అధికము కాలేదనిరి. జమీందారుల వరుమానము తొమ్మిదివంతులు వృద్ధియైనను, పేష్కసులో చిల్లిగవ్వ కూడ మార్పుచెందకుండుట శోచనీయమైన విషయమనిరి.

కష్టపడి పండించే రైతులు కడుపునిండా అన్నములేక అల్లాడుచుండగా వారికష్ట ఫలితము గయ అనాయాసంగా, జమీందారులకు చెందకూడదనిది. ఎవరికష్ట లాభాన్ని వారే అనుభవించాలని తెల్పిరి. ప్రభుత్వమువారును రైతుకును మధ్య భూస్వాములు వుండకూడదనియు, కొన్ని ప్రదేశములలో రైతు ప్రభుత్వము మధ్య 18 మంది భూస్వాములున్నారనియు, వీరందరు తొలగినగాని రైతుస్థితి బాగుపడుటకు అవకాశములేదనియు తెల్పిరి. ఈ జమీందారులు బ్రిటిషువారు ఇండియాలో మొట్టమొదట రాజ్యము సంపాదించుటకును, అధికారం వహించడానికి తోడ్పడియుండిరనియు నేడు వీరు ప్రభుత్వంవారికి అప్పులయివున్నారనియు అందువలననే నూతనచట్టమందు యీ జమీందారులకు అనుకూలములగు సౌకర్యములను కల్పించిట్లు చేసియున్నారనియు తెల్పిరి. రెండవ శాసనసభ నిర్మించడమునలన జమీందారుల అధికారము, బలుకుబడి నిలబెట్టబడునని తలంచబడెను. వెంకటగిరి కుమారరాజాగారు ప్రాంచైజు కమిటియెదుట యిచ్చిన సాక్ష్యము యీ అభిప్రాయమును పృష్ఠపరచగలదు. ఓటింగు అధికారము హెచ్చుమందికి యిచ్చుటచేత శాసనసభలో సామాన్యులందరును సభ్యులుగ వచ్చుటచే జమీందారులకు ప్రతికూలమగు శాసనములు గావింపబడగలవనియు, అందువలన ధనాఢ్యులు, జమీందారులు మాత్రమే సభ్యులుగ రాగల రెండవ శాసనసభ నిర్మించుట అత్యవసరమనియు కుమారరాజాగారు చెప్పియుండిరి. అదేప్రకారం రెండవ శాసనసభ నిర్మించుటవలన ప్రభుత్వంవారుకూడ యీ జమీందారుల ధనాఢ్యుల కోరికలను అంగీకరించిరని చెప్పవలసియున్నది. బొబ్బిలిరాజాగారు ఎన్నికలకుముందు ఇంగ్లండువెళ్లి యుండినపుడు ఇండియామంత్రిగారు బొబ్బిలిరాజాగారి వీపుతట్టి ఎన్నికలలో తీవ్రమగు ప్రచారమును జమీందారులు గావించవలెనని చెప్పియుండిరనియు, రాజాగారు ఇండియాకు మరలరాగానే గవర్నరుగారుకూడ అదేపల్లవి పాడియుండిరనియు, సంయుక్తప్రగణాల గవర్నరుగారుకూడ జమీందార్లందరు ఏకమై ప్రతిఘటించవలెనను భోరణిలోనే మాటలాడియుండెనియు, యిందువలన జమీందార్లకు ప్రభుత్వంవారు అప్పులవలెనున్నటుల ప్రవర్తించుచున్నారనియు తెల్పిరి. ప్రభుత్వంవారు ఎంత అభయహస్తమిచ్చినను గతి ఎన్నికలలో జమీందారులు పడిపోయిరి. జమీందారులు ప్రజాప్రతినిధులు కాజాలరని ప్రజాభిప్రాయము వెల్లడిచేయబడెను.

ప్రజాభిప్రాయము జమీందారులకు వ్యతిరేకముగ ఘనీభవించుకొలదిని, చట్టమునందు జమీందారులకు అనుకూలముగ పేర్కొనబడనుండుటచేత జమీందారీమద్దతి లోలగుచుట్లు? పల్మనెంటు సెటిల్మెంటు రద్దుచేయవలెననిగాని, లేక జమీందారులకు ప్రతికూలమగు బిల్లు యేదైనను శాసనసభలో ప్రవేశపెట్టి వ్యాసు చేయించవలయుననుచో గవర్నరు, గవర్నరుజనరలు అంగీకారములేనిదే చట్టము గావించుటకు వీలులేదు. శాస యీ జమీందారీపద్ధతి తొలగిపోవాలంటే ప్రభుత్వవిధానము మారవలెను. అందుకై జమీ్రైతులందరు, జమీ్రైతు సంఘాలన్నియు, కాంగ్రెసులో చేరి పోరాటము సలుపవలయునని అధ్యక్షులవారు తెల్పిరి.

పట్టణాలు గ్రామాలతో సహా ప్రతి వస్తువునకు విదేశములమీద ఆధారపడియున్నవనియు, గ్రామాల్లో వుండే వృత్తులు నశించిపోయి గ్రామకట్టుబడి అంతయు నిర్మూలమై పోయినదనియు, ప్రతివాడును, తమతమ వృత్తి, పడిపోయినదనియు, జీవనోపాధి తగ్గిపోయినదనియు విలపించుచున్నాడేగాని, ఎవరి వాని వృత్తి, జీవనము గురించి ఆలోచించుటలేదనియు, అటుల జేసిననే తప్ప గ్రామములు బాగుపడుటకు, అందరికి జీవనోపాధి కల్గి, కడుపునిండ గంజితాగుటకు అవకాశం కల్గుటకు వీలులేదనియు చెప్పిరి. రైతు తనపంటకు ధరలు పడిపోయినను చున్నాడేగాని, గ్రామంలోని యితర వృత్తులవారగు కమ్మరి, కుమ్మరి వగైరాలవారు తయారు చేసిన వస్తువులను కొని వారికి తోడ్పడుటలేదనియు సాలెవాడు తానునేసిన గుడ్డలు కొనడములేదనే చింతించుచున్నాడు గాని తాను యితరులు చేసిన వస్తువులను అభిమానించుట లేదనియు, యిదే విధంగా ప్రతివృత్తి నవలంబించువాడు ప్రవర్తించుచున్నాడనియు, ప్రతి స్వల్ప వస్తువునకును విదేశములమీద గ్రామాలు ఆధారపడి వుండుట శోచనీయమనియు, యీపరిస్థితులు మార్పుచెందువరకు రైతులు, గ్రామములు దేశము బాగుపడుటకు వీలులేదనియు తెల్పిరి. ప్రతిరైతును, యీవిషయమును గమనించి గ్రామములలో తయారగు వస్తువులను కొని వృత్తులను ప్రోత్సహించుట తమ విధ్యుక్త ధర్మమనియు, దోపిడీదాస్యవిమోచనకు అత్యవసరమనియు గుర్తించవలసియున్నది.

పంటలధరలు తగ్గినను యితరవస్తువుల వెలలు తగ్గకుండుటవలనను, డాక్టర్లు, లాయర్లు, ఫీజు, సూక్లుఫీతాలు, రైలుచార్జీలు, బస్సుచార్జీలు, కూలీలు తగ్గనందువల్లను, నేడు జమీ్రైతుకు రెండువైపుల భరింపరాని బరువు నెత్తి నబడినదని అధ్యక్షులు చెప్పుటయందు సత్యమున్నది. దీనికితోడు జమీందారులు చలపాదితనంతో రైతులు ఎవిల అష్టకష్టముల పాలగుచున్నది వర్ణించిరి. ఏదైనా ఎన్నిక వచ్చినదంటే జమీందారు తనకు ఓటిచ్చినయెడల గ్రామస్థుల పనుపులు మేతకుబోవుటకు ఒక బాట విడిచిపెట్టెదనని రైతులతో బేరాలాడతాడనియు, ఓటివ్వకపోయినచో పనుపులను హద్దుమీరి పడచినందులకై బందెలదొడ్డిలో పెట్టిస్తానంటాడనియు వందలకొలది పనుపులు మనుషాడు బందెలదొడ్డిలో నుండగలవనియు, యీ విషయములోనే నెల్లూరు జిల్లాలోని జమీందార్లంకను తాసీలుదారీ అధికారం చలాయించుచున్నారనియు, రైతులకు ఆత్మగౌరవం అణుమాత్రంకూడ లేనట్లుగా వీరు నిరసనభావం కల్గివున్నారనియు తెల్పిరి.

రైతులయందు వర్గచైతన్యం కలిగితే నేగాని పరిమార్పురానేరదు. జమీందారుల విజృంభణ అణగజాలదు. ఇందుకై రైతులు సంఘములు స్థాపించుకోని ఐకమత్యం అలవటించుకోని ధైర్యస్థయిర్యములతో పోరాటం సలుపవాలి. ప్రారంభంలో అపజయం కలిగితే నిరుత్సాహపడగూడదు. అపజయములే విజయమునకు సోపానములని గుర్తించవలెను. రైతు తనయొక్క మోటుకీలకం తనచేతులోనే వుందని ధృఢనమ్మకంతో, విశ్వాసంతో, ఓపికతో, పట్టుదలతో కృషిసల్పినచో కార్యసిద్ధి నొందకపోడు. జమీందారీపద్ధతినుండి విడుబడజాలుట గొప్పసమస్యకాదు. రవి అస్తమించని బ్రిటిషుసామ్రాజ్య చక్రవర్తి రాజ్యపరిత్యాగమే క్షణంలో జరిగివుండగా ఇక జమీందారులు అస్తమించుట ఒకగొప్ప విషయముకాదు. కాలచక్రం మార్పు జరుగక తప్పదు.

నెల్లూరుజిల్లా ఎడ్యుకేషన్ కౌన్సిలు పరిపాలన

నెల్లూరుజిల్లా ఎడ్యుకేషన్ కౌన్సిలు పరిపాలన నానాటికి క్రుంగిపోవుచున్నది. మార్చినెలాఖరులోగా లెఖలు పూర్తియై ఏప్రైలు మొదటివారములో బట్వాడా కాబడి, జూన్ నెలాఖరులోగా ఖజానాలలో మార్చుకొనబడవలసిన గ్రాంటు చెక్కులకు జూన్ నెల మొదటి వారము పూర్తికావచ్చినను యింతవరకు దరిదాపు లేకుండుటవలన కౌన్సిలు పరిపాలన ఎంత చక్కగ సౌష్ఠవముగ జరుగుచున్నదో స్పష్టమగుచున్నది. కౌన్సిలు అధ్యక్షులు రా॥ సా॥ అబ్బాయినాయుడుగారు క్రొత్తకాదు. అనేక సంవత్సరాలనుండి అధ్యక్షులుగ వుంటున్నారు. ఈసంవత్సరం ప్రభుత్వం

వారిచే ఆదిఆంధ్రుల ప్రతినిధిగ నామినేటు చేయబడి అధ్యక్షుడాయెను. వీరు కొన్నిలు పనిలో అనుభవము కల్గియుండియు యింతవరకును చెక్కులు తయారుకాకుండుటకు కారణమేమి? ఇతర మండలములలో, యీజిల్లాకన్నను అత్యధిక పాఠశాలలు హెచ్చుమొత్తము పంపకముగల జిల్లాలలో చాలాకాలము క్రిందటనే చెక్కులు యివ్వబడి యుండగా యీ జిల్లాలోమాత్రము యింత అలస్యమునకు కారణమేమి? యీ చెక్కులు యిచ్చుట కొన్నిలువారి బాధ్యతయని అధ్యక్షులు, కొన్నిలువారు భావించిరా? లేకపోయిన ఎందుకీజాగు? ఈ అబ్బందర విషయము పత్రికాముఖమున అనేకమారులు విమర్శింపబడినను పరిస్థితులు సరిదిద్దుకొనబడి, చెక్కులను సత్వరముగ యిచ్చుటకు అవసరమైన ఏర్పాటులు గావించబడినటుల కాన్పించుటలేదు. కొన్నిలు సభ్యులైన జిల్లాకలెక్టరుగారును, జిల్లా విద్యాశాఖాధికారిగారును వెంటనే తగుశ్రద్ధ వైకొని కొన్నిలుపని త్వరలో నిర్వహింపబడి శీఘ్రకాలంలో చెక్కులు యివ్వబడుటకు ఎలిమెంటరి ఎజ్యుకేషన్ ఆక్టు 22 సెక్షనుక్రింద ప్రత్యేకోద్యోగి నియమింపబడునటుల చేయుట ప్రస్తుత పరిస్థితులలో అత్యవసరమని తోచుచున్నది. మారుమూలలనుండు మేనేజరులు అనవసరముగ జిల్లా ఎజ్యుకేషన్ కొన్నిలు ఆఫీసు దర్శనము చేసుకొనకుండుటకై ఫలానా తేది నుండి చెక్కులు పంపబడునని కొన్నిలువారు పత్రికలలో ప్రకటించుట అవసరమనికూడా మా యుద్దేశము. చెక్కులు పంపులలో ఒక పద్ధతి అవలంబించి దూరప్రదేశముల వారికి ముందుగ పంపునటుల ఏర్పాటు చేయవలయును. ఇంతకును కొన్నిలు కల్పన మంతయు తొలగుటకును పరిపాలన పాటునపడుటకును జిల్లాకలెక్టరుగారును, జిల్లా విద్యాశాఖాధికారియు, ప్రత్యేక శ్రద్ధవహించుట అత్యవసరము.

రెడ్డి నాయుడుగారి సింహావలోకము

మద్రాసు ప్రభుత్వ ప్రధాన మంత్రి పుంగవుడు 31 తేదిన పూళ్లలో గావించిన ఉపన్యాసం చూచినయెడల వీరికన్న ఇండియామంత్రి జట్లండు ప్రభువు గారే మేలనిపించుచున్నది. ముఖ్యమంత్రిపదవి తాను కావాలని కోరలేదనియు, తన్ను పిలిచి బలవంతాలిస్తే ఒప్పుకున్నాడని అన్నాడు. ఈ ఉద్యోగం చేసినసంపాదించాలనే ఆశతో మంత్రిపదవి అంగీకరించలేదనీ, తనకు నేను ఉండేటప్పటికి లాయరుగా పుండి అర్జించి చేర్చిపెట్టినదేగాని, ఉద్యోగాలుచేసి మూటకట్టినదని కాదని ఆస్తిపాస్తులమీద మోహం వదలిన సన్యాసివలె పలికాడు. అబ్బా, ఎంతటి త్యాగం! "నాపార్టీ-నేను" అనిచెప్పుచున్నాడు. ఈయనపార్టీ పదిని ఎనరెనరు సభ్యులు? తాను మంత్రిపదవి స్వీకరించి పది సమర్థించుకొనుటతోనే తృప్తిపడక గవర్నరుల చర్యనుగూడ సమర్థింపపూనుకొన్నాడు. ఎన్నికలలో ప్రజలచే ఎన్నుకొనబడిన వానికి బాధ్యత, ప్రజాభిప్రాయము అంటేయేమో తెలుసునుగాని, ప్రభుత్వముచే నియమితుడైన రెడ్డి నాయుడుగారికి ఏలా తెలుస్తుంది ప్రజల తృష్ణ, అవసరాలు. మనదేశంలో ఇంకా ఇటువంటి నాయుండబట్టకదూ మన దౌర్భాగ్యస్థితి యీలాపుండడం?

వ్యాఖ్యలు

కాంగ్రెసువారికి బాబు రాజేంద్ర ప్రసాదు హితవు.

గత శాసనసభా ఎన్నికలలో కాంగ్రెసువారలు తామువేసిన వేషంతెను క్రోడీకరించి వ్రాసుకొమ్మని తమ్ము అభ్యర్థులుగ నిర్ణయింపమని కోరుతు బాబులను పంపుకొనగనియు, ఇటుల చేయుట అవమానకరము, గర్హనీయమనియు బాబు రాజేంద్రప్రసాదుగారు ప్రకటించుచున్నారు. కాంగ్రెసువేష చేయువారు బదులు వీలాటిది తోరకుండనే పనిచేయవలెననియు, ఇంకను అస్తిమీద వ్యామోహము కాంగ్రెసువారులకు వీడలేదనియు, గత శాసనతిరస్కార ఉద్యమంలో జులాగా లు విధింపమొదలిడగా కాంగ్రెసువారు గట్టిగ నిలువ జాలకపోయిరనియు తెలిపిరి. కాంగ్రెసు నిర్మలమైనదిగను, పరిపక్వము చెందినదిగను వుండవలెననియు, నేడు మంత్రిగ నియమింపబడిన అతను రేపు రాజీనామాయిచ్చి వీధులుచిమ్మి వానిపని చేయమని నియమించిన వెనుదీయకుండ వుండవలెననియు, అప్పుడుగాని స్వాతంత్ర్య సమరంలో జయప్రదంగా పోరాటం సలుపజాలమనియు, తెలుపుచున్నాడు. యింత పరిపక్వమయిన భావాలను ఆదర్శాలను అందరు కలిగివుండుట చాలకష్టము. కాని ప్రతివారును పాధ్యమైనంత వరకును యీత్రోవను తొక్కి కృషిచేసినచోగాని కాంగ్రెసు ఆశయము పరిపూర్ణము కాజేరదు. కాంగ్రెసువాదులలో అనవసర అత్యల్ప భేదాభిప్రాయాలు తొలగజాలవు.

* * *

చిన్నదేశీయ పరిశ్రమల రక్షణము.

జపాను పోటీవలన నష్టపడు చిన్న పరిశ్రమలను రక్షించుటయిమై ఒక ప్రత్యేకోద్యోగిని ప్రభుత్వమువారు నియమించబోవు చున్నారనియు, చిన్నపరిశ్రమల వారిందరును యీ విషయమూరమై అభిప్రాయములను, ఇండియా ప్రభుత్వము వారికి తెలుపవలయుననియు ప్రభుత్వప్రకటన కలదు. ఎంతెమంది ప్రత్యేకోద్యోగులు నియమింపబడిన ఎన్నికామనులు యేర్పాటుచేయబడినను, భారతీయుల చేతులలోనికి అధికారము వచ్చినే తప్ప భారతదేశమునకు, భారతీయ వ్యాపారమునకు అనుకూలముగ రక్షణాలు నిర్ణయింపబడజాలవు.

* * *

స్పెయిను యుద్ధం

స్పెయిను యుద్ధం యేమేరకుపోయి ప్రపంచసంగ్రామముగ పైనం మాయి పరిస్థితులు పరిణమించుకున్నవి. ఏజేశమునందును శాంతిలేదు. వివిధదేశములమధ్య శాంతిని యేర్పరుపలేనని నిర్మింపబడిన జాతిసమితి నిరుపయోగమైనది. జర్మన్ ఓడపై స్పెయిన్ ప్రభుత్వ విమానములు బాంబులవం వేసెనని ప్రతీకారముగ జర్మనీయుద్ధనౌకలు అల్మీరియా నగరముపై ఫిరంగులను ప్రేల్చెను. తాటస్థ్యసంఘమునందున్న తనప్రతినిధిని పిలిపించెను. జర్మనీప్రభుత్వమువారి యీచర్యను మసోలినీ సమర్థించెను. జర్మనీప్రభుత్వమువారి నమసరించుచు ఇటలీ ప్రభుత్వమువారుకూడ తమప్రతినిధులు తటస్థసంఘమందు పాల్గొనరని తీర్మానించెను. జర్మని యుద్ధనౌకలు అల్మీరియాపై ఫిరంగులను ప్రేల్చుటనుగురించి స్పెయిన్ ప్రభుత్వము నానాజాతిసమితికి ఫిర్యాదుచేసెను. కాని ఆటీనీ నియాను మసోలినీ కబళించుచున్నపుడు ఎంతమాత్రము సమితి చేయగలిగినదో యీవిషయమున కూడ అంతకన్న ఎక్కువఫలితము కలుగజాలదు. ఈ విషయమునుగురించి ఇంగ్లండు ఈ మన్న సభలో ఈడెనుగాను మాట్లాడుచు సైవిధముగ ఇటలీ జర్మని ప్రభుత్వములు తీర్మానించుకొనినందులకు బ్రిటిషు ప్రభుత్వంవారు చింతించుచున్నారనియు, పరిస్థితులు మరింత విషమముగ పరిణమించకుండునట్లు బ్రిటిషు ప్రభుత్వంవారు గట్టిప్రయత్నములను చేసెదరనియు చెప్పిరి. కొలది రోజులక్రితమే ఇటలీసైన్యము స్పెయిన్ దేశమును ఆక్రమించుకొనువిధమున స్పెయిన్‌లో వున్నదని స్పెయిన్ ప్రభుత్వమువారు ప్రకటించుమా యీ విషయమును బుజువుచేయుటకు తగినంత సాక్ష్యమున్నదనియుండిరి. ప్రభుత్వముపై తిరుగుబాటుదారులకు జర్మనీ, ఇటలీ సహాయము లేకుండినచో తిరుగుబాటు ఎప్పుడో ఆణగిపోయియుండెడిది.

ఇటలీ స్పెయిన్‌లో గట్టిగ కాలూనుటకు ప్రయత్నము చేయుచున్నది. మెడిటరేనియన్ సముద్రంలోకూడ తనస్థానమును బలపరచుకొనుచున్నది. బ్రిటిషువారు తమవీడలపై బాంబులు వేయబడినను సర్దుకొనిపోయిరి. ఇంకను తీట్టస్థసంఘముద్వారా శాంతిని నెలకొల్పవలయునని పలుకుచున్నారు. ఇదిసాధ్యమో? శీఘ్ర తమ రిఆర్మమెంటుపూర్తి అగువరకును ఇదే పద్ధతి అవలంబించెదరు కాబోలు. ప్రస్తుత యూరోపు పరిస్థితులను గమనించినచో యేమీఋణమంచైనను ఘోరసంగ్రామము బయలుదేరు వాతావరణముకలదు.

కొత్తపట్నం వసూలు.

కొత్తపట్నం లాఠీచార్జీకేసులోని నిందితుల సహాయార్థం ఫండువసూలుకు వెన్నెలకంటిరాఘవయ్య ప్రభృతులతో కమిటి వేయబడి వసూలు చేస్తున్నాము. యిప్పటికి రు 70 వాగ్దానములైనవి. అభినుమొత్తములెల్లను చందాలు యీక్రింది అడ్రసుకు పంపప్రార్థన.

ముత్తరాజు గోపాలరావు
డిఫెన్సుకమిటి కార్యదర్శి
c/o వెన్నెలకంటి రాఘవయ్య
నెల్లూరు.

అరవభూమి రామచంద్రారెడ్డిగారు.



నే 30-5-37 ది మూలూరుపేటలో జరిగిన 4-వ నెల్లూరు జిల్లా జమీ్రైతు మహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షులు.

రాజీనామా చాలును.

తితలు గ్రామమున క్రైమ్‌అప్ యిండియా పత్రికావిలేఖరి మహాత్ముని సందర్శించినపుడు మహాత్ముడు అతనికి క్రింది విధముగ తెల్పెను.



"గవర్నరుకును మంత్రులకును ముఖ్య విషయములలోనభిప్రాయభేదము కలిగినప్పుడు గవర్నరు మంత్రులను తొలగింపవలెనేగాని డిస్మిస్సుగాని, మంత్రులు రాజీనామా ఇవ్వకూడదు అని కాంగ్రెసువారు కోరుచున్నారు. కాంగ్రెసువారు పదవులను స్వీకరించుట కిపుడిదియే ప్రబల నిరోధముగ నున్నది. మంత్రులను డిస్మిస్సుచేయుటకు గవర్నరు అంగీకరింపక పోయినచో "మీరు రాజీనామా యివ్వవలెనని మంత్రులను ఆజ్ఞాపించెదము" అని మైనను గవర్నరులు వాగ్దానము చేసినచో నేను సమ్మతించెదను. ఇది నా స్వంత అభిప్రాయము.

నేను ప్రాణముల నర్పించెదను.

కాంగ్రెసువారికిని దొరతనమునకును సమాధానము కలుగక పోయినచో కొత్తచట్టమును ప్రజలుజరుపుటకు కూడ వీలులేకుండపోవును. అట్లుజరుగుట నాకిష్టములేకు గాని గత్యంతరము లేనిచో నేనంతులకుకూడ సిద్ధముగానే యున్నాను.

అంతులమోచినచో ఇండియా బ్రిటిషు దేశముల ప్రజలకిపుడున్న విరోధభావములు మరింత అధికమగును.

అట్టి భయంకరమునస్థితి కలుగకుండ చేయుటకు నేను ప్రాణములు వర్పించెదనుగాని కొంతకాలమనంతరమే నా ప్రయత్నములు కూడ నిరుపయోగములేయనును.

జమీన్ రైతుకు పెండ్లికట్నాలు

కాటేపర్తి వివాహం రు. 50 లు

కోవూరు తాలూకా కలిగిరి వాస్తవ్యులు శ్రీ పెనుబల్లి బలరామరెడ్డి కుమారుడు వీరారెడ్డిగారికి కాటేపర్తి వాస్తవ్యులు యర్రా శంకరరెడ్డిగారి కుమార్తె చి॥ సౌ॥ వెంకమ్మగారినిచ్చి 8 తేది కాటేపర్తిలో వివాహము జరిగినది.

ఈ వివాహసందర్భమున వరుని తండ్రి పెనుబల్లి బలరామిరెడ్డిగారు జమీన్ రైతు పత్రికకు చదివించిన కట్నం రు. 25 లు, వధువుతండ్రి శంకరరెడ్డిగారి పినతల్లి వెలవాడ రామమ్మగారు చదివించినది రు 25 లు కల్సి. రు. 50 లు—

విడూరు వివాహం రు. 10.

అల్లూరు తాలూకా రేవూరు వాస్తవ్యులు పాలపాటి పాపిరెడ్డిగారి తమ్ముడు నారాయణరెడ్డిగారికి విడూరు వాస్తవ్యులు గొట్టిగుండాల వెంకట్రామారెడ్డిగారి కుమార్తె చి॥ సౌ॥ పెంచలు లక్ష్మమ్మగారినిచ్చి 30 తేది విడూరులో పాణిగ్రహణం జరిగింది. ఈ వివాహ సందర్భమున జమీన్ రైతుకు కన్యావరుల పక్షమున చదివించిన వివాహకట్నం రు. 10 లు.

పై విధముగా వివాహకట్నములు పంపించి పత్రికకు మిక్కిలి సాయపడ్డవారలకు మిక్కిలి కృతజ్ఞులము. ఇట్లే ఎల్లరును వివాహములలో యీ పద్ధతిని ప్రవేశపెట్టి సాయపడెదరని మిక్కిలి ప్రార్థితులము!

జమీన్ రైతు పత్రికాధికారి.

బుచ్చి వార్తలు.

తగినశాస్తి.

ఎలెక్షనులో పనిచేయనందుకు సూరి, నాకాటి, చెన్నారెడ్డి, ప్రభృతులకు తగినశాస్తి జరుగుతుందని అశరీరవాణిఅంటున్నదట. వారి పశువులు, బండ్లు, కూడ బహిరంగవీధుల్లో నడవకూడదని శాసనంకూడా ఉందట—

మునసబు

రైతులు ఏదైనా సంజాయిషీ అడిగితే పచ్చి వెర్రి వడగమంటాడట. రెడ్డీ! అదివాలు మాత్రం రాకుండాపోతవా?

క్రిమినల్ కేసు వరీక్షలో ఓడిపోయినవారికి గ్రామమునసబు ఉద్యోగం యిచ్చే ఆచారం బుచ్చిలో ఉంది. ఎక్కడనైనా, ఎవ్వరినైనా, అవసరమైతే యీలాటిపోస్టు ఏర్పాటుచేసి కార్యం సాధించుకోండి.

—ఒక విలేఖరి.

కాంగ్రెసు విజయం.

బి. వి. గిరిగారు రాజీనామా యిచ్చుటచే ఢిల్లీ అసెంబ్లీ సభలో ఏర్పడిన ఖాళీకి కాంగ్రెసు అభ్యర్థి గుప్తగారు పోటీలేకనే ఎన్నుకొనబడిరి.

ఆంధ్రరాష్ట్ర రైతుమహాసభ

12 తేది — నిమ్మకొల్లులో

అధ్యక్షులు:— కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి (ఆం॥ రా॥ రైతుసంఘ ప్రధానకార్యదర్శి.)

ప్రారంభకులు:— న్యాపతి నారాయణమూర్తిగారు (వాహినీ సంపాదకులు)

పతాకోత్సవము:—సర్దారు వేదరత్నం పిళ్లెగారు యం.ఎల్.ఎ. (తంజావూరుజిల్లా రైతుసంఘాధ్యక్షులు.)

ఆంధ్ర రైతాంగవిద్యాలయంలో 12 తేదీ ఉదయంమండి సాయంత్రం వరకు సభజరుగును. జిల్లా సంఘాలచే ఎన్నుకోబడిన డెలిగేట్లు సభలో పాల్గొందురు. డెలిగేట్లరుసుము రూపాయి. భోజనాలతో ప్రేక్షకులకు 8 అణాలు. సాధారణ ప్రేక్షకులకు రెండణాలు. హరిజనులకు ప్రవేశము ఉచితం.

నూతన రైతాంగ కనీసపుకోర్కెల ప్రణాళిక రైతు ప్రమాణపత్రము, కూలీలయెడ రైతుల వైఖరి, నిబంధనావళి మార్పులు వగైరా చర్చింపబడును.

వాసిరెడ్డి బుచ్చినాయుడు,
ఆ. సం. అధ్యక్షులు.

బారువ పంచాయతీబోర్డు అక్రమపరిపాలన

బోర్డుకు రావలసినపన్నులను 3 సం॥ లలోకూడ వసూలుచేయక కాలదోషం పట్టించి వాటిని కప్పిపుచ్చుకొనుటకు బోర్డుడబ్బునే ఏదోకపేరన ఖర్చువ్రాసి కాలదోషంపట్టిన పద్దులకు జమకట్టుచున్నారని తెలియుచున్నది. ప్రెసిడెంటుగారు బోర్డుశాంక్షన్ లేనిదే అనవసర ఖర్చులు పెట్టుచున్నారు. 3, 4 సం॥ రాలనుండి ప్రజోపయోగకరమైన పనులు చేయడంలేదు. అపరిశుభ్రత తాండవమాడుచున్నది. దుర్గంధము దోమలబాధ భరింపరానిది. బోర్డులోపములను సవరించుకొనుటకు బదులు, విమర్శించినవారిపై పత్రికలకు వ్రాసినవారిపై చర్య తీసుకొనెదమని బోర్డు ప్రెసిడెంటుగారు బెదిరింపు లేఖలువ్రాయుట సమంజసముకాదు. ఇంతటనైనను బోర్డువారు ప్రజలక్షేమకరమైన పనులను, స్వార్థరహితంగా చేయబూనుకొనెదరుగాక. లేనిచో వచ్చే ఎన్నికలలో ప్రజలే వీరికి గుణపాఠము నేర్పగలరు.

బారువ విలేఖరి.

నెల్లూరు మునిసిపల్ సమావేశము.

31 తేది జరుపవలసిన మీటింగు కోరంలేకుండా పోవడం తాపరిచ్చింది. యీ వొప్పన్నలు మీటింగులకు 30-4-37 10-5-38 తేదులలో కోరంలేదు. 17-5-37 తేది మాత్రం జరిగింది. అంటే నాలుగు మీటింగులకు ఒక్కటన్నమాట.

—ఒక విలేఖరి.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

E. P. 35/37
O. S. 113/35

బట్టేపాటి వెంకటకృష్ణారెడ్డి:— వాది

ఎదిరిలు

ఆమంచర్ల వెంకటలక్ష్మమ్మ వగైరాలు ప్రతివాదులు

యీ నెంబర్ను ప్రతివాదులకు సేల్ నోటీసులు యిప్పించుటకు మూలకముగా జారీచేయించవలెనని కోరి దాఖలు అయివుండు పిటీషను మీద ప్రతివాదులు నోటీసుల్కగాను తే 17—6—1937 ది॥కి వాయిదా వేసియున్నారు. కాన యేమయిన్ను ఆక్షేపణలున్న ఆరోజుపగలు 10 గంటలక్కు కోర్టుకు హాజరుఅయి తెల్పుకోవలసినది. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

ఆర్. దశరథరామిరెడ్డి,
అడ్వొకేట్, నెల్లూరు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. S. No 700 of 1933

యెల్లోటి కామాక్షమ్మ:— వాది

ఎదిరిలు

కంబేపల్లి హనుమంతయ్య:— ప్రతివాది

యీ నెంబర్ను వాది మీమీద పొందియుండు డిక్రీనిబట్టి మీ తాలూకు స్థిరాస్తి సొత్తుమీద అమలుజర్పుచున్నాడు. సేలు నోటీసు నిమిత్తము తే 5—6—37 ది॥ వాయిదా వేయబడియున్నది. అందుపై మీకుగల ఆక్షేపణలను సదరు తేదిన పగలు 10 గంటలక్కు కోర్టుకు హాజరై తెల్పుకోవలసినది. లేనియెడల మిమ్ములనుయక్స్ పార్టిచేసి మీ పరోక్షమందు యీ వర్తు అమల్లు జర్పుబడునని ఇందువల్ల మీకు తెల్పడమైనది.

పి. రామచంద్రరావు,
వాదివకీలు.

త్వరపడుడు!! రొఖ్ఖ బహుమతి 650 గెలువుడు ఆలసింపకుడు!!

మొదటి బహుమతి రూ. 300 (సరియైన జవాబు)
రెండవ బహుమతి రూ. 200 (ఒక తప్పుగల జవాబు)
మూడవ బహుమతి రూ. 100 (రెండు తప్పులుగల జవాబు)

అందరికన్న ఎక్కువ కూపన్లు పంపువారికి ప్రత్యేక బహుమతి రూ. 25. సరియైన కూపను మొదట పంపువారికి రూ. 25.

పోటి నెం. 3 ప్రవేశరుసుము. అ. 8. కడపటి తేది 4—6—37

నెం.	పదములు.	అర్థములు.	జవాబులు.
1	బో-సము	భాండాగారము	బొక్కసము
2	ధను—	విల్లు	
3	ప-లు	దినము	
4	మం-సము	చావడి	
5	మీ-డ	కాగినపాలమీది తెట్టె	
6	తేజ—	అందము	
7	క్షమా-ణము	క్షమించుట	
8	త-ట	ఒక చర్మవాద్యము	
9	పండు—	విశేషదినము	

నిబంధనలు: పై నెం. 1టిని పూర్తిచేసినవిధముగా సరియైన జవాబులతో తక్కిన ఖాళీస్థలములను పూర్తిచేసి ప్రవేశరుసుము కూపను ఒకటింటికి 8 అణాలవంతు ఒకరు ఎన్ని కూపన్లనైన పంపవచ్చును.

2. కనిపెట్టబడిన పదములు 9 వ్రాసిపంపువారి పూర్తివిలాసము ప్రతికూపను క్రిందను విశదముగా విడి అక్షరములతో వ్రాసి పంపవలెను.

3. సీలు చేయబడిన జవాబులతో సరిగా కూపను పంపియుండువారికి మొదటి బహుమతి. ఒకతప్పుకు 2-వ బహుమతి. రెండుతప్పులకు 3-వ బహుమతి.

4. పోటీపందెపు విషయమై మేనేజరు మాటయే కడపటిదియు, చట్టపూర్వకమైనదియు యగును. వసూలు ననుసరించి బహుమతులు. ఫలితములు కోరువారు 1 అణా తపాలాబిళ్ల పంపవలెను. కూపనులు, మనియార్డరులు, క్రిందివిలాసమునకు పంపవలెను.

మేనేజరు, ఆంధ్రభాషాభివృద్ధి నిలయం,
168, గోవిందప్పనాయుని వీధి, మదరాసు.

బహులాభము ! అతిసులభము !!

Competition, No. 2.

రు 10,000 లు విూరేల గెలువరాదు?

1 వ బహుమతి రు 6000 లు రెండుచతురములు రైటుగా పంపినవారికి యివ్వబడును. 2-వ బహుమతి రు 3000 లు ఒకచతురము రైటుగా వున్నవారికిన్ని, రు 600 లు యొక్కువ చతురములు 15-6-37 తేదిలోగా పంపిన వారికిన్ని. రు 400 లు ముగింపుదినములోగా యొక్కువ జాబులు పంపినవారికి యివ్వబడును. దీనియొక్క సీలు జవాబు యింపీరియల్ బ్యాంకు ఆఫ్ యిండియా వారివద్ద వుంచడమైనది. మాసీలు జవాబుతో సరిగావున్నవారికి రు 500 లు కంటె తక్కువ ప్రయిజు వుండనేరదు.

	66	
	22	
	1	

ప్రవేశ రుసుము రు 0-8-0 మాత్రమే
ముగింపుదినము 30—6—37.

	99	
	33	
	2	

యీ చతురములలో 1 టి మొదలు 50 వరకు గల సంఖ్యలు వాడి అడ్డముగాగాని, నిలువుగాగాని, యెదురుగాగాని కూడినచో 1 టి నెంబరు చతురములో 66 న్ను 2 నెంబరు చతురములో 99 న్ను రావలెను. ప్రతిచతురములోను ఒకసారి వాడినసంఖ్య తిరిగి వాడరాదు. యీ రెండు చతురముల ప్రతిసెట్టుకు రు 0-8-0 చొ॥ మనియార్డరుద్వారా పంపి అట్లు పంపిన మనియార్డరు రశీదు చతురములతో పంపవలెను. ఒక్కొక్కరు యీ చతురములు 20 సెట్లు వేసి రు 1 - లకు పంపవచ్చును. ప్రవేశరుసుములను బట్టి బహుమానము మార్చబడును. ఫలితములు పత్రికలయందు తెలియపర్చబడును. ప్రయిజులిస్టు కావలసినవారు అణా స్టాంపు పంపవలెను. మేనేజరుగారి అభిప్రాయ మే సరియైనదిగా నుండునని తెలుసుకొనవలెను.

జవాబులు మనియార్డర్లు యీ క్రింది అడ్రసుకు పంపవలెను.

మేనేజరు, వెస్టు అండ్ కాంపిటీషను
ఫోర్టుగేటు. రాజమండ్రి, తూర్పుగోదావరి.

దక్షిణవిశాఖపట్నం జిల్లా రైతుమహాసభ

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు వైఖరి ఖండింపబడుట.

మే 28-5-47 వ తి బొల్లిపల్లి అగ్రహారం గ్రామములో దక్షిణవిశాఖపట్నము జిల్లా రైతు మహాసభ జయప్రదముగా జరిగెను.

ఉదయము రైతుధ్వజముతో ఊరేగింపు ప్రారంభమై బడెను. తరువాత కార్యక్రమప్రకారము విషయ నిర్ణయసభ జరిగెను.

రాత్రి సుమారు 8 గంటలకు శ్రీమతి మ. భ. వెంకటరమణమ్మగారి అధ్యక్షతక్రింద మహాసభ ప్రారంభింపబడెను. జాతీయగీతములు పాడినపిమ్మట కొందరిసభ్యులచే కొన్నితీర్మానము లుపపాదింపబడి సభ్యులందరిచే ఏకగ్రీవముగా ఆమోదింపబడెను. దక్షిణవిశాఖపట్నం జిల్లారైతుసంఘనిబంధనావళియు సభ్యులందరి ఆమోదముబడసెను.

శ్రీయుత కు. భ. కృష్ణమాచార్యులుగారు, రైతుఆర్థికజీవనము రానురాను ఎటుల మారుచున్నదియు, దీనికి రైతులకర్తవ్యమును తెలుపుచు, ఖద్దరు పరిశ్రమ, దానివలన దేశమునకు జేకూరులకు కలుగు లాభములు, ముఖ్యముగా గ్రామస్థులు భూదేవస్త్రీయులు వాడుటయందు తగుశ్రద్ధ వహించవలసినదనియు, మున్నగు అనేకవిషయములు రైతులకు కుబోధకముగ ఉపన్యసించిరి.

తరువాత శ్రీయుత వసిరెడ్డి వారాయణగారు రైతుఉద్యమముపట్ల రైతుశేవిధమున పట్టుదల కష్టములతో నుండవలసినదనియు, విజయనగరం నుండి తస్కరవచ్చెదమని వార్తావహొనర్చియు, మనచే అనేకప్రయత్నములు చేయించియు, మనల కాంగ్రెసు శాసనసభా సభ్యులకు యిట్టి పద్ధతి న్యాయముకాదనియు, యిదేమాదిరి వారివర్తనము ప్రజల ఆదర, అభిమాన గౌరవములకు దూరమగుననియు, రైతుఉద్యమము పట్లగాని లేక కాంగ్రెసుసంఘముల నిర్మాణకార్యక్రమమందు యిప్పటికి ఎట్టి ఫలితమును జూపక వెనుకంజవేయుట చాలశోచనీయముగా నున్నదనియు, కనుక యిప్పటికైనను తమలోపములను గుర్తించి వెంటనే తగుప్రచారము గావించి గత శాసనసభా ఎన్నికలలో పొందినశక్తిని తిరిగి పొందుదురని నమ్మకమున్నాననియు మున్నగు విషయములు స్పష్టపరచిరి.

శ్రీయుత, నర్సుపల్లి శీతన్నాయుడు, యస్. నరశింహ్వా మూర్తిగారలు రైతుసంఘములపట్ల ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు వైఖరిని రైతులకు విశదీకరించిరి. సభ్యవారందరును రాష్ట్రకాంగ్రెసు వైఖరిని తీవ్రముగా ఖండించిరి. తీర్మానము పలుపాటింపబడి ఆమోదింపబడిన పిమ్మట ఆంధ్రరాష్ట్రరైతు మహాసభకు ప్రతినిధుల ఎన్నికలు, దక్షిణవిశాఖపట్నంజిల్లా రైతుసంఘ కార్యనిర్వాహకుల ఎన్నికలు జరిగెను.

అధ్యక్షులకు వందనములతో సభముగిసెను.

—స్వ. విలేఖరి.

అల్వార్రు మహారాజా శేవము.

ఈ ఏరు మహారాజుగారు ప్యారిస్‌లో చని పోయిరి. వారికేరము ఒక స్పెషల్ ట్రేయిలు మోద ప్యారిసునుండి తీసుకొని రాబడుచున్నది. ఈసెల 10 తేదీకి బొంబాయిచేరును. స్పెషల్ రైలు బండిమోద అల్వార్రుకు తీసుకొనిపోబడును.

కొడాటి రంగాచార్యుల సంస్మరణ.

నివ్యానందము ఆతడే.

(ఆచార్య రంగనాయకులు.)

(రైతాంగవిద్యాలయం 25 వ వాదు శ్రీరంగాచార్యులుగారిని సంస్మరించిరి. ఇవాదు ఆచార్యగారిచ్చిన ఉపన్యాస పూర్ణాంశము.)

వారమునిపాలక్రిందనే మన రంగాచార్యుల వ్యాధిగ్రస్తులై కేవించకేమోయని కణుకుకుండి పత్రికద్వారా కబురువచ్చింది. ఇంతలోనే వారు మరణించెదరని నూహించజాలబోతిమి. కాంగ్రెసు ప్రచారం జరిగిన ప్రాంతములన్నిటిలో, రంగాచార్యుల పెరుగనివారెవ్వరు? యెన్ని వోట్లు వారి ప్రచారబలమును కాంగ్రెసు పొందలేదు?

ఎవ్వరీరంగాచార్యులందురా? వాయకుడు గాదు, విరుదాల పెద్దగాదు, ఏపంథాలకు పెద్దగాదు, అయిననేమి? వారొనరించిన సేవను ఎంతమంది శాశ్వతుడ పొగిడుతునని తమకుతాము పెప్పుకోగలరు? ప్రాపంచక ఆస్తి కొ ఆ కైఅయన ప్రాకులాడలేదు. పెండ్లికై ప్రాణమొందలేదు. పాటలుపాడుకొంటూ ప్రాపంచక జీవితాన్ని ఆనందాబ్ధినోలలాడిరి. అయితే నేల వారిని గురించి భారతీయులు అలోచించుకొనుటయందురా?

ఎన్నోమారులు వారు దేశానికై స్వాతంత్ర్యసంపాదనకై జెయిళ్లకు వెళ్లివారు. అచ్చట అంతులేని బాధలను సి. క్లాసులో అనుభవించారు. ప్రతిఫలాపేక్ష వారి కెప్పుడును లేదు. ఎందరో జైళ్లకుపోయివచ్చి తిరిగి భూజనసంపాదార్థమై ఏ ఇన్సూరెన్సో చేయక తప్పిందికాదు. రంగాచారిగారుమాత్రం ఆస్మాత్రము ప్రయత్నమైన చేయలేదు. కేవటికే కాదు. మాపటికి భూజనవసతియున్నదా లేదా యను తాపత్రయము వారికుండెడిది కాదు. తన్నుతాను ఎట్లు పోషించుకోగల్గేవాడో ఏమోగాని అనుదినము తన్ను ఆశ్రయించు పేరులేని వాలంటీర్లకు పోషణకల్గించేవాడు. అమాయకుభావుడు. ఆయన అదృష్టవసాత్తు మాధుర్యమైన కవితాధోరణి వారికి కల్గింది. అంతకుమించిన శక్తి గల అనందమయహృదయమే యుండెను. 1930 ఉప్పుసత్యాగ్రహాయుద్యమములో వారి కవితాధోరణ ప్రారంభమయినది. పోలీసుదుండగాలను తూలనాడిరి. ప్రజలశక్తిని కేకెట్టిరి. స్వాతంత్రయాగ్నిని లేపిరి. "లెండి, లేలెండి" యని తూర్పుగోదావరిప్రజలను వారిచక్కనిమాటలలో ప్రజల చురుకైన శాస్త్రాలలో బొబ్బిలిపాట ధ్వోరణిలో దినదినం నిమిషనిమిషానికి నూతనగీతాలలో ప్రోత్సాహపరచారు. కార్యశూరుల చేసారు. వారిపాటలు విన్న ఆగోదావరి రైతులధోరణి ఏమవాలి!

తనచేయివిరిగినది. లేవభూమికెలు విరిగి నవి. 6 సంవత్సరాలు అయినా ఆగాయమునుండి రసికారును సేయించేది. ఏవాడైనా అయ్యది తన్ను ప్రేమించునని ఎరుంగును. అయినా ధైర్యమా? దిగులా? నిరుత్సాహమా? లేదే. ఆంధ్రదేశపుంటను అంతటి సహజఆనందమయ హృదయుని మళ్ళా కాక్కరిని నే చూడలేదు. ఇదిగోనండి చెప్పి అంటాడు! ఒక్కగీతము పాడుతాడు! అబ్బే వద్దు తాడు! అయ్యో చిముకాయతుందంటాడు, పరవాలేదండి అంటాడు. పాటపాడుమా నవ్వుతుం టాడు! ఆయన ప్రక్కనుండి ప్రదర్శనముచెస్తే కలుగుఆనంద మెంతయని చెప్పగలము. వాఎన్నిక ప్రచారములో వారితో రెండుమూరులుప్రయాణము చేసిన శ్రీమతి భారతీదేవి, రంగాచారిగారి నిరంతరసేవావిరతి గురించి ఆనందమయ సుహృద్భావమును గురించి అనేకమారులు పంపర్శించుకొనుచుండిరి.

అయన ఎసెంబ్లీఎన్నికలలో యీమధ్య జిల్లాబోర్డు ఎన్నికలలో మొన్నటి ఎసెంబ్లీఎన్నికలలో రంగాచారిగారి పాటలు ఎందరుకార్యకర్తలమ స్వధర్మ నిష్ఠాపరులంగాచేసెనో లెక్కించగలమా?

ఆట్టి మహోత్కృష్టమగు సేవానుగంధియే లక్ష్యాదిగా మనదేశానికికావాల్సిన నిస్వార్థపరులై నిరంతర ఆనందులై ప్రజల పురోభివృద్ధిపరులు అవవరము.

రైతుయుద్యమానికి రంగాచారిగా రొక్కిన సేవను, రైతు "ధ్వజావళి" తనఎట్టెటు రైతుకళ్ళ ముందిరా బాలు అను పాటద్వారా ప్రకటించుచున్నది. రైతులు రంగాచారిగారి సందేశాన్ని మరువకుందురుగాక. ఎన్నాళ్లు యీభూత ఎట్టెట్లు తో మనకుయున్నశక్తిచూపి యూపీమార్దాము అన్నాడు, "ఎట్లుఅయినాదాస్యపుజీవనమునుఎగ గొట్టువలెనండి! ఎన్నగలకి సంఘశక్తి యిందిని ఎవరైన తుదకు? ఈ న్ని బాధలందకేకమయితే యుండగలమె మనకు?"

ఆయనకు రైతులపై అభిమానముగలదు కనుకనే తునిఎట్టెటులో ఆర్థిక విచారణచేయుటలో శాకు తోడ్పడిరి. వెన్నుట అభ్రాంతాలలో రైతులసభ జరిపాలన్నారు. నన్ను రమ్మనిరి. వాదుర దృష్టవసాత్తు వారిచే సమావేశపరుపబడిన రైతుల సభలో వారిని కలుసుకొనలేకుంటిని ఇంత త్వరలో వారు స్వర్గీయులగుట ఆంధ్రదేశానికి కాంగ్రెసునకేగాక రైతుయుద్యమానికినూడ విపరీతమైన నష్టముకల్గింది.

నోటీసు.

సెల్లూరుజిల్లా, సెల్లూరుతాలూకా, సెల్లూరు మూలపేట శ్రీ మూలస్థానేశ్వర స్వామివారి దేవాలయమునకు ధర్మకర్తలను నియమించు విషయము——

ఇందుమూల్ల యావన్మందికి తెలియపరచడమేమనగా పైదేవాలయమునకు మద్రాసు హిందూమత ధర్మాదాయముల బోర్డువారు ముగ్గురు ధర్మకర్తలను నియమింపంబోవుచున్నారు గావ పదవ ధర్మకర్తపదవి కావలసినవారు వెంటనే తమ అర్జీలను సెల్లూరుజిల్లా హిందూ ధర్మాదాయముల బోర్డుఇన్ స్పెక్టరువారి ఆఫీసులో దాఖలుచేసుకోవలసినదిగా కోరడమయినది.

సెల్లూరు. 28-5-37 } డి. గురుమూర్తి శెట్టి, ఇన్ స్పెక్టరు.

Hurry up — WIN RS. 1000 — Try your luck

1st Prize Rs. 750 (All correct) :: 2nd Prize Rs. 200 (one error)
Rs. 25 For largest number of entries.
Rs. 25 For the first all correct solution
Last day for posting 22-6-37 Results on 3-7-37.
Entrance Fee 8 As. Per Entry only.

Competition (M) No. 1

3	15	1	18
16	17	4	20
14	19	13	2
7	8	6	5

How to win:—Re-arrange the given numbers in the diagram so as to get 42 in each row vertical, horizontal and diagonal. Scheme proportionate Ties will be equally divided. The correct solution is that which agrees with one in possession of the Manager. Manager's decision is final and legally binding in all matters. A competitor may send any number of entries with proper fees. Send one anna extra in stamp for results.

Address your entries and remmitance to:—
Manager, THE PRATAP PUZZLES,
163, Govin 'appa Naick St., G T., Madras.

రూ. 1000 గెలుపుడు

మొదటి బహుమతి రూ. 750. (సరియైన జవాబు)
రెండవ బహుమతి రూ. 200. (ఒకతప్పుగల జవాబు)
కడపటి తేది 22-6-37. జవాబులు 3-7-37 తేలుపబడును.

ప్రవేశరుసుము కూపను ఒకటింటికి 0-8-0 అణాలు మాత్రమే.

జవాబులు కనిపెట్టు విధము:— మీద ప్రచురించిన గుట్టుములలోని సంఖ్యలను ఏవైపు కూడినను 42 ఫలితము వచ్చునట్లు వానిని పంపవలెను. జవాబులు తెల్లకాగితముమీద మార్చి వ్రాసి పంపవచ్చును. ప్రవేశరుసుము మనియార్డరుద్వారా పంపవలెను. బహుమతులు కరెన్సీ నోటులు పంపబడి యుండును. మేనేజరు సీలుచేసియుండు కూపనుకు అన్నివిధముల సరిపోవునట్లు పంపువారికి మొదటి బహుమతి.

ఒకరు ఎన్ని కూపన్లనైన కూపను ఒకటింటికి 8 అణాలవంతి రుసుము పెక్కించి పంపవచ్చును. పోటి నిమయములై మేనేజరు మాటయే కడపటిదియు చట్టబద్ధమైనదియు అగును.

ఫలితములు కావలయువారు ఒక అణా తిరుగులిఖిత పంపవలెను.
కూపన్లు మనియార్డర్లు క్రింది విలాసమునకు పంపవలెను.

మేనేజరు, ప్రతాప్ పజిల్స్,
168, గోవిందప్ప నాయని వీధి, మదరాసు.

బహిరంగ లేఖలు

I

జమీన్ రైతు పత్రికాధిపతిగారికి:—

మే 21 తేది పత్రికలోని జిల్లాకాంగ్రెసు ఎన్నికలసభార్పు నెల్లూరుమున్సిపల్టీని అన్నిపతో తారీఖాధుములు వ్రాసిన ఎత్తిపొడుపులను చదివితాను.

వ్యాసం చదివాక "అనవసర కల్పతులు లేకుండా ముందు కార్యక్రమం చక్కగా జరుగుతుందని ప్రజలు ఆశిస్తున్నారు" అని ఉన్నది. ఇందుకు వ్యాసం ఎంతవరకు సహాయపడుతుందో నిరూపించండి.

మొన్నటి ఎన్నికల్లో "లచ్చుమయ్య మామయ్యగార్ల మల్లప్ప, ఉయ్యాలకాల్వలు రెండు ఏకంగా ప్రతిఘటించాయి" అని వ్రాశారు. ఇది చాల గౌరవకరమైన భాషా? పరస్పరంగా ఇట్టి వ్రాతలు వ్రాసుకోవడం మర్యాదా? వైవారి త్యాగాన్ని, జిల్లాకు ఇదివరలో చేసిన సేవను మరచి బజారు తిట్లతో పేపర్లనింపుట వార్తాపత్రికల అమ్మకానికి తోడ్పడవచ్చునుగాని గొప్పతనానికి కాంగ్రెసు వికాసమున్నానికి ఎంతమాత్రం తోడ్పడదు.

కక్షకవిమర్శనలతోను పరస్పర ద్వేషాలంకల్లను ఏర్పడిన గాయాలను నెమ్మదిగా మాన్పుతుంటున్న జిల్లాకాంగ్రెసు సంఘముపై మిరపపొడి చల్లినట్లున్నవి మైవ్రాతలు. గాయాలు మానుటకు ఇదికూడ గొప్ప ఔషధమని మీరు తలంచరుగదా? గోపాలురెడ్డిగారిని నన్ను పెద్ద పాముదలకాల్వలకు పోల్చినంతమాత్రం చేతనే మేము పొంగిపోయి కట్టలు తెంచుకుంటామని వ్యాసకర్త అనుకున్నట్లయితే అతను చాల పొరపడ్డాను.

వ్యాసంలో హనుమారెడ్డిగారిని "శ్రీ మత్సకలగుణ సంపన్నులైన, మహామేధ్యారు సమావాధారులైన రాజమాన్య రాజపూజితులైన మహారాజశ్రీ హనుమారెడ్డిగారు" అని సంభోదించారు. ఎవరి సద్గుణాలు వారికుంటాయి. ఈవిధంగా హేళనచేయడం కూడ హత్యాయని అనిపించుకుంటుందా? కాంగ్రెసును ఉద్ధరిస్తుందా?

వెంకటగిరి సంస్థానంనుండి, రెడ్డిగారి యొద్దనుండీ కాంగ్రెసువారికి సింహపురిపత్రికగుండా లంచాలు ప్రాప్తించినాయని ధ్వనివచ్చేటట్టు వ్రాశారు. కడకు విమర్శ ఇంత హీనస్థితికి వచ్చి మనలను ఇదేవిధంగా విమర్శించే జన్మించువారి నన బడిలేదు.

నన్ను ఆలోచించి కాలుపెట్టమన్నాడు. పెట్టినకాలు వెనుదీయబోకన్నాడు. ఈ తగులుపెట్టి జీవనంచేయువారికి నాకాలుపెట్టుట కంటకమే నని నాకు తెలియకపోలేదు. గోపాలురెడ్డిగారికి మనసుకు రాకపోలేదు. పార్టీలతో అవసరం తెంచుకున్నవానికి ఏపార్టీలోనుటుకు ఎందుకు ఉండవలెను?

పల్లెపాటి ఆశ్రమంలో సత్యనారాయణరావుగారు చేరుటకు శ్రీ ఓరుగంటి వెంకటసుబ్బయ్యగారు అనుమతిచ్చారని, నేనుకూడ సమ్మతించానని వ్రాసినాడు. ఈ అభిప్రాయభేదం కలతలు పెంచే ప్రోగ్రామయితే ఇదివరకే చాల పనిచేసింది. చిరకాలపు స్నేహితులను విడదీసింది. పల్లెపాటి ప్రశ్న ప్రారంభమైనప్పుడే శ్రీ వెంకటసుబ్బయ్య పంతులుగారికి నేను వ్రాసినజాబులే ఇవి అబద్ధాలని నిరూపించగలవు. కలహభోజనులకు నింతెలియకుండా అబద్ధాలకు పిల్లలు పుట్టించుకుంటారు!

జిల్లాకాంగ్రెసులో గురదృష్టవశాత్తు రెండు కక్షులేర్పడినవని అందరికీ తెలిసియున్నది. వీనిని మాన్పుటకు శాంతిని చేకూర్చి కాంగ్రెసు కార్యములను జయప్రదంగా కొనసాగించుటకు శ్రీ గోపాలరెడ్డిగారు శ్రీ దువ్వూరు బలరామిరెడ్డిగారు మరికొందరు మిత్రులం పూనుకొని చాల ప్రయాసతో పాటుబడుచున్నారు. వీరి ప్రశంసనీయమైన ఆశయమునకు తోడ్పడుట అందరి విధి. ఉగ్రరూపాలతో ఏర్పడ్డ గుణవిశేషాలవల్ల వీలు కాకుంటే ఊరకుండుట మేలు. అదికూడ సాధ్యపడకుంటే పేరుపెట్టి వ్రాస్తే జవాబు చెప్పవచ్చు. అదిచ్చక చేయుటానికి ధైర్యంలేదంటే ఎవరికి ఏమని వ్రాయడం?

వెన్నెలకంటి రాఘవయ్య

21—5—87.

II

నెల్లూరుజిల్లా కాంగ్రెసుసంఘ అధ్యక్షులగు శ్రీ ఏమగ రాఘవరెడ్డిగారికి:—

ఆర్యా!

కాంగ్రెస్ గోల్డన్ జూబ్లీ సందర్భములో నెల్లూరుజిల్లా కాంగ్రెసుచరిత్రను వ్రాయించి గ్రంథరూపమున ప్రకటింపవలసినట్లును, అందులకు రు 100 లకు ఎక్కువగాని మొత్తమును ఖర్చుపెట్టవచ్చుననియు, ఈకార్యమును శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు నిర్వర్తింపవలసినదిగను తీర్మానింప బడియుండెను.

చరిత్ర వ్రాయబడినదా? ఎంతసొకము వెచ్చించినారు? ఏయే ప్రెస్సులలో ముద్రింపబడినది? వ్రాయబడక నిలిచినచో దీనికిగల కారణములేమి? మొదలగు వివరములు పత్రికలలో ప్రకటించి కాంగ్రెసుసంస్థయందు ప్రజలకు విశ్వాస, గౌరవములు కలిగింపగోరుచున్నాను.

ఈవిషయమునకు సంబంధించిన వివరములు తెలుపగోరుచు కమిటీసమావేశములో పలుమారు ప్రశ్నించినను తగుసమాధానము లభ్యపడనందున బహిరంగ లేఖ వ్రాయవలసివచ్చినది.

వేమూరు లక్ష్మయ్య

17—5—37.

III

నెల్లూరుజిల్లా యానాదిసంఘ అధ్యక్షులవారగు శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారికి:—

ఆర్యా,

నమస్కారములు. యానాదిసంఘముయొక్క ద్రవ్యమును గురించి ప్రజలలో చాలా అపోహలు వ్యాపించియున్నవి. తమరీద్రవ్యమును స్వప్రయోజనమునకు వినియోగించుకున్నారనికూడ కొంతమంది మూఢుల విశ్వాసము. కాబట్టి యీక్రింది వివరములకు తగు సమాధానములు పత్రికలలో ప్రకటించి ప్రజల సంతృప్తిపరుప గోరుచున్నాను.

జిల్లాయానాదిసంఘము యెప్పుడు ప్రారంభింపబడినది, యీనాటివరకు యెంతమంది సభ్యులున్నారు? సభ్యత్వపుచందా యెంత? మొత్తం చందా యెంత వసూలుచేయబడినది? యీసైకమును యేబ్యాంకిలో నిలువచేసియున్నారు? సంఘముతరపున యెన్ని మహాసభలు జరుపబడినవి? యేయేసభకు యెంతెంత ఖర్చుపెట్టబడినది? యీ సభలకు సంఘము ద్రవ్యములోనుండి ఖర్చుపెట్టబడినదా? లేక ప్రత్యేక మూర్గమైన గలవా? ఉండిన ఆమొత్తం యెంత? ప్రస్తుతము నిలువయున్న మొత్తం ఎంత? ఎచ్చటవున్నది?

వేమూరు లక్ష్మయ్య,

17—5—87.

కుప్పంతాలూకా ద్వితీయ రాజకీయమహాసభ

నెల 28 తేదీ జరిగిన కుప్పంతాలూకా ద్వితీయ రాజకీయమహాసభ కధ్యక్షతవహించిన మద్దూరి అన్నపూర్ణయ్యగారు జమీందారీపద్ధతిని గూర్చి యిట్లుచెప్పిరి.

గవర్నమెంటు గ్రామాలలో మెరకభూములకు 0—8—0 మొదలు రు 1 వరకు మాత్రమే శిస్తుకలదు. కాని జమీందారీ గ్రామములలో మెరకభూములకు యకరా 1—కి రు 2 మొదలు రు 12 లవరకు శిస్తుకలదు. గవర్నమెంటుగ్రామాలలో పల్లపుభూమికి యకరా 1—కి రు 6—8—0 లు మాత్రమే కాని యిచ్చట జమీన్ గ్రామాల పల్లపుశిస్తు రు 8 లు మొదలు రు 25 లవరకు కలదు. వేకలు వారి అడవులలో మేయకూడదు. ఇవేకాదు, బొబ్బిలి, వెంకటగిరి, పిఠాపురం, జమీనులలో కూడ యిట్లేవున్నది. ఈజమీందారీపద్ధతి పోవలెను. కర్షకుల కార్మికుల ప్రాతిపదిక హక్కుల కొరకు జమీందారీపద్ధతిని తుదముట్టించుటకు కృషి చేయవలెను.

స్టౌ బీడీ



ఒకసారి పీల్చి బాగాకుయందలి సువాసన గమనించుడు.



డాంగ్రేగారి బాలామృతము సేవించిన బిడ్డలు యిటుల ఆరోగ్యవంతులగుదురు.

డాంగ్రేగారి బాలామృతము ఏమి చేయును?

డాంగ్రేగారి బాలామృతము.

(1) బిడ్డలకు మంచి ఆరోగ్యం, పుష్టి కలిగించడంలో దీనికి మించినది లేదు.

డాంగ్రేగారి బాలామృతము.

(2) బిడ్డల బలహీనతను పోగొట్టును.

డాంగ్రేగారి బాలామృతము.

(3) బిడ్డల పండ్లను శ్రమముగనుంచును.

ప్రొప్రయిటర్లు:

కె. టి. డాంగర్ అండ్ కంపెనీ,

బొంబాయి 4.

నేటి రైతు

వల్లభనేని కాశీవిశ్వనాథంగారు.

కండలన్నీ యెండిపోయీ
మందు కొండలో మాడిపోయీ
వర్షమందున వణికిపోయిన
కూటికే కరవాయెగా!

అలుపెడ్ల అర్ధరాత్రే
పిడి కోడెల మాదకినీ
కోడెలాయన పొలముపోయిన
గుడ్డకే కరవాయెగా!

తుంగముప్పుల తొలగద్రోసి
యెండుగడ్డల వలగొట్టి
చేలగున్నీ నీళ్లుపెట్టిన
కూటికే కరవాయెగా!

విత్తువాటీ మొక్కపెంచీ
మక్కువంబుగ మరలిపూచీ
ఫలముకాంకా పరుగులెత్తిన
కూటికే కరవాయెగా!

యెండపోకని గండుపులుకే
గంద్రదీకమున గాంద్రమని యూ
ఫలముకాస్తా పొట్టనిడుకొన
కూటికేవిధి మిగులురా!

అరవ చాకిరిచేసి
ఆరు గాలముదున్ని
అకల బాధలచేత
అడలి చచ్చుటె కాని
ఆహారమేలేదు, కర్షకా
ఆనందమేలేదు, కర్షకా.

పండించుటల్ నీవు
పస్తుండుటల్ నీవు
పళ్యాన్నముల్ దినుచు
పర్వలించే దొరలు
ఆహారమెట్లుండు, కర్షకా
ఆనందమెట్లుండు, కర్షకా.

రైతే లోకకర్త.

పురిజాల వెంకటప్పారావుగారు.

జరుగునా కార్యాలు పెరుగునా సస్యాలు,
కర్షకా నీవు నాగలి బట్టకుండేను
తిరుగునా యీలోకముల్ పరికింప,
దొరకునా యాహారముల్॥

అర్ధరాత్రివేళ నిద్దురను మేల్కాంచుచు
నీవు దున్నలంబాసి చేల దున్నకపోతే
గాంచురా సౌఖ్యంబులన్ భువిలోన
కాంతింతురా! యెల్లరున్॥

కష్టించి పండించి కడుపుకన్నము లేక
పస్తులున్న యీ గట్టుమన్న నిన్నికజూచి
కనికారమును గాంచరా! యధికార్ల
పనిబూని నిందింపరా!॥

నీవు నా చిట్ట ... (వ) ద్రకంపు ...
భావింప నీవోయి బలముచేకలు రెచ్చె
... దరు పదవులకొరకు
కాసుపై ... వరు పట్న ములను॥

కొత్తపట్టణ వేసంగి విద్యాలయము నిషేధింపబడుట.

రైతురక్షణ సంఘ సహాయకార్యదర్శి ప్రకటన,

ప్రశాంతిని కాపాడుటకని నూతన మంత్రివర్గమువారు శాంతియుతముగా జరుపబడుచున్న కొత్తపట్టణ ఆర్థిక, రాచకీయ పాఠశాలలను నిషేధించి నారో, అశాంతినే వారు భంగపఱచి నారు. ఆపాఠశాల కేవలము విద్యాభి వృద్ధికై కృషిచేయుచూ పోలీసుపార్టీ వారిచేతనూ, యువజనసంఘము వారి చేతనూ ఇరువదిదినములనుంచి ప్రశాంతి భంగముకాని లేక జయప్రదముగా సాగుచూ దక్షిణ భారతదేశమున ప్రజ లందరి అభిమానాన్ని ఆదరాన్ని పొంద గల్గింది. అధిక సంతోషముతో ధన వంతులు, పేదలుకూడ ఆవిద్యాలయా నికి తోడ్పడినారు. ఏదేశ జౌన్నత్యము నకై స్థాపింపబడినదో ఏదేశీయులచే పోషింపబడుచున్నదో, ఆ దేశములోనే ఆదేశీయులలోనే శాంతిభంగము కావిం చుటకు ఆపాఠశాల ఎట్లు పూనుకొ నును? కిసాను సంఘాధ్యక్షులైన ఆచా ర్యరంగాగారు చెప్పినట్లు "కమ్యూని జము" లేనిదే "కమ్యూనిజము" నాశ నము చేస్తామని నూతన మంత్రివర్గము వారు అనుటలో వారి అభిప్రాయము ఆర్థికరాచకీయస్వాతంత్ర్య సంపాదనకు కృషిచేయు ప్రజాతీయయుద్యమమునైనా కమ్యూనిజముపేర నాశనము చేయాలనే తలంపేకాని మరొకటికాదు. కనుకనే ఆధారములు ఏమియూ లేకపోయిననూ అవసరముకూడలేదు వారికి. కొత్తపట్ట ణవిద్యాలయము కమ్యూనిష్టులదని నిషే ధించినారు నూతన మంత్రివర్గమువారు. ఈమంత్రుల క్రూరఅక్రమచర్యలే ఈ నూతనచట్టపు బూటకాన్ని తెలియచే స్తున్నవి. ఈప్రభుత్వవిధానము జర్మని, ఇటలీ ప్రభుత్వములకన్న ఏమాత్రము నిరంకుశ అధికారమున తగ్గదు. ఈవిధము గా అకస్మాత్తుగా విద్యాలయాన్ని నిషేధిం చినందులకున్ను హృదయరాహిత్యంగా యువకులను లాటీచార్జిచేసినందులకును, యువతులకును, ప్రజలను అవిశోచనీయ ముగా అవమానపరచి నందులకును దేశ మునకొంటిని కాపాడుటకు బదులు శాం తిని భంగము చేసినందులకును ప్రభుత్వ ము దేశమునకు క్షమాపణ చెప్పకో వలసియున్నది. ఏయువతులు, యువకులు నిజమైన స్వాతంత్ర్యసమరాన్ని లేవదీసి నారో ఏ సోదర, సోదరీమణులు తాత్కాలిక మంత్రిపదవులను వ్యామో హమునుండి మనమనసును కార్మిక కర్ష కుల ఆర్థిక రాచకీయ స్వాతంత్ర్యసంగ్రా మముపై త్రిప్పినారో అటువంటి సుశి క్షితస్వచ్ఛంద సేవకుల సహాయార్థము ప్రజలందరు తమశక్తికొలది ధనసహా యము చేయవలయునని రైతురక్షణసం ఘమువారు ప్రార్థించుచున్నారు.

కాంగ్రేసు హరికథలు

ఈ కథలు చెప్పించుకొనగోరు వారు యీ క్రింది అడ్రసునకు వ్రాయవలెను.

రావిపాటి కామేశ్వరరావు
జమీన్ రైతు ప్రెస్,
నెల్లూరు.



నమ్మకమైన నగల వర్తకులు
గుండాల వెంకటసుబ్బారెడ్డిగారు

చిన్నబజారు, నెల్లూరు.

బంగారు వెండినగలు విక్రయమునకు సిద్ధముగనున్నవి. లేనివి ఆర్డరు ప్రకారం తయారుచేసి యివ్వబడును. విలువగల కమలములతో నగలు తయారుచేసియివ్వబడును.


మదనకామేశ్వర లేహ్యాం



బలహీనుల పాలిటి సంజీవి. మేహము, నిశ్శక్తి నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము మొదలగువాటిని హరించి మంచిబలమును, కాంతిని వీర్యవృద్ధిని గలిగించు వరప్రసాదము. 2 డబ్బీలుచాలును. 20 తులములు డబ్బీ రు. 1—4—0.

రోజాపువ్వ లేహ్యం

అజీర్ణము, గర్భవాయువ మలబద్ధమును ఖండించి కాలవిరేచనమును చక్కగా కలిగించును. 15 తులముల డబ్బీ రు.0—10—0 ఇంకా అనేక ఔషధములు గలవు. కోరిన క్యాటలాగు యుచితముగాపంపెదము. పోస్టుఖర్చులు ప్రత్యేకము.
పి. సి. ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేద సమాజం, పెరిదేపి—నెల్లూరు జిల్లా.



DENTAL HOSPITAL
Trunk Road, Nellore.
దంత చికిత్సాలయము
ట్రంకురోడ్డు, నెల్లూరు.

పండ్లు మానవసౌందర్యమునకు ముఖ్యమైనది. కానశుభ్రముగా నుంచుకొనుడు! పండ్లను పరీక్షించుటకును, శుభ్రపరచుటకును, కొత్త పండ్లుకట్టుటకు, ఏవిధమైన పళ్లనొప్పులను కుదుర్చుటకును ప్రఖ్యాతిచెందినవారు.
సలహాయిచ్చు కాలము:— ఉదయం 7-30 నుండి సా॥ 5-30 వరకు
డాక్టర్ ఎ. తంబూ, పండ్లవైద్యులు.



అనేకాంగ్లాయుర్వేద డాక్టరులామోదించిన
వైద్యం పెంచల నారసింహుని
(రిజిష్టర్డు) చర్మరంజన్ (రిజిష్టర్డు)

ఇచ్చుగ ఒక్కపూతలో తామర, తీట, గజ్జి, ఎంగిలిచిడుము, కరపాణి, చెలిబిగుళ్లలు, కాళ్లపగుళ్లు గుణమియ్యకున్న సొమ్ము వాపసు.
చర్మరంజన్ డిపో (రిజిష్టర్డు)
ట్రంకురోడ్, నెల్లూరు.

రైతుల కష్టములు తొలగుటెట్లు?

15-వ పేజీ తరువాయి

అభ్యసన ను 1 కి ను 2 పెంచగల ను. 3 వరకు హెచ్చించబడునని తెలియబడుచున్నది. ప్రభుత్వము రాబడ్డను కట్టించి యిచ్చును. సమిష్టి భోజనశాలల ఏర్పరచుకొని, భుజించుటకు ఎక్కువ అనుకూలముగా నున్నట్లు తెలియుచున్నది.

అయితే రయితుల వ్యవసాయ సహకార సంఘములలో పద్ధతులు వేరుగా నున్నవి. వీరయిందు ఎంత భూమియుండెనో, ప్రతి ఎకరమునకు కొంతధాన్యము ఇవ్వబడును. ఎక్కువ భూమి గలవానికి ఎక్కువ, తక్కువ గలవానికి తక్కువ దానిసా ప్రకారం యివ్వబడును. స్త్రీ పురుషులు జేసినపనులకు ప్రత్యేకముగా కూలియివ్వబడును. ఇటువంటి సమష్టి వ్యవసాయములలో, ఒకరయితుకు 1928 సంలో ఎంత లభించెనో, 1933 సంలో రెండు మూడురెట్లు ఎక్కువగా లభించినట్లు తెలియుచున్నది. ప్రభుత్వమువారు నిర్మించిన గృహములలో రయితులు సమష్టిగా నివసించవచ్చును. ఇష్టములేనివారు, స్వంత గృహములను నిర్మించుకోవచ్చును. ప్రతి యింటిచుట్టును అర్ధ ఎకరా భూమి మాత్రము యివ్వబడును. దానిలో కూరగాయలు, పూలమొక్కలు, పండ్లచెట్లు వేసికొనవచ్చును. ఆవులు, కోళ్లు, పందులు మొదలయినవాటిని పెంచుకోవచ్చును. వీటిని అమ్మి ద్రవ్యము సంపాదించి అనుభవించవచ్చును. ఇట్టి సమష్టి వ్యవసాయములో, పనిచేసి, జీతము సర్వాధికారము కలదు. అంతేగాక, సమష్టి వ్యవసాయములలో, పనిచేసి, జీతము సంపాదించవచ్చును. ప్రభుత్వపు ఫారములలో (State Farms) పనిచేయు వారికి, ఎక్కువగా గడించుటకును, ఎక్కువ సౌకర్యములతో జీవించుటకు అవకాశములున్నందున, చాలమంది రయితులు ప్రభుత్వపు ఫారములలో చేరుచున్నారు.

పని రోజుకు ఏడుఘంటలు మాత్రమే. వారములో అయిదురోజులు మాత్రమే. వారమునకు రెండురోజులు పని అయిదవరోజు సెలవు. తీరికసమయములో సంగీతసాహిత్యములు నేర్చుకోవచ్చును. ఆటలు, పాటలు, సినిమాలు, నాటకములు, చూచి విని ఆనందించవచ్చును.

రష్యాదేశములో వ్యవసాయపద్ధతులు చాల వృద్ధికివచ్చుచున్నవి. అమెరికాదేశమును మించి పోవుచున్నది. రష్యాదేశములో, ఇతరదేశముల లోవలె, లాభముకొరకు తయారుచేయుట లేదు. పండిన పంటలు, తయారైనవస్తువులు, ప్రజలు అనుభవించుటకు మాత్రమే ఏర్పడినవి; పరదేశముల వారికి అమ్మి, ధనస్వామ్యులు, భూస్వాములు లాభములు గడించుటకు కాదు. 17 కోట్ల ప్రజలుగలిగి, పనిచేయు ప్రతి స్త్రీ పురుషునకు నెలకు కనీసము రు. 140-0-0 కంటె ఎక్కువ సంపాదించ గలిగినప్పుడు, ఎంత పండించినను, ఎన్ని వస్తువులు తయారుచేసినను ఆదేశములోని ప్రజలకే చాలుటలేదు. రష్యాదేశమునుండి, భోజనపదార్థములను విదేశములకు ఎగుమతి చేయకూడదని శాసించిరి. ప్రజలందరికి పని, కావలసినంత భోజనము, విద్య, నివసించుటకు యిండ్లు, ఇతర సౌఖ్యములు, ప్రపంచములో కార్మిక కర్షకులచే పరిపాలింపబడు ఒక రష్యాదేశమందు మాత్రమే ఏర్పడినవి.

పల్లెలలో ప్రజలసంఖ్య స్వల్పముగా నుండుటచేత, నాటకములుగాని, పెద్ద ఆసుపత్రులుగాని, సినిమా నాటకశాలలుగాని, క్లబ్బులుగాని, ఆటపాటలుగాని ఏర్పాటుచేయుట సాధ్యముకాదనియు, గ్రామములలో జీవితము సౌఖ్యదాయకము కాదనియు, కర్షకుల సంఖ్యను నగరములచే నిర్మించుట మంచిదనియు తీర్మానించిరి. అనగా, గ్రామములుండవు. ఒకచోట ప్రజలుండుటకు వీలగు నగరము నిర్మించెదరు. ఆనగరముచుట్టును, 10 లేక 15 మైళ్ల దూరమువరకు నగరమునుండి వ్యవసాయము జరుపబడును. పొలములకు రోడ్లు, రైళ్లు, ట్రాంమార్గములను నిర్మించెదరు. కార్లమీదను, బస్సులు మోటార్లమీదను ట్రాము, రయిలుబండ్లమీదను రయితులువెళ్లి, వ్యవసాయపు పనులుచేసి వచ్చుచుందురు. ఇట్టి ఏర్పాట్లు పెద్ద నగరములలో మిల్లులలో పనిచేయు కార్మికులకు గలవు. అట్టి సౌకర్యములను సాధ్యమైనంత ప్రభుత్వము ఏర్పరచుటకు పూనుకొనుటలో విచిత్రమేమియు లేదు.

కార్మికులు కర్షకులు రష్యాలో సుఖపడుట అన్నిదేశములవారికిని తెలియుచున్నందున, ప్రతి దేశమందును పాటకజనులు అట్టిఏర్పాట్లు కండవలెనని కోరుదురు. ఎంతో ద్రవ్యవంతమైన, అమెరికా, యింగ్లాండు, ఫ్రాంసు మొదలగు దేశములలో కోరుచుండగా, మనదేశమువంటి బీదదేశములలో పాటకజనులు సహజముగా కోరకుందురా? పై మూడుదేశములలో ఉత్పత్తి కావలసినంత యుండినను, ధనికవర్గమువారు మాత్రమే అనుభవించుటయు, పాటకజనులకు ద్రవ్యము లేక బాధలుపడుటయు కలదు. ఆ ఒక్కొక్క దేశములోని మొత్తము వచ్చుబడిని పనిచేయువారందరు కలసి పంచుకొనినచో అందరకిని భోజనము, బట్టలు, యిండ్లు, మందులు, చదువులు, సౌఖ్యములు, ఏర్పడగలవు. కాని మనదేశములో ఉత్పత్తి చాలదు.

ప్రస్తుతము మనదేశములో ప్రతిసంవత్సరము లభించెడి ఆదాయమును కలపి, పాటకజనులందరికి సమానముగా పంచిపెట్టినయెడల, నెలకు ఏ రు 4-0-0 అయినను లభించదు. ప్రతిమనుజునికి నెలకు రు. 50/- లేనియెడల, అవసరమైనంత భోజనము, బట్టలు, యిండ్లు, చదువులు, మందులు, సౌఖ్యములు, లభించవు. మనమందరము, మనుష్యులవలె జీవించి, మనకుగల సర్వశక్తులను వృద్ధికి తేవలెనంటే, మనదేశములో, పంటలను, వస్తువులను, ఎన్నోరెట్లు ఎక్కువగా ఉత్పత్తి చేయవలసియుండును. ఈకాలములో యంత్రసహాయముచేత, ప్రతిదేశమందును, ఉత్పత్తి ఎక్కువ చేయవచ్చును.

లంక రైతులకు హెచ్చరిక.

డా. ఎ. చిలకమర్తి.

“కష్టపడి పండించువారికే భూమి” యిది ప్రకృతిసిద్ధమయిన న్యాయము. పంటలపన్నులు సిస్తులుచేయుటతో తోయుకొనుచున్నారు. పైగా పెట్టుబడికి లంకాలకు మామూళ్లను వడ్డీలకు ఉన్న భూలాభ్యములు కాస్తా కరిగిపోతుంది. లంకల వేలంనియమాలు చూడండి. గవర్నమెంటు జమీందారుల నియమావళి తయారుచేయుటలో పరకీకదారు తీసికోవటం. ఉద్యోగస్థుల బుద్ధికిన లేక రాజ్యాంగవిధానపు లౌకికపు యత్నాలు అనుభవజ్ఞానము పూర్తిగా యుపయోగించి మెప్పులకోసకు మెహర్బానులకోసము ప్రశంసలకోసము అహోరాత్రములు శ్రమపడి తయారు చేసినారు. “పాపము” రైతు బాగుగయున్నవాడే రాజ్యాలుపాగుచున్న మాటమాత్రము మరచిపోయారు. లంకవిరిగినా యిసుకమేటవేసినా పంటకు పనికిరాకుండాపోయినా మరేమీ ప్రాప్తి వహించరట. కాలపరిమితము చేత గలిగే నష్టములకు యిదివరలో రైతులు ‘రెమిషను’ అడిగి బాధించుచూ యున్నారు గావున ‘రెమిషన్’ అను పదము అట్టి అర్థమిచ్చే యితరపదములు వారి నిఘంటువులనుంచి తప్పించిరట. వ్యవసాయం చేయడానికని వేలముపాడిన లంకలో మరతుమధ్య పాక వేసుకొనుటకు నుయ్యి, పెంటగొయ్యి తవ్వుకొనుటకు చిన్న కట్టువేసుకొనుటకు యిప్పటికప్పుడు హుజూరు అనుమతి కావలయునట. లంకలు పెరుగుటకు యీ గ్రామము గోదావరి కలిసిన సరియే, జమీందారులు రెండుమూడు నిలువుల పొడుగు దుబ్బు పెరిగేసుకొని పోయేటట్లు పెంచుతూయున్నారూ, చూచుచూ యూరకున్న గవర్నమెంటు, కంసర్వేటీవ్ డిపార్టుమెంటువారు రైతుచేతులోయున్న పాక గొర్రెలు, మిరపకంప, దూడలు త్రొక్కి చేసినకొన్ని పొంగులు, ప్రవాహమును అడ్డుతగులుచున్నవని అభిప్రాయపడుచూ, రైతును బెదిరించి లంకలువిడుచుటకు కంసర్వేటు వరకు సర్వాధికారములు, ఆయనకు అనవసరమని తోచితే తయారుఅయిన సస్యమునుకూడా నష్టపరిహారము యివ్వకుండా తీసివేయవచ్చు రైతు అడ్డుపెట్టకూడదు. యిజారదారు తేమియివ్వకుండా వేలంపెట్టు గవర్నమెంటు యుపయోగించుకొని తూచుతూ యూరుకుండవలసినదే. ధరావత్తును వడ్డీలేదు. వారికి వరకు లోబడాయిదా వాటి వడ్డీ, తిరుమళ్లీ వేలము. అట్టివేలములో లాభములువారివి, నష్టమువచ్చితే రైతునెత్తిమీద చేయుమా మంచి వేలం

ఆకు మర్లపడియున్నా, ముల్లు ఆకుపడియున్నా ఆకుకేసినది అన్నటుల గవర్నమెంటు చేయుదానికి రైతుచేయుదానికి నష్టము రైతుకే భరించాలట. రైతులతో సంప్రతించకయే తాము యిష్టమువచ్చినట్లు లంకలువిడదీసి (ప్లాట్లు) తయారుచేయించారు. వారు తయారుచేసిన ప్లాట్లు అందలి పరిమితములకు వారు పూచీవహించరట. ఆ ‘ప్లాట్లు’ జిల్లాకలెక్టరుగారి దుఫ్తారీములో మాత్రము అమ్మబడును. గ్రామములో యున్న రైతులకు యీవివరములు తెలియ నవసరములేదు. నీళ్లలోయుండు గేదె కొమ్ములుచూపి బేరము పెట్టినట్లుగా వేలముకాలములో యేవో ప్రతులు అర్థంతెలియని నెంబరుచెప్పి వేలము వేస్తారట. అవి మనం పాడవలయును. యీవేలము డబ్బు చాలక కాతాలు మిచ్చిలికాలకు స్టాంపు డ్యూటీ యీహిందునాకు వరాలు మార్చమని మహాజనులు పెడితే అవి సీలాకాసనాలు, వాటినిమార్చుటకు మాకుఅధికారములు లేవు అంటారు.

యిదిఅంతా యెందుచేత? మనము అమాయకులమగుటచేత ఐకమత్యము లేకపోవుటచేత ఆదాయవ్యయములు లెక్కించుకొను జ్ఞానము లేకపోవుటచేత, వారుచెప్పు తియ్యని మాయమాటలకు లొంగిపోయి పోటీలుపడి మనగొయ్యి మనమే తవ్వుకొనుచున్నాము. మనలో సంఘశక్తి యున్నట్లయితే ఆటులసాగునా? వాటికి కావలసినది మంత్రిపదవులు అవసరమా?

సోదరులారా వెంటనే మేలుకొని రైతుసంఘములు స్థాపించి పోటీలుపడక, సంఘములతర పునసాడి, న్యాయముగా పిరాలోపిరాయి పంచుకోండి. యిదరకటూ అన్నియూ కేలమునయమున జప్తికితెచ్చుకొని వార్ల భుజాలలనింపి వల మాడకండి.

ఆంధ్ర ఇన్స్యూరెన్సు కంపెనీ, (లిమిటెడ్)

మచిలీపట్టణము.

క్లెయిము పరిష్కార ప్రశంస.

ఆంధ్ర ఇన్స్యూరెన్సు కంపెనీ కార్యదర్శిగారికి

అయ్యా, పట్టా నెం॥ 6718 రు.

పై పట్టాదారున్నూ, నాభర్తగారున్నూ అయిన కీ॥ శే కాశీవెంకటసుబ్బారావుగారి తాలూకు క్లెయిమును తమ కంపెనీవారు అతి శీఘ్రకాలములో పరిష్కరించి, సదరు పట్టామొత్తము రూ 1036 -లకు (బోనసు తో సహా) ఒంగోలు ఆంధ్రబ్యాంకి బ్రాంచిపై పంపిన చెక్కు తమ చీఫ్ ఏజంటు శ్రీ చెరువు వెంకటసుబ్రహ్మణ్య శాస్త్రిగారి ద్వారా నాకుముట్టినదని తెలుపుటకెంతయు సంతసించుచున్నాను. త్వరితముగను, ఎట్టియిబ్బందియు లేకుండను, యీ క్లెయిమును తాము పరిష్కరించినందుల కెంతయు కృతజ్ఞురాలను.

పట్టాదారుల కిట్టి సేవచేయుచున్న మన ఆంధ్ర భీమాకంపెనీ దినదినాభివృద్ధి యగుగాక!

చిత్తగించవలెను,

ఒంగోలు
21—1—1937

కా. శే. కామమ్మ.

రయితుల కష్టములు తొలగుటెట్లు?

రష్యాదేశములోని వ్యవసాయపద్ధతులు

సమిష్టి వ్యవసాయములోని లాభములు

దరిశి చంచయ్యగారు బి. ఎస్. సి.

ప్రతిదేశములోను రయితుల చరిత్ర చాల దుఃఖకరమైనదే! పండించేదివారే; సంఘమును పోషించేది వారే; నాగరికతకు ఆధారంవారే. కాని, కావలసినంత భోజనం లేదు; విద్య లేదు; సంఘంలో గౌరవం తక్కువ; రాజకీయంగా బలం లేదు. ఆర్థికంగా ఋణగ్రస్తులు. ఎంతో విద్యావంతులయిన అమెరికాదేశపు రయితులు నయితము, యంత్రముల సహాయముతోను, శాస్త్ర విజ్ఞానముతోను, వ్యవసాయముచేసి, అపారముగా ఉత్పత్తి చేసినను, అప్పులపాలై, భూములను తాకట్టుపెట్టిరియు, అమ్మివేసిరియు, పట్టణములకు వెళ్లియు, ఆకలిబాధ తీర్చుకొనుటకు, కూలి పని చేయవలసివచ్చినది. అమెరికా, ఫ్రాంసు మొదలగు ద్రవ్యవంతమయిన దేశములకు స్వరాజ్యమూ కలదు; జమీందారులూ లేరు; యంత్ర సహాయమూ కలదు; ద్రవ్యవుత్పత్తికి మేరలేదు; రయితులగతి బాగుగలేదు. మనదేశమునకు స్వరా[illegible]

[illegible]

రను చెప్పజాలకపోయిరి. కాని, ఇటీవల 1928 సంవత్సరం మొదలు, రష్యాదేశములో సామ్యవాద ప్రభుత్వపు తీవ్రప్రయత్నములవలన రయితుల పరిస్థితులు పూర్తిగాను, తృప్తికరముగాను మారినట్లు తెలియుచున్నది. ఆర్థికబాధలు తొలగి, రాజకీయ సాంఘికవిషయములందు స్వతంత్రులై, విద్యావంతులును, నాగరికులును అగుచున్నట్లు విశదమగుచున్నది. అట్టిమార్పులు ఏలాగువచ్చినవో, తెలిసికొనుట మంచిది.

మనదేశములోవలెనే, రష్యాలో రయితులు, చాల బాధలుపడుచుండిరి. 1860 సంవత్సరము వరకు, రయితులకు స్వంతభూములు లేవు. అన్నియు, జమీందారులవి, ప్రభువులవి. వీరికవద్ద, సెర్ఫులు (Serfs) అనబడు ఒకవిధమైన బానిస వర్గమువారు, వ్యవసాయపుపనులు చేయుచుండిరి. వీరు కూలీలకంటె హీనస్థితిలోను, బానిసలకంటే మంచిస్థితిలోను ఉండెడివారు. యీకూలీలకు, ప్రభుత్వము 1860–1869 సంవత్సరములలో కొన్ని వ్యవసాయపుహక్కులనొసంగిరి. కొందరికి భూములు లభించినవి కాని వారి ఆర్థికకష్టములు కొంత భాగమైనను తొలగలేదు. ఆకలిబాధచే నశించుచుండెడివారు. ఒక్కొకప్పుడు జీవితముమీద విసుగు, నిరాశ గలిగి, ప్రభుత్వముమీద తిరుగబడి, చివరకు తామే చంపబడుచుండిరి. 1917 సం॥లో వ్యవసాయము చేయబడు భూమిలో సగభాగము 17000 మంది జమీందారులకును, ప్రభువులకును; మిగిలిన సగభాగము 2 కోట్ల 50 లక్షల రయితు కుటుంబములకును, చెందియుండెను. పన్నుల భారము వలనను, అజ్ఞానమువలనను, ఋణబాధల బాధలవలనను, రయితులకు తగినంత అన్నముకాని బట్టలుకాని లేవు; నివసించుటకు తగిన యిండ్లు లేవు.

ఇట్టి పరిస్థితులలో, 1914 సం॥లో ప్రపంచ యుద్ధము ప్రారంభించెను. ఎన్నోలక్షల రైతులను ప్రభుత్వము బలాత్కారముగా సైన్యములో చేర్పించి, యుద్ధమునకు పశువులను తోలునట్లు తోలిరి. జర్మనుల ఫిరంగులకు గురియై ఓడిపోవుచు నశించుచుండిరి. ఇంతపెద్ద సైన్యమును పోషించుటకు ధాన్యమును, రైతులనుండి బలాత్కారముగా పోగుచేసి, పంపెడివారు. రైతులకు ఆకలిమంటలు హెచ్చెను. 1917 సంవత్సరంలో, ప్రజలు ప్రభుత్వముమీద తిరుగబడిరి. గొప్ప రాజకీయ విప్లవము జరిగెను. చక్రవర్తిని బంధించి, చంపివేసిరి. యీ విప్లవమును ప్రోత్సాహించి, నాయకత్వము వహించి, ప్రారంభించినది ధనస్వాములు, భూస్వాములు, కార్మిక కర్షకులకు ఉద్రేకముకలిగించి, తిరుగబడునటులచేసిరి. [illegible] ధనికవర్గమువారికి

[illegible]

లేదు. వారిలో అసంతృప్తి కలిగెను. అప్పుడు సామ్యవాద పక్షమువారు విజృంభించి, ఆర్థికవిప్లవము అవసరమనియు, సామ్యవాద ప్రభుత్వమును స్థాపించవలెననియు, రైతులను కార్మికులను, ప్రోత్సహించిరి. తిరిగి గొప్పవిప్లవము జరిగెను. ఆవిప్లవములో ధనికవర్గమువారు, అనగా ప్రభువుల, జమీందార్ల, ధనస్వాముల, భూస్వాముల వర్గములవారు పూర్తిగా నశించిరి. కార్మిక కర్షకుల ప్రభుత్వము స్థాపించబడెను. వ్యక్తిగతపు ఆస్తుల పద్ధతిని నిర్మూలించిరి. ఏఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులకు ఆఫ్యాక్టరి యివ్వబడెను. ఎవరు వ్యవసాయముచేసేభూమిని వారే అనుభవించవలెనని ప్రకటించిరి. రయితులకు సంతృప్తి కలిగెను. వారిని పీడించే ప్రభుత్వము పోయినది; వారి శ్రేయస్సుకొరకు ప్రయత్నించే ప్రభుత్వము ఏర్పడినది. కాని అంతమాత్రముచేత ఆర్థికంగా ఎక్కువమార్పులు కలుగుటకు సాధ్యముకాలేదు. ఒక్కొకరయితుకు సరాసరి 20 ఎకరముల భూమి యుండినను, సంవత్సరమునకు, ఏ రు 80/-లో భూమిపన్ను తగ్గియుండవచ్చును. అనగా నెలకు రు 4-0-0 కుటుంబములో కనీసము నలుగురుందురు. ఒక్కొకరికి నెలకు రు 1-0-0 వంతున లభించినంతమాత్రమున, ఆకలిమంటలు తగ్గగలవా? మానము కాపాడుటకు బట్టలు లభించగలవా?

ప్రభుత్వము ప్రజలది. పాటకజనము మేలుకొరకు ఏర్పడినది. దారిద్ర్యము నశించితీరవలెను. కాబట్టి నాయకులు కార్మిక కర్షకుల మేలుకొరకు నూతనప్రయత్నములు చేసిరి. కార్మికుల కష్టములను వెంటనే తొలగించగలిగిరి. గొప్పఫ్యాక్టరీలను నిర్మించి, అందరికి ఉద్యోగములను ఏర్పరచిరి. ఉత్పత్తిచేయబడిన వస్తువులవలన వచ్చిన లాభమును కార్మికులకే పంచిపెట్టిరి. ధనస్వాములు మొదలగు దోపిడిగాండ్రు లేనందున కార్మికులు ఆర్థికంగా బాగుపడగలిగిరి. కార్మికుల దారిద్ర్యము, నిరుద్యోగము నశించెను. కాని, రైతు[illegible]

[illegible]

చేసి ధాన్యోత్పత్తి యెన్నోరెట్లు యెక్కువచేసిన[illegible]గాని రైతుల దుస్థితి తొలగింపబడదని నిశ్చయించుకొనిరి. దున్నుటకు, ఎరువుల చేయుటకు విత్తుల చల్లుటకు, పంటలు కోయుటకు నూర్చుటకు సహితము గొప్పయంత్రములను తయారు చేసిరి.

అప్పుడు గ్రామములలోని భూములన్నిటి కలిపి, గట్లు తీసివేసి సమిష్టిగా వ్యవసాయము చేయవలసిన అవసరము వచ్చెను. కాని, రైతులు అట్టి సహకారపద్ధతులకు అలవాటుపడియుండనందున ప్రభుత్వమువారు సూచించిన ఉమ్మడి వ్యవసాయ ప్రయత్నములను నిరాకరించిరి. రైతులకు బలాత్కారముగ చేర్చుట సరియైన పద్ధతి గాదని నాయకులు గ్రహించి విశాలమైన బీడుభూములలో నూతనపద్ధతులచేత వ్యవసాయమునుసాగించి అత్యధికముగ పంటలను పండింపగలిగిరి. కర్షకుల ఆర్థికస్థితి అతివేగముగ అభివృద్ధికి రాగలిగెను. ఇట్టి అనుభవమువలన ప్రభుత్వమువారు 5000 వ్యవసాయ స్థానములను (Farms) నిర్మించి కొన్ని కోట్ల ఎకరముల యంత్రములతో వ్యవసాయమును చేసిరి. యంత్రసహాయ్యము వలనను, నవీన పద్ధతుల వలనను, సమిష్టి వ్యవసాయము రాగల ఫలితమును రైతులు స్వయముగా గ్రహించగలిగిరి. అంతట రైతులు సహితము తమ స్వంతభూములను యంత్రములతో దున్నవలెనని కోరిరి. ట్రాక్టర్ Tractor నతో దున్నుటకు కనీసము 500 యకరములు విస్తీర్ణముగ భూమి యుండవలయును. ఒకగ్రామములోని రైతులందరుకలసి తమభూములను సమిష్టిగా దున్నించి వ్యవసాయము చేసికొనినగాని, యంత్రములు ఉపయోగించవు, కాన రైతులు సమిష్టి వ్యవసాయమునకు సమ్మతించిరి. అట్లు అంగీకరించిన గ్రామములలో సహకార వ్యవసాయ సంఘములను ప్రభుత్వమువారు యేర్పరచిరి. శ్రేష్ఠమైన విత్తనములను అవసరమైనంత యెరువులను వ్యవసాయఖర్చులకు పెట్టుబడియు విరివిగా ఇచ్చిరి.

1928 వ సంవత్సరమువరకు రష్యాదేశములో వ్యవసాయమును రైతులు వ్యక్తిగతముగ చేయుచుండిరి. ప్రస్తుతము వ్యవసాయము మూడుపద్ధతు[illegible] (State Farms), 2. [illegible] (Co-operative Farms), 3. [illegible] Individual Farms) [illegible]వను సంబంధించిన స్వంత వ్యవసాయపు భూ[illegible]లును, బీడుభూములు మాత్రమే ఒకటవ పద్ధతిలో చేర్చబడినవి. గ్రామములలో రైతులచే ఉమ్మడిగా వ్యవసాయము చేయబడు భూములు రెండవ పద్ధతిలోవి. ఈరెండు పద్ధతులలో 1934 వ సంవత్సరమున దేశమందంతటను వ్యవసాయము చేయబడిన భూమిలో 100 కి 85 భాగములు చేరియుండెను. మిగిలిన 15 భాగములు మాత్రము వ్యక్తి వ్యవసాయమునకు సంబంధించియుండెను. కాని 1937 వ సంవత్సరములోపల వ్యక్తిపద్ధతి నశించి ఆ భూములన్నియు రెండవపద్ధతిలో చేరిపోవునని నమ్మియున్నారు. కాబట్టి మొదటి, రెండవ పద్ధతులలో వ్యవసాయము ఏలాగు జరుపబడినదియు ఫలితమును ఏలాగు విభజించుకొనునదియు రయితులు తమ జీవితమును ఎలాగు గడుపునదియు, వారు యేలాగు అభివృద్ధికి వచ్చుచున్నదియు కొంతవివరించెద.

ప్రభుత్వ వ్యవసాయపు సంఘములు 5000 కలవు. ఒక్కొక్కదానికి 1000 ఎకరములు మొదలు ఒక లక్ష ఎకరముల విస్తీర్ణముగల భూములుండును. నెలజీతములనిచ్చి, ప్రభుత్వమే వ్యవసాయము చేయించును. ఫలితము హెచ్చినకొలది జీతములు హెచ్చింపబడును. అనుభవములేని క్రొత్త కర్షకునికి సయితము నెలకు 95 రూబుల్సు అనగా రు. 142-8-0 జీతము యిచ్చెదరు. (1 రూబులు రు. 1-8-0). స్త్రీలకు పురుషుల వలెనే జీతము సమానమే. యీ జీతములు 1937 సం॥రం

క్రిందికాలమ 14 పేజీలో చూడుడు.

నకలు మందుల చూచి మోసపోకుడు

40 సం॥లుగా ప్రఖ్యాతిజెందినది. కేవలముబాధసాధని.


అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

తలనొప్పుల మన్నును, వాయుపోటులను బాపును, పార్శ్వపు నొప్పుల బారకోలను, పొట్ట పోట్లును, బెణుకుల [illegible], వాపుల [illegible] తొలగించును.

అమృతాంజన్ లిమిటెడ్,

మద్రాసు, బొంబాయి, కలకత్తా.



జమీన్ రైతు

1-వ పేజి కొరవ.

సైపోల్లులకే జారిపోయింది. ఇప్పుడు ఒకరైనా రు. లేవు ఈఫ్రెంచిలను ఉరితీస్తారంగా కూడిం వారిని తీసుకొనిపోవునట్లు స్థితివచ్చింది. కావలి సైనికులు కావలసిన ముందుగా అధికార్లను ప్రాణి క్రైస్తవులుకూడ ఎక్కువసైనికులు పెంపుడించవలసి వట్లు ఉత్తర్వులు తెచ్చుకొని తమకిచ్చిన మందు గుండు క్రైస్తవసంబంధిపెట్టె స్త్రీములలోకి అందరు ఎక్కువనుండటు స్త్రీలను కాస్త్రేలను ఇతరసాకర్లను క్రైమునకి చేయుచున్న ఫ్రెంచిదేశంలో ప్రవేశించి స్పానిష్ గన్ను పెట్టుకు కంఠించిపారు.

నివారించి చేయాల్సి మాత్రపేరానికి ద్రోహం చేసి, స్వదేశస్తుల రక్తం ఒలికించి జర్మనీ, ఇటలీ సేలకు స్వదేశాన్ని అప్పగిస్తున్నారనే బాధ ఫ్రాంకో సైనికులందరికాక సేనానులలోకూడ వ్యాపించుచున్నది. దీనిని గమనించిన స్పెయిన్ ప్రభుత్వము వాయువిమానములద్వారా దేశభక్తిపూరితమయిన కరపత్రాలను ఫ్రాంకో సైనికులపై వెద జల్లుచున్నారు. అనేకులు [ఈ పత్రాల?] ఫలితంగా ఫ్రాంకోను వదలివేయుచున్నారు. స్పెయిన్ ప్రభుత్వము ఇటీవల గావించిన ఉత్తరువులో తాము పట్టుకొనుచున్న స్పెయిన్ సైనికుల ప్రాణములను తీయుటలేదనికూడ అభయమిచ్చిరి.

అమెరికాలో

కమ్యూనిస్టుపార్టీ అనే పేరుతో ఒకపార్టీ వుంది. కీర్తివంతుడైన బ్రౌడరుగారు ఈవిధంగా వుపన్యసించారు. లెడిసోలో ప్రెసిడెంటు రూజు [illegible] ప్రెసిడెంటుపదవికి బలపరుస్తూ "ధని [illegible] రాజ్యంలో కూడ ద్రోయదగి [illegible] కాదు. ఇప్పటి [illegible] పెట్టుబడిదారీ పద్ధతివల్లనే [illegible] వాలు నెరవేరగలవు. కార్మిక, కర్షక [illegible]తో ఏర్పడ్డ పార్టీని ఏర్పాటుచేయుటలో [illegible] ము. మాపార్టీకి అధికారాన్ని ఇచ్చిన 2 నెలలలోగా పేదరికాన్ని అమెరికానుండి పార ద్రోలగలమని మనవిచేయుచున్నాము. అమెరికా ప్రజలు తమ లాభముకొరకు నిర్ణయించుకొనే కార్యవిధానం తప్ప మాకు క్రొత్తవిధానం అక్కరలేదు."

కమ్యూనిజాన్ని ఈవిధంగా తగులబెట్టిన బ్రౌడరు ఉపన్యాసాన్ని విన్న ధనవంతులు సంతోషించారు. కమ్యూనిస్టులంటే మండిపడే హామిల్టన్ ఫిష్ అనే అతను సంతోషంతో బట్టలూడలక "ఇటువంటిదే కమ్యూనిజమైతే ఈపార్టీవారు చాలమంచివారుగా నున్నారు. వీరి వల్ల మన ఆర్థిక, రాజకీయ, పరిస్థితులకు ఎంతమాత్రము చేటు చేకూరజాలదు" అని పలికినారు.

మార్క్సిస్టు సిద్ధాంతాలు నానాటికి నీరుపడ్డా అవుతున్నవి. అందరితోను సహకారం చేయాలనే క్రొత్త తెలుగులిగినప్పుడే మార్క్సిస్టు సిద్ధాంతాలు రంగుమారుతున్నాయి. ఎన్నిక్లలో అండ నాలోని గోరితో కదులుతున్న మార్క్సిస్టు [illegible] వరము ఇట్టి పిచ్చి ప్రసంగాలు వింటే రెచ్చిపోరు [illegible] పోటుగాదా?

పినాల్టీల భారం.

గూడూరు రైతుల బాధ.

ప్రభుత్వం కుడిచేత్తో దానంచేసి ఎడంచేత్తో పీక్కుంటున్నది. మాగాణికి రు. 1 కి 0–1–6 లు రిమిషన్ యిచ్చిందని సంతోషపడుతున్నాం. మరొకదాన్ని పర్మిషన్ లేదని ఏదో కారణం చెప్పి పినాల్టీ వేస్తున్నది అతిజాస్తిగా. ఈ సంవత్సరం పినాల్టీలరూపేణా రెండువేలదాకా గుంజింది. నాన్ కట్ వాటర్ రేటు పేరుతో ఎంతోశిస్తు ప్రతిగ్రామాన హెచ్చింది.

ఒకభూమి రెండుపంటలు పండించుకొని 1½ రేటుశిస్తు కట్టుకొన్నాడు. మరొకరైతు ప్రథమ పైరు మురిగిపోయి దాని అడుగు పైరుపెడితే ద్వితీయశేషుండా రెండోపంట పెట్టాడనే నేరం క్రింద మూడు మూడున్నర రేట్లు చార్జీచేశారు. రెండుపంటలు పండించుకొన్నవాడు 1½ రేటు శిస్తు. ఒకకారు పండించుకొన్నవాడు రెండుమూడు రేట్లుశిస్తు. ఈలా తేలింది ప్రభుత్వపు న్యాయపాలన. రామరాజ్యశిస్తులు తగ్గడానికి బదులు హెచ్చడం, రైతుస్థితి నానాటు బల్లిగాడు కావడం, కటస్థింపజేస్తోంది. పెళ్లేటి కడ్డయితేమాత్రం స్వరాజ్యంరాకుండానే పెరిందు(పిమ్ము)లో చెప్పి యిది సరికేయగలడా? కల్ల! కల్ల!!

— గూడూరు పౌరుడు.

బగదేవ పటిగారూ!

ఏనాడివాడిమీదనా?

పుట్టాలిగాడి పూర్వీకులు మొదలు స్వత్వహత్య చేశల్లవారు. గత 26 తేది మద్యగ్గా పనిజేయలేదని పుట్టాలిని తిట్టాడట. ఏనాడైతేమాత్రం యీ కాలంలో తిట్టుబడుతాడా? తిట్టవద్దన్నాడట. పారతో తలమీద సత్కారం జరిగింది. పైగెచ్చు సి. టి. ఆక్టులో పెట్టిస్తానని భయపెడుతున్నాడట. తన్నినదానికి గాదు ఏడ్పేది; సి. టి. ఆక్టులో ఎక్కడపెట్టిస్తాడో బాబూ అని.

పోలీసుపెద్దలు దయతలచాలె.

— ఒకడు.

జమీందారుని చంపుట.

పెర్కొటువద్ద బింజోడుజిల్లాలో రైతులకును జమీందారుకును వివాదము జనించెను. కొందరు రైతులు శిస్తులు చెల్లించలేదు. శిస్తు వసూలుకై జమీందారు గుమాస్తావెళ్లెను. రైతులు ఆగుమాస్తాను కొట్టిరి. తరువాత జమీందారు స్వయముగా వెళ్లెను జమీందారుచుట్టు రైతులు మూగిరి. జమీందారుచేతిలో ఒక తుపాకి వుండెను. దాని [illegible]నుండి వచ్చినగుండ్లవల్ల ఆగుంపులో ఒక స్త్రీ ఒకపురుషుడు చనిపోయిరి. అదిచూచి అందరుచేరి జమీందారును కర్రలతో చావమోదిరి.

Hurry up! Avoid disappointment!!

Win Rs. 1000

Last posting date 7-7-37. Results within 15-7-37.

Entrance Fee 4 As. Per Entry

1st Prize Rs 750. (All Correct) 2nd Prize Rs 200 (One Error)

Rs. 25 for largest number of entries

Rs. 25 for the first Correct solution

Missing Letter (E) No. 2.

No.	Words.	Meanings	Numerical Value of letters
1	G — —	Supreme being	26
2	MET — —	An apparatus	61
3	CENT — —	Middle point	65
4	B — — ST	To break into pieces	80
5	WHI — —	To turn rapidly	70
6	TH — — ST	Desire for drinking	94
7	SHA — —	Disgrace	46
8	BR — — L	Noisy quarrel	56
9	PA — —	Part of our body	42
10	PO — —	A game	58

How to solve:—Substitute a letter for each dash to get the given meaning against each word & check the word by adding the numerical value of each letter.

Reference:—Chambers's XX century Dictionary. Bracketted words and hidden words are not used.

Example.—No (1) GOD (G–7; O–15, D–4. Total 26)

Now solve the rest and win the prize.

A	B	C	D	E	F	G	H	I	J	K	L	M	N	O	P	Q	R	S	T	U	V	W	X	Y	Z
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19	20	21	22	23	24	25	26

RULES:—An entrance fee of 4 annas per entry of 10 words is payable by M. O. only. M. O. Receipt and one-anna stamp for results must accompany solutions. A competitor may send any number of entries with proper fees. Competitors must write their full names and addresses on entries & M. O. coupons. Scheme proportionate. Ties divided. The correct solution is that which agrees with one in possession of the manager. Manager's decision is final and legally binding in all matters. No interviews. Reasonable correspondence answered on receipt of postage. Local entrants can send their entries either by post or in the Office during the Office hours.

Address M. O., Entries etc., to:—

Manager, THE PRATAP PUZZLES.
163, Govindappa Naick St., G. T., Madras.

డాక్టరు జె. రామయ్యశాస్త్రిగారి

బిడ్డల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధినివారిణి

(బిడ్డల పాలిటి వరప్రసాదిని)

R. Subrahmanian, M. A., B. L.,
POSTAL DEPARTMENT

Stonehousepet,
Nellore,
14-5-37.

I am very glad to testify to the efficacy of the Liver and Spleen specific prepared by Mr. J. Ramaiah Sastry, Ayurvedic Doctor, Nellore. After trying various allopathic and Ayurvedic specifics advertised in the papers for over a year, I placed my child aged 3 years under Mr. J. Ramaiah's treatment, on the advise of my friend Mr. P. T. Gopalachaf Agent, Burmah Shell, Nellore. Within a short space of 3 months, the doctor was able to effect a complete cure. Prior to his treatment, my child was a mere pack of bones unable even to move. Now she is as hale and hearty as any normal child of her age.

J. Ramaiah Sastri & Sons
Dronam Rajuvari St.,
NELLORE

(S. D) R. Sudrahmanian
M. A., B. L.,
14-5-37

Printer, Publisher and Editor—N. V. Rama Naidu, Zamin Ryot Press, Gandhi Chouk Nellore.